ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-11-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 281 పేజీలు: 8+16 వెల: 6.50

# బీహార్‌లో ఎన్‌డియే హవా!

## 130-167 సీట్లు రావొచ్చని అంచనా

ఎగ్జిట్ పోల్స్‌లో అత్యధిక శాతం అటువైపే

మహాగఠ్‌బంధన్ 70-108కే పరిమితం

జెఎస్‌పికి వ్యతిరేక పవనాలు




| సర్వే సంస్థ | ఎన్డీయె | ఎంజిబి |
|---|---|---|
| ప్రజాపోల్ | 186 | 50 |
| మ్యాట్రిక్స్ | 147-167 | 70-90 |
| పీపుల్స్ పల్స్ | 133- 159 | 75-101 |
| జెవిసి పోల్ | 135-150 | 88-103 |
| చాణక్య | 130-138 | 100-108 |

**న్యూఢిల్లీ, నవంబరు 11:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఎన్‌డిఏ కూటమి ఘన విజయం సాధిస్తుందని >>2




# కాంగ్రెస్‌కే జూబ్లీ మొగ్గు!

## ఎగ్జిట్‌పోల్స్‌లో అధికశాతం ఓట్లు 'చేతి'కే..

## బిఆర్ఎస్‌కు రెండోస్థానం

**హైదరాబాద్, నవంబరు 11 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సర్వత్రా ఆసక్తి నెలకొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ ముగిసింది. ఈనెల 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో గెలుపెవరిదనే దానిపై ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఇలా ఉన్నాయి. చాణక్య స్ట్రాటజీస్: కాంగ్రెస్‌కు 46శాతం, బిఆర్ఎస్‌కి 43 శాతం. బిజెపికు 6 శాతం ఓట్లు వస్తాయని అంచనా వేసింది. హెచ్ఎంఆర్ సర్వే: కాంగ్రెసుకు 48.3శాతం, బిఆర్ఎస్‌కి 43.18శాతం, బిజెపికు 5.84 శాతం >>2

| సంస్థ | కాంగ్రెస్ | బిఆర్ఎస్ | బిజెపి |
|---|---|---|---|
| చాణక్య | 46% | 43% | 6% |
| హెచ్ఎంఆర్ | 48.3% | 43.18% | 5.84% |
| స్మార్ట్ పోల్ | 48.2% | 42.1% | 7.6% |

# వేటాడి శిక్షిస్తాం..



## ఢిల్లీ పేలుడు ఘటనలో ఏ ఒక్కరినీ వదలం: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

కేసు ఎన్ఐఎకు అప్పగింత

కారు నడిపిన నిందితుడి సోదరులు, తల్లి అరెస్టు

మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల పరిహారం: ఢిల్లీ సిఎం

**న్యూఢిల్లీ,నవంబరు 11:** అంతర్జాతీయంగా ఆందోళనకు గురిచేసిన ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన కారుబాంబు కేసులో ప్రాథమికని వేదికను కేంద్రానికి అందచేసారు. సంఘటన ప్రాంతంలో ఎన్ఐఎ, ఎన్ఎస్‌జి ఢిల్లీపోలీసులు ఇతర ఫోరెన్సిక్‌నిపుణులు చేపట్టినదర్యాప్తును క్రోడీకరించి నివేదికను హోంశాఖకు అందచేసారు. ఉగ్రదాడిగానే నిర్ధారించారు. ముందు రోజు 2900 కిలోల ఐఇడి సామగ్రిని స్వాధీనంచేసుకున్న భద్రతా బలగాలు ఉగ్రనెట్‌వర్క్ బలపడుతోందన్న ఇంటెలిజెన్స్ నివేదికలు ఆధారంగానే అప్రమత్తం అయిన దశలో ఈ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ఆత్మాహుతి దాడిగానే పరిగణిస్తున్నట్లు దర్యాప్తు అధికారులు తమ నివేదికలో పొందుపరిచారు.అలాగే నిందితులు ఈ పేలుడు సామగ్రిని తీసుకెళుతుండగా ఆకస్మికంగా జరిగి నదిగా ముందు అనుమానించారు. పేలుడు సామగ్రి భారీ ఎత్తున పట్టుబడటంతో మిలిటెం ట్లు తమవద్ద ఉన్న సామగ్రిని మరోప్రాంతానికి తరలించేక్రమంలోనే ఈ పేలుడు జరిగిందని నిర్ధారించారు. సమగ్ర దర్యాప్తుకోసం ఎన్ఐఎకు అప్పగించడంతో మొత్తం బృందాలు రంగంలోకి దిగాయి. సరిహద్దురాష్ట్రాల్లోకూడా అంటే యుపి, రాజస్థాన్, హర్యానా, పంజాబ్, జమ్ముకాశ్మీర్‌ల లో కూడా తనిఖీలు, సోదాలు >>2



### ఎర్రకోట నిందితులెవరినీ వదలం

న్యాయం ముందు నిలబెట్టి తీరుతాం

భూటాన్ నుంచి ప్రధాని మోడీ 2



మంగళవారం హైదరాబాద్‌లో ఓటువేసేందుకు క్యూలో వేచి ఉన్న ప్రజలు

## చెదురుమదురు ఘటనలు మినహా

# పోలింగ్ ప్రశాంతం

పటిష్ట బందోబస్తు మధ్య 'కోట్ల' స్టేడియంకు ఇవిఎంలు

14న ఫలితాలు

**హైదరాబాద్,నవంబర్ 11,ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల పోలింగ్ చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం ఐదుగంటల వరకు 48 శాతం పోలింగ్ నమోదు అయింది. ఐరు గంటల వరకూ పోలింగ్ ఉంటుంది. ఆ తర్వాత కూడా క్యూ లైన్లలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పిస్తారు. అందుకే ఓటింగ్ శాతం 55 శాతంపైనే ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. పూర్తి లెక్కలు బుధవారం ఉదయానికి వచ్చే అవకాశం ఉంది. >>2

## యూసఫ్‌గూడలో తీవ్ర ఉద్రిక్తత 7



మంగళవారం అందెశ్రీ పాడె మోస్తున్న సిఎం రేవంత్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్

# అందెశ్రీకి కన్నీటి వీడ్కోలు

పాడె మోసి నివాళులర్పించిన సిఎం రేవంత్, మంత్రులు

అందెశ్రీ స్మృతివనం నిర్మిస్తాం. వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం

పాఠ్యాంశంగా జయజయహే గీతం.. కేంద్రం పద్మశ్రీతో గౌరవించాలి: సిఎం

ఘట్‌కేసర్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

**ఘట్‌కేసర్, నవంబర్ 11, ప్రభాతవార్త:** కవి, రచయిత అందెశ్రీ మరణం తెలంగాణ సాహితి ప్రపంచానికి తీరని లోటని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రత్యేక రాష్ట్రసాధనలో అందెశ్రీ అందించిన ఉద్యమ సాహిత్యం స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర మంగళవారం జరిగిన కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరిగాయి. ఎన్ఎఫ్‌సీనగర్‌లోని నిర్మాణంలో ఉన్న ఆయన ఇంటి నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర అంబేద్కర్ చౌరస్తా మీదుగా యంనంపేట్ చౌరస్తా వరకు చేరుకోగా డానో కంపెనీ వద్ద సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డితో పాటు >>2

## వరద బాధిత కుటుంబాలకు

# 12.99 కోట్ల సాయం

### 8,662 ఇళ్లకు రూ.15వేల చొప్పున నిధులు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్11:** మొంథా తుఫాను ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షాలు.. వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తక్షణ సాయం అందిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలతో దెబ్బతిన్న ఇళ్ళకు రూ.15,000 చొప్పున సాయం అందిస్తూ రెవిన్యూ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. జిల్లా కలెక్టర్లు పంపించిన నివేదికల ప్రకారం 15 జిల్లాల్లో 8,662 ఇండ్లు దెబ్బతిన్నాయి. వీరికి తక్షణ సాయంగా రూ.12.99 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా బాధిత కుటుంబాల బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు. అక్టోబర్ 27 నుంచి 30 వరకు వరుసగా నాలుగు రోజులు రాష్ట్రంలోని 16 జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. వరంగల్, హన్మకొండ, వికారాబాద్, వనపర్తి, రంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, యాదాద్రి భువనగిరి, సిద్ధిపేట, రాజన్న సిరిసిల్ల, ములుగు, మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. భీకర వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 16 మంది మృతిచెందగా వేలాది ఎకరాల్లో చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 14 జిల్లాల్లో తుపాను ప్రభావం చూపినట్లు రోడ్లు భవనాల శాఖ గుర్తించింది. మొత్తం 334 ప్రాంతాల్లో 230.41 కిలో మీటర్ల రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. 201 రహదారులపై వర్షపు నీరు పొంగిపొర్లింది. 8 రోడ్లకు పగుళ్లు వచ్చాయి. 156 ప్రాంతాల్లో రాకపోకలు ఆగిపోగా పలుచోట్ల అధికారులు వాటిని పునరుద్ధరించారు. 61 చోట్ల కల్వర్టులు దెబ్బతిన్నాయి.వివిధ జిల్లాల్లో జరిగిన పంట నష్టంతో పాటు, రహదారులు, నీటివనరులు, పశువులు, ప్రాణనష్టంతో పాటు ఇతర ప్రాథమిక వివరాలను పూర్తిగా పంపాలని సీఎస్ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించిన నేపథ్యంలో అధికారులు కసరత్తు ప్రారంభించి నివేదికలు వేగంగా రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు. ఆ నివేదికల ఆధారంగా ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. తక్షణ సాయం కింద రూ.12.99 కోట్లను విడుదల చేసింది. హనుమకొండ, వరంగల్, నల్గొండ, సూర్యాపేట, నాగర్‌కర్నూలు, ములుగు, రాజన్న సిరిసిల్ల, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, కరీంనగర్, రంగారెడ్డి, వికారాబాద్, వనపర్తి జిల్లాలకు నిధులు మంజూరు చేస్తూ విపత్తుల నిర్వహణ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. మొంథా తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేలు, మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, మరణించిన పశువుల యజమానులకు రూ.50వేల చొప్పున పరిహారం అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనలో ప్రకటించారు. నీట మునిగిన ఇంటికి రూ.15 వేలు, నిర్వాసితులైతే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే విషయాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే.



వెలిమినేడు సమీపంలో దగ్ధమవుతున్న బస్సు

## మరో ట్రావెల్స్

# బస్సు దగ్ధం

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

డ్రైవర్ అప్రమత్తతతో ప్రయాణికులు సురక్షితం

**చిట్యాల రూరల్, నవంబర్ 11, ప్రభాతవార్త:** షాట్ సర్క్యూట్ కారణంగా ప్రైవేటు ట్రావెల్స్ బస్సు పూర్తిగా దగ్ధమైన ఘటన హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి 65పై వెలిమినేడు సమీపంలో చోటుచేసుకుంది. మంగళవారం వేకువజామున జరిగిన ఈఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. విహారి ప్రైవేటు ట్రావెల్స్ కు చెందిన ఎన్ఎల్01 బి3250 నెంబరు గల బస్సు 29మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి >>2



## సింగిల్ డిజిట్‌కు పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్11:** గత పది రోజుల వరకు రాష్ట్రాన్ని తడిచి ముద్ద చేసిన వర్షాలు తగ్గాయనే లోపే చలి పంజాతో రాష్ట్రాన్ని వణికిస్తుంది. గత రెండు రోజులుగా చలి తీవ్రరూపం దాల్చడంతో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. గడిచిన 24 గంటల్లో (మంగళవారం ఉదయం 8.30 గంటల వరకు) కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో 8.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో 10.2 డిగ్రీలు, రాజన్న సిరిసిల్లలో 11.5, నిర్మల్‌లో >>2

## 41 రోజుల షట్‌డౌన్‌కు తెర

యుఎస్‌లో యధావిధిగా కార్యకలాపాలు 5

## నిఠారి వరుస హత్యల కేసులో నిందితుడు నిర్దోషి 7

సుప్రీం కోర్టు సంచలన తీర్పు



# పాక్ కోర్టు వద్ద భారీ పేలుడు

### 12 మందిమృతి, 20 మందికిపైగా గాయాలు

**ఇస్లామాబాద్, నవంబరు 11:** పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ భారీ పేలుడుతో దద్దరిల్లింది. మంగళవారం నాడు నగరంలోని జ్యుడీషియల్ కాంప్లెక్స్ సమీపంలో జరిగిన శక్తిమంతమైన పేలుడులో కనీసం 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో అత్యధికులు న్యాయవాదులేనని పాక్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఇది ఆత్మాహుతి దాడి అని భావిస్తున్నారు. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో కోర్టు గేటు వద్ద పార్క్ చేసి ఉన్న ఓ కారులో ఈ పేలుడు సంభవించింది. ఇది అత్యంత రద్దీగా ఉండే సమయం కావడంతో ప్రాణనష్టం ఎక్కువగా జరిగింది. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, కారులోని గ్యాస్ సిలిండర్ పేలడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని >>2

## మరో ఆరుగురు మావోయిస్టులు ఎన్‌కౌంటర్

ఛత్తీస్‌గఢ్‌లో కొనసాగుతున్న కాల్పులు

హిడ్మా తల్లిని కలిసిన రాష్ట్ర హోం మంత్రి విజయ్ శర్మ



**చర్ల, నవంబర్ 11, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ అటవి ప్రాంతంలో మావోయిస్టులే లక్ష్యంగా విశృత కూబింగ్ జరుగుతుంది. ఒక పక్క భారీగా లొంగుబాట్లు జరుగుతుండగా మరో పక్క ఎదురుకాల్పులు జరుగుతున్నాయి.తాజా నేషనల్ అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా బలగాలకు మావోయిస్టుల మద్య ఎదురు కాల్పులు జరిగాయి.ఈ ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందినట్లు తెలిసింది. నేషనల్ అటవి ప్రాంతంలో మావోయిస్టులు >>2



థింపూలో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న భూటాన్ ప్రధాని త్సెరింగ్ తొబ్గే

## ఎర్రకోట నిందితులెవరినీ వదలం

### న్యాయం ముందు నిలబెట్టి తీరుతాం

### భూటాన్‌నుంచి ప్రధానిమోడీ

**థింపు, నవంబరు 11:** ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. ఈ దారుణానికి పాల్పడిన కుట్రదారులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ఆయన హెచ్చరించారు. నిన్న సాయంత్రం జరిగిన ఈ ఘటనలో 9 మంది మరణించగా, 20 మంది గాయపడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రెండు రోజుల పర్యటన నిమిత్తం భూటాన్‌లో ఉన్న ప్రధాని మోదీ థింపూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పేలుళ్ల వెనుక ఉన్న కుట్రను మన దర్యాప్తు సంస్థలు ఛేదిస్తాయి. సూత్రధారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. బాధ్యులైన ప్రతి ఒక్కరినీ న్యాయస్థానం ముందు నిలబెడతామని మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, ఎంతో భారమైన హృదయంతో ఇక్కడికి వచ్చానని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. ముందురోజుసాయంత్రం జరిగిన ఈ భయానక ఘటన అందరినీ విషాదంలోకి నెట్టింది. బాధిత కుటుంబాల దుఃఖాన్ని నేను అర్థం చేసుకోగలను. ఈ కష్ట సమయంలో యావత్ దేశం వారికి అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న అన్ని ఏజెన్సీలతో తాను రాత్రంతా టచ్‌లోనే ఉన్నానని ప్రధాని వెల్లడించారు.

## అందెశ్రీకి కన్నీటి వీడ్కోలు

>> మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావులు పార్థీవ వాహనం ముందు నడిచారు. అందెశ్రీ అమర్‌హై, అందెశ్రీ జోహార్లు అంటూ అభిమానులు, కళాకారులు నినాదాలు చేస్తూ ప్లకార్డులను ప్రదర్శించారు. ఓఆర్ఆర్ జంక్షన్‌లో ఏర్పాటు చేసిన స్థలంలో అర్చకుల మంత్రోచ్చారణాల మధ్య కుటుంబ ఆచారం ప్రకారం అందెశ్రీ కుమారుడు దత్తసాయి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. అందెశ్రీ మృతి పట్ల రెండు నిముషాలు మౌనం పాటించారు. పోలీసులు గాలిలోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపి గౌరవవందనం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అందెశ్రీ పాడెమోసి ఖననం చేసిన తర్వాత సమాధిపై పుష్పాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అందెశ్రీ కుటుంబసభ్యులను పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో అందెశ్రీ చాటిన ఉద్యమ స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమన్నారు. తెలంగాణ ఉద్యమ కవులు గద్దర్, అందెశ్రీలకు సమాన ప్రాధాన్యత ఇచ్చామని, అందెశ్రీ రాసిన జయజయమే తెలంగాణ గీతానికి జాతీయస్థాయిలో గుర్తింపు ఇచ్చామని, పాఠ్యాంశంలో గీతాన్ని ప్రథమ అంశంగా చేర్చుతామని వెల్లడించారు. అందెశ్రీ మరణం అందరికి తీరని లోటని ఆయన కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. అందెశ్రీ పశువుల కాపరీగా, తాపీమేస్త్రీగా, తెలంగాణ ఉద్యమకారుడిగా రాష్ట్ర సాధనలో గొప్ప పాత్ర పోషించిన వ్యక్తి అని ఆయనను కోల్పోవడం తెలంగాణ సమాజంతో పాటు వ్యక్తిగతంగా తనకు తీరని లోటన్నారు. ఆయన రాసిన ప్రతిపాట తెలంగాణాలో స్ఫూర్తిని నింపిందని 4 కోట్ల మంది కష్టాలను తన ఉద్యమ సాహిత్యంతో ఏకం చేసిన గొప్ప కవి అందెశ్రీ అని కొనియాడారు. జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ప్రముఖ కవి, రచయితగా పేరుగాంచిన అందెశ్రీ తాను రాసిన 'నిప్పులవాగు' పుస్తకాన్ని అన్ని గ్రంథాలయాల్లో ఉండేలా చేస్తామన్నారు. నిప్పులవాగు ఒక భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా తెలంగాణ సమస్యలపై పోరాడే వారికి మార్గదర్శకంగా ఉపయోగపడుతుందన్నారు. అందెశ్రీ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేందుకు ఘట్‌కేసర్‌లో స్మృతివనం ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ఆయనకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ఇవ్వాలని లేఖ రాసామని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు చొరవ చూపి అవార్డు వచ్చేలా కృషి చేయాలని సీఎం కోరారు. సీఎంతో పాటు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, నాయకులు అంత్యక్రియల్లో పాల్గొని అందెశ్రీకి నివాళులు అర్పించారు. అందెశ్రీ జీవితంపై అరుణోధయ కళామండలి విమలక్క, ఏపూరి సోమన్న బృందం ఈసందర్భంగా పాడిన పాటలు అందరిని శోకసంద్రంలో ముంచాయి. ఈసందర్భంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ-జిల్లా ఇంచార్జ్ మంత్రి డి.శ్రీధ్‌బాబు, రెవెన్యూ, ప్రజాసంబధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు-ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరామ్, తీన్మార్ మల్లన్న, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ డాక్టర్ వెన్నెల, జిల్లా కలెక్టర్ మనుచూదరి, అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, విజయేంధర్‌రెడ్డి, రాచకొండ సీపీ జి.సుధీర్‌బాబు, మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, మాజీ ఎంపి వి.హనుమంతరావు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతమ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మాజీ జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, బాషాసాంస్కృతి శాఖ డైరక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డి, మహిళా కమీషన్ సభ్యురాలు పద్మజా, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, కీసర ఆర్‌డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి ఆయా శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## ఆరుగురు మావోయిస్టులు ఎన్‌కౌంటర్

>> ఉన్న రన్న నిఘా వర్గాల సమాచారం మేరకు ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలకు నక్సల్ తారసపడటంతో ఇరువురి మధ్య కాల్పులు జరిగాయి.కాల్పుల్లో నలుగురు మృతిచెందగా మరికొంత మంది గాయపడినట్లు తెలుస్తుంది.ఎన్ కౌంటర్ ప్రాంతంలో అగ్ర నాయకులు ఉన్నట్లు తెలిసింది.అయితే ఎన్ కౌంటర్ పై పోలీసు ఉన్నతాధికారులు అధికారికంగా ధృవీకరించలేదు..మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పిఎల్ జిఏ ఒకట బెటాలియన్ కమాండర్ మావోయిస్టు అగ్రనేత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిఘా వర్గాల కళ్లుకప్పి తిరుగుతున్న మోస్ట్ వాంటెడ్ నేత మడివి హిడ్మ ఇలాక ( పువ్వర్తి ) గ్రామంలో చత్తీస్‌గఢ్ హోంశాఖ మంత్రి విజయ్ శర్మ పర్యటించారు.ముందుగా పువ్వర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన బేస్ క్యాంపులో ప్రత్యేక హెలికాప్టర్ లో చేరుకున్న ఆయన అక్కడ అధికారులతో సమావేశం అయిన అనంతరం సమీపంలోని హిడ్మా ఇంటికి చేరుకున్నారు.అక్కడ హిడ్మా తల్లితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఆమె యోగ క్షేమాలను తెలుసుకున్న ఆయన ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.గ్రామస్తులతో మాట్లాడి వారి యోగ క్షేమాలు అడిగితెలుసుకున్నారు.అనంతరం హిడ్మా తల్లితో గ్రామస్తులతో కలిసి భోజనం వేసారు.

## బస్సు దగ్ధం

>> ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లా కందుకూరుకు బయలుదేరింది. నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని వెలిమినేడు శివారుకు రాగానే షాట్ సర్క్యూట్ కు గురై ఇంజన్లో మంటలు రావడాన్ని గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును రోడ్డుకు పక్కకు నిలిపివేశారు. అంతలోనే మంటలు వ్యాపిస్తుండటంతో బస్సులోని రెండు ద్వారాల నుంచి ప్రయాణికులు సురక్షితంగా బయటకు దిగారు. ఐదు నిముషాల వ్యవధిలోనే బస్సులో మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగకపోవడంతో ప్రయాణికు లంతా ఊపిరిపీల్చుకున్నారు. ప్రయాణికులకు చెందిన సామన్లు, బ్యాగులు బస్సులోనే కాలి బూడిదయ్యాయి. అగ్నిమాపక శకటానికి సమాచారం ఇచ్చినా కూడా వచ్చేసరికి బస్సు మంటల్లో పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదం జరిగిన పది నిమిషాల ముందే చౌటుప్పల్ శివారులోని ఓ హోటల్ వద్ద టీ తాగేందుకు బస్సు ఆపి వెంటనే బయలుదేరారు. దీంతో ప్రయాణికులంతా మెలుకువతో ఉండటంతో అప్రమత్తమై వెంటనే బస్సు నుండి బయటకు దిగారు. ప్రమాద సమయంలో జాతీయ రహదారిపై ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు, ఎన్ హెచ్‌ఏఐ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను నియంత్రించారు. ప్రయాణికులందరినీ మరో బస్సు లో అక్కడి నుంచి గమ్యస్థానాలకు చేరవేశారు.హైవైపై రెండు రోజులు.. రెండు ఘటనలుజాతీయ రహదారులపై ఇటీవల కాలంలో వాహనాలు దగ్ధమవుతున్న ఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. ప్రస్తుతం ప్రమాదం చోటుచేసుకున్న స్థలానికి మూడు కిలోమీటర్ల దూరంలోనే ఈనెల 8న హైదరాబాద్ నుంచి చెన్నై వెళ్తున్న ఇన్నోవా కారు ప్రమాదవశాత్తు డివైడర్ ను ఢీకొట్టి పల్టీ కొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగ డంతో ఇన్నోవా కారు పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద ఘటనలో కారులో ఎనిమిది మంది ప్రయాణికులున్నారు. అటుగా వెళ్తున్న స్థానికులు గమనించి కారులో ఉన్నవారిని కాపాడటంతో పెను ప్రమాదం తప్పింది. ఇది జరిగిన రెండు రోజుల్లోనే బస్సు దగ్ధమవ డంతో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, కార్లలో వెళ్లాలంటే ప్రయాణికులు భయపడుతున్నారు. ప్రైవేటు వాహనాల్లో మంటలను ఆర్పడానికి ఎలాంటి పరికరాలు లేకపోవడం, ఫిట్నెస్ లేని వాహనాలను రోడ్లపై తిప్పడంతోనే తరచు ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనలు నడుపుతున్న ట్రావెల్స్ యాజమాన్యాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్

### వారం - వర్జ్యం

12-11-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
అష్టమి రా.11.03
ఆశ్లేష సా.6.40, విశాఖ కార్తె
వర్జ్యం : ఉ.7.11-8.51
దు.ఉ.11.29-12.15
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం :** సోదరుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృషభం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వ్యాపారాలు లాభిస్తాయి. సంతానం నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు.

**మిథునం:** మిత్రుల నుండి మీరు ఆశించిన సహాయమును పొందగలుగుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు కార్య రూపం దాలుస్తాయి.

**కర్కాటకం :** అనేకాంశాలు మీ ఊహలకు అనుకూలంగా ఉంటాయి. భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**సింహం:** విజయబాటలో పయనిస్తున్నట్టుగా పరిస్థితులు కనిపిస్తాయి.పోటీ పరీక్షలు ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**కన్య:** అన్నీ అనుకూలంగా ఉన్నా గతంలో మీరిచ్చిన మాట నిలుపుకోవటానికి అడ్డంకులు వస్తాయి. పోటీ పరీక్షలు ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**తుల:** ఉన్నతాధికారుల వలన వచ్చే వేధింపులను లెక్క చేయరు. స్థిరాస్తి విలువ పెరుగుతుంది. నిరుద్యోగుల శుభవార్తలు వింటారు.

**వృశ్చికం:** కృషిలో, శ్రమలో లోపం లేనంత వరకు ఎవరికీ తలవంచనవసరం లేదని భావిస్తారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**ధనుస్సు:** నూతన కార్యక్రమాలలో ఆటంకాలు కలిగినా అధిగమిస్తారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తులాభం. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

**కుంభం:** కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు.రాజకీయ, కళ, పారి శ్రామిక రంగాల వారికి అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మీనం :** ధనమే అన్నిటికి మూలమన్న సత్యాన్ని గ్రహిస్తారు. దైవ చింతన కలిగి వుంటారు. ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు అందు తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వేటాడి శిక్షిస్తాం

>> ముమ్మరం చేసారు. ఇదిలా ఉంటే మంగళవారం మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. దీనితో 12 మంది మృతులు 25 మందికిపైగా గాయపడినట్లు ఏజెన్సీలు తమ నివేదికలో తెలిపాయి. దీనికితోడు దర్యాప్తుచేపట్టిన ఏజెన్సీలతో హోంమంత్రి అమిత్‌షా ఉన్నతస్థాయి సమీక్షను నిర్వహించారు. కర్తవ్యభవన్‌లోని కేంద్ర హోంశాఖ కార్యాలయంలో ఈసమావేశం జరిగింది. ఢిల్లీకమిషనర్ సతీష్‌గోల్చా, ఎన్ఐఎడైరెక్టర్‌జనరల్ సదానంద్ వసంత్, జమ్ముకాశ్మీర్ డిజిపి నళిన్‌ప్రభాత్ వర్చువల్‌గా హాజరుకాగా ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తన్‌కుమార్, ఎన్ఎస్‌జి డైరెక్టర్ జనరల్లు, ఫోరెన్సిక్ ఉన్నతాధికారులు, హోంశాఖ కార్యదర్శి గోవింద్‌మోహన్, ఇంటెలిజెన్స్ డైరెక్టర్, ఈ సమీక్షకు హాజరయ్యారు. అంతేకాకుండా ఈసందర్భంగా సేకరించిన సిసిటివి ఫుటేజిని కూడా సమీక్షలో వీక్షించి పార్కింగ్ ఏరియా ప్రాంతాన్ని మొత్తం తనిఖీచేసారు. అయితే కారులో ఉన్నది ఒక్కడేనని భావిస్తున్నారు. ఆతడిని ఆత్మాహుతి దాడిగానే పరిగణించాల్సి ఉంటుందని హోంమంత్రికి వివరించారు. అలాగే వందకుపైగా సిసిటివి క్లిప్పింగ్‌లుసేకరించారు. సమీపంలోని టోల్‌ప్లాజాల సిసిటివి ఫుటేజి కూడా తీసుకున్నారు. సుదీర్ఘంగా నాలుగు గంటలపాటు జరిగిన సమీక్ష అనంతరం ఈ పేలుడు కేసును ఎన్ఐఎ దర్యాప్తునకు ఆదేశించినట్లు హోంమంత్రి ప్రకటించారు. ఇదిలా ఉంటే పేలుడులో ఉపయోగించిన హుండై ఐ10 కారు యజమానిని అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధకచట్టం యుఎపిఎ, పేలుడుసామగ్రి నిరోధక చట్టం, భారతీయ న్యాయసంహితల కింద కేసులునమోదుచేసారు. కోత్వాలిపోలీస్‌స్టేషన్‌లో ఈ ఎర్రకోటపేలుడు కేసునమోదయింది. వైట్‌కాలర్ ఉగ్రమాడ్యూల్‌గా ఈకేసును ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు.

**పేలుడు వెనుక ప్రతి ఒక్కర్ని వేటాడతాం...అమిత్‌షా**

సుదీర్ఘ సమీక్ష జరిగిన తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ ఈ పేలుడు ఘటన వెనుక ఉన్న ప్రతి ఒక్కరినీ వేటాడాలని హోంమంత్రి ఆదేశించారు. ఢిల్లీతోపాటు సరిహద్దు రాష్ట్రాలు, ఉగ్రకదలికలున్న రాష్ట్రాల్లో భద్రతపై హోంమంత్రి రెండు పర్యాయాలు సమీక్షనిర్వహించారు. ఈ ఘటనలోప్రమేయం ఉన్న ఏ ఒక్కరినీ ఉపేక్షించేదిలేదని, అందరిపైనా ఉక్కుపాదంమోపుతామని అమిత్‌షా వెల్లడించారు.

**పేలుడుకేసులో ఆరుగురు అరెస్టు**

ఎర్రకోట పేలుళ్లకేసు దర్యాప్తును వేగవంతంచేసిన చర్యల్లోభాగంగా పోలీసులు మొత్తం ఆరుగురిని అరెస్టుచేసారు. పోలీసుల అదుపులో ఉన్న డా.ఉమర్‌నబీ ఇద్దరు సోదరులు, ఆతని తల్లిని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఉమర్‌నబీయే కారును నడిపినట్లు పోలీసులు భావిస్తున్నారు. పుల్వామాలో నిందితుని ఇల్లుమొత్తంసోదాచేసారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్‌ఫోన్లు, లాప్‌టాప్‌లు మొత్తం స్వాధీనంచేసుకున్నారు. తనభర్తతోపాటు మరిది, అత్తను కూడా పోలీసులు కస్టడీలోకి తీసుకున్నట్లు నిందితుడి వదిన తెలిపింది. అలాగే తల్లినుంచి డిఎన్ఎ నమూనాలు సేకరించి ఆత్మాహుతి నిందితుడి శరీరభాగాలతో పోల్చి పరీక్షించనున్నారు. ఇద్దరు సోదరులు ఉమర్ రషీద్, అమీర్ రషీద్‌లని పోలీసులుతెలిపారు. తారిక్‌కు ఐ20 కారునుఅమిర్ విక్రయించినట్లు దర్యాప్తులో తేలింది. ఇదిలా ఉంటే అలఫలా వర్సిటీనుంచి అరెస్టు అయిన మహిళా డాక్టర్‌కు జైషే ముహ్మద్ మహిళా కేడర్‌ను నియమించాలన్న బాధ్యతలను అప్పగించింది. ఇదిలా ఉంటే ఢిల్లీపేలుళ్లతో దేశ సరిహద్దులు మొత్తం అన్నింటినీ మూసివేసింది.

**హైసెక్యూరిటీజోన్‌లో మూడున్నరగంటలపాటు అదేకారు...**

యితే ఎర్రకోటను సహజంగానే హైసెక్యూరిటీజోన్‌గా పరిగణిస్తారు. పేలుడుకు ముందు మధ్యాహ్నం 3.19 గంటలకు ఎర్రకోట పార్కింగ్ ప్రాంతానికి వచ్చిన హుండై ఐ10 సాయంత్రం 6.22 గంటలవరకూ అక్కడే ఉందని దర్యాప్తు అధికారులు గుర్తించారు. అయితే ఆసమయంలోకారునుంచి ఎవ్వరూ కిందికి దిగలేదని తెలుస్తోంది. అయితేపేలుడుకు ముందు ఎక్కువ రద్దీ ఉండేటట్లుచూసుకుని రద్దీ భారీగాపెరిగిన తర్వాతనే పేలుడుకు ఉపక్రమించినట్లు కూడా దర్యాప్తు నివేదికలో పొందుపరిచినట్లు తెలుస్తోంది. అయితే ఈమూడు గంటలు కూడా స్లీపర్‌సెల్ ఆదేశాలు లేదా ఇతర లాజిస్టిక్‌సాయంకోసం అయినా వేచి ఉండవచ్చన్న అనుమానాలుకూడా ఉన్నాయి.ఢిల్లీపోలీసులు పహార్‌గంజ్, దర్యాగంజ్ ప్రాంతాల్లోని హోటళ్లలో రాత్రంతా దాడులు నిర్వహించి నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. రాజధాని వ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించి విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినళ్లలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

**మృతులకుటుంబాలకురూ.10 లక్షలు చొప్పన పరిహారం..**

ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలోజరిగిన భారీ పేలుడులో మృతుల కుటుంబాలకు ఢిల్లీ ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలచొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది.శాశ్వత అంగవైకల్యం సంభవించిన వారికి రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షలు ఎక్స్‌గ్రేషియాను ప్రకటించింది. బాధితులు అందరికీ అండగా ఉంటామని ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ప్రకటించారు.

## సింగిల్ డిజిట్‌కు పడిపోతున్న ఉష్ణోగ్రతలు

>> 11.7, నిజామాబాద్‌లో 11.8, వికారాబాద్‌లో 12.0, సంగారెడ్డిలో 12.1, కామారెడ్డిలో 12.2, జగిత్యాలలో 12.5, మెదక్‌లో 12.8, సిద్దిపేటలో 13.3, కరీంనగర్‌లో 13.4, మంచిర్యాలలో 13.6, పెద్దపల్లిలో 13.7, మహబూబ్‌నగర్‌లో 14, నారాయణపేటలో 14.1, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లిలో 14.4, యాదాద్రి భువనగిరిలో 14.7, జనగాంలో 14.8, మేడ్చల్ మల్కాజ్‌గిరిలో 14.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయినట్లు రాష్ట్ర డెవలెప్‌మెంట్ ప్రణాళికా సంఘం వెల్లడించింది. దీంతో పాటు రాష్ట్రంలో రాబోయే మూడు రోజులు ఉష్ణోగ్రతలు మరింత తక్కువగా ఉంటాయని పేర్కొంది. చలి తీవ్రత దృష్టా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# పోలింగ్ ప్రశాంతం

>> ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైన పోలింగ్ మందకొడిగా సాగింది. మొత్తం 4.01 లక్షల మంది ఓటర్లు నియోజకవర్గంలో ఉన్నారు. 407 పోలింగ్ బూత్‌లలో పోలింగ్ జరిగింది. ఇక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి వెంకటగిరిలోని నాజర్ ప్రాథమికోన్నత పాఠశాలలో భార్య వర్షాయాదవ్, తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ తల్లితో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతగోపీనాథ్ నవోదయ కాలనీలోని శ్రీకృష్ణదేవరాయ నగర్ వెల్ఫేర్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి తన సతీమణితో కలిసి సోమాజీగూడ డివిజన్‌లోని నాగార్జుననగర్ కమ్యూనిటీ హాల్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాధారణంగా అర్బన్ ప్రాంతాల్లో 50 శాతం పోలింగ్ అంటే గొప్పగా జరిగినట్లుగా భావిస్తారు. ఓటర్లు నియోజకవర్గాల నుంచి వలస పోవడం, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఓట్లేసేందుకు ఆసక్తి చూపకపోవడం వంటి కారణాలతో పోలింగ్ పర్సంటేజీ తక్కువగా ఉటుంది. 2023లో మొత్తం ఓటింగ్ పర్సెంటేజ్ 45 శాతం నమోదు అయింది. ఈసారి ఐదు గంటలకు అంత కంటే ఎక్కువగా నమోదయింది. పోలింగ్ ప్రారంభంలో నెమ్మదిగా సాగినా, మధ్యాహ్నం నుంచి ఓటర్లు ఎక్కువగా హాజరయ్యారు. ఉదయం 9 గంటలకు 10.02, 11 గంటలకు 20.76, మధ్యాహ్నం 1 గంటకు 31.94 ఓటింగ్ జరిగింది. సాయంత్రం నాలుగు 5గంటలకు 48 శాతానికి చేరుకుంది. రాత్రి 9గంటలవరకు 48.43గా నమోదైంది. పోలింగ్‌కు మొదటిసారిగా 150 డ్రోన్ కెమెరాలతో రియల్‌టైమ్ మానిటరింగ్ చేశారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుంచి 900 సీసీటీవీలు, వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ చేశారు. మోడల్ కోడ్ ఆఫ్‌కండక్ట్ ఉల్లంఘనలపై మూడు కేసులు నమోదయ్యాయి. మధురనగర్ పోలీస్ స్టేషన్‌లో బీర్ల ఇలయ్యా, రామచంద్రనాయక్, రామ్‌దాస్ మీద ఈ మూడు కేసులు నమోదయ్యాయి. బోరబండ పోలీస్ స్టేషన్‌లో దాస్యం వినయ్ భాస్కర్, మెతుకు ఆనంద్ మీద కేసు నమోదు అయింది. పలు చోట్ల డబ్బుల పంపణీ, దొంగ ఓట్లు



మంగళవారం హైదరాబాద్‌లో ఓటువేసిన నవీన్‌యాదవ్ (కాంగ్రెస్), సునీత (బిఆర్ఎస్), దీపక్‌రెడ్డి (బిజెపి)

వంటి వివాదాలు చోటు చేసుకుని చిన్న పాటి ఘర్షణలు చోటు చేసుకున్నాయి. పోలింగ్ ముగిసిన తర్వాత ఈవీఎంలు సీల్ చేసి యూసఫ్‌గూడలోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంకు తరలించారు. అక్కడ స్థానిక పోలీసులతోపటు సిఆర్‌పిఎఫ్ బలగాలతో మూడంచెల భద్రతా ఏర్పాటు చేశారు. కాగా ఈనెల 14వ తేదీన ఆస్టేడియంలోనే ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

**ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అధికార విపక్ష పార్టీలు..**

జూబ్లీహిల్స్ ఎన్నికను అటు అధికార పార్టీ.. ఇటు విపక్ష పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పోలింగ్ సందర్భంగా పలుచోట్ల పార్టీల మధ్య గొడవలు జరిగాయి. ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నేతలు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. స్థానికేతరులను ప్రచారం కోసం తిప్పుతున్నారంటూ బీఆర్ఎస్ నేతలపై ఎన్నికల సంఘానికి కంప్లైంట్ చేసింది కాంగ్రెస్ పార్టీ. అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో పాటు ఆ పార్టీ కార్పొరేటర్లపై చర్యలు తీసుకోవాలని తన ఫిర్యాదులో కోరింది. అటు బీఆర్ఎస్ నేతలు కూడా కాంగ్రెస్‌పై ఈసీకి ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నియోజకవర్గంలో తిరుగుతూ ఓటర్లను ప్రలోభ పెడుతున్నారని ఫిర్యాదు చేశారు.

జూబ్లీహిల్స్ పోలింగ్‌లో రిగ్గింగ్ జరుగుతోందని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. కాంగ్రెస్‌కి ఓటేయకపోతే బయట తిరగనివ్వం అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని.. నియోజకవర్గంలో రౌడీషీటర్లు తిరుగుతున్నారని ఆమె ఆరోపించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు, ఎమ్మెల్యేలకు ఇక్కడ పనేంటి అని సునీత ప్రశ్నించారు. అయితే బీఆర్ఎస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ అన్నారు. ఈసీ నిబంధనల ప్రకారమే తమ పార్టీ నేతలు నడుచుకుంటున్నారని..తమ పార్టీ నేతలు ఎవరూ నియోజకవర్గంలో లేరని చెప్పారు. అలాగే పోలింగ్ కేంద్రాల సమీపంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ఆరోపించారు. ఆ రెండు పార్టీల నేతలు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని.. దొంగ ఓట్లు వేస్తున్నా కూడా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. బోరబండ స్వరాజ్ నగర్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల మధ్య వివాదం చెలరేగింది. కార్పొరేటర్ ఫసియుద్దీన్ తమపై దాడి చేశారంటూ ఆందోళనకు దిగారు బీఆర్ఎస్ కార్యకర్తలు. దీంతో అక్కడికి చేరుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి సునీతను పోలీసులు అడ్డుకున్నారు.

ఇక వెంగళరావు నగర్ పోలింగ్ బూత్ నెంబర్ 120 దగ్గర ఓటర్లకు బీఆర్ఎస్ కార్యకర్తలు డబ్బులు పంచుతున్నారంటూ గొడవకు దిగగా ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. ఇదే ఏరియాలో సత్తుపల్లి ఎంఎల్‌ఏ భర్త దయానంద్‌పై ఆర్వోకి ఫిర్యాదు చేశారు బిఆర్ఎస్ నేతలు. వెంగళరావునగర్ పోలింగ్ బూత్ దగ్గర ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని ఆరోపించించారు. బీఆర్ఎస్ ఏజెంట్లను బూత్‌లోకి పంపి తనను అడ్డుకున్నారంటూ షేక్‌పేట్ డివిజన్‌లో పోలీసులతో వాగ్వాదానికి దిగారు కాంగ్రెస్ నేత సత్యనారాయణ. కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడితో పాటు పోలీసులు సత్యనారాయణకు సర్ది చెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

## కాంగ్రెస్‌కే జూబ్లీ మొగ్గు!

>> ఓట్లు లభించే అవకాశముందని పేర్కొంది. స్మార్ట్ పోల్ సర్వే :కాంగ్రెసుకు 48.2శాతం, బిఆర్ఎస్‌కి 42.1 శాతం, బిజెపికు 7.6 శాతం, ఇతరులకు 2.1శాతం ఓట్లు పోలయ్యే అవకాశముందని తెలిపింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మంగళవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. ఈ నియోజక వర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉన్నారు. 407 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సంఘం పోలింగ్ నిర్వహించింది. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ (బిఆర్ఎస్) మృతితో ఉప ఎన్నిక నిర్వహించిన విషయం తెలిసిందే. 58 మంది అభ్యర్థులు బరిలో ఉన్నా.. ముగ్గురి మధ్యే ప్రధాన పోటీ ఉంది. బిఆర్ఎస్ తరపున మాగంటి గోపీనాథ్ భార్య సునీత, కాంగ్రెస్ పక్షాన నవీన్ యాదవ్, బిజెపి తరపున లంకల దీపక్‌రెడ్డి పోటీ చేశారు.గెలుపుపై ఎవరికి వారు ధీమాగా ఉన్నారు. ఎన్నికను అధికార పార్టీ, ప్రతిపక్షాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. నియోజకవర్గంలోని రాజకీయ పరిణామాలు, ఓటర్లు ఇచ్చే తీర్పుపై రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆసక్తి నెలకొంది.

## బీహార్‌లో ఎన్‌డియే హవా!

>> ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. రెండో విడత పోలింగ్‌లో రికార్డు స్థాయిలో 67.14శాతం నమోదు కాగా, కిషన్‌గంజ్‌లో అత్యధికంగా 76శాతం పోలింగ్ నమోదైంది. నవంబర్ 14న జరిగే ఓట్ల లెక్కింపు జరగనున్న విషయం తెలిసిందే. అయితే, చాలా సంస్థలు మళ్లీ నితీశ్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం కొలువు దీరుతుందని అంచనా వేశాయి. పలు సంస్థల ఎగ్జిట్ పోల్స్‌ను బట్టి చూస్తే, ఎన్‌డిఏ కూటమి 130 నుంచి 167 స్థానాలు కైవసం చేసుకుంటుందని అంచనా వేశాయి. ఆర్‌జెడి- కాంగ్రెస్ నేతృత్వంలోని మహాఘట్ బంధన్ (ఎంజిబి) మాత్రం 70 నుంచి 108 స్థానాలు చేజిక్కించుకోవచ్చు. 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీలో 122 సీట్లు గెలుచుకున్న పార్టీ లేదా కూటమి అధికారం చేపట్టనుంది. నవంబరు 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఎగ్జిట్ పోల్స్ ఎలా ఉన్నా, అంతిమంగా ఓటరు తీర్పు ఎలా ఉందో ఆ రోజు తేలనుంది.

- ప్రజాపోల్ అనలటిక్స్: ఎన్‌డిఏ 186, మహాగఠ్‌బంధన్ 50, జెఎస్‌పి 0
- మ్యాట్రిక్స్ ఐఎఎన్ఎస్: ఎన్‌డిఏ 147-167, మహాగఠ్‌బంధన్ 70-90, జెఎస్‌పి 0, ఇతరులు 2-6 పీపుల్స్ పల్స్: ఎన్‌డిఏ 133- 159, మహాగఠ్‌బంధన్ 75-101, జెఎస్‌పి 5, ఇతరులు 2-8
- పీపుల్స్ ఇన్‌సైట్: ఎన్‌డిఏ 133-148, మహాగఠ్‌బంధన్ 87-102, జెఎస్‌పి 0, ఇతరులు 2-8
- జెవిసి పోల్: ఎన్‌డిఏ 135-150, మహాగఠ్‌బంధన్ 88-103, జెఎస్‌పి 1, ఇతరులు 3-6
- చాణక్య స్ట్రాటజీస్: ఎన్‌డిఏ 130-138, మహాగఠ్‌బంధన్ 100-108, ఇతరులు 3-5
- పోల్‌స్ట్రార్ట్: ఎన్‌డిఏ 133-148, మహాగఠ్‌బంధన్ 87-102, ఇతరులు 3-5
- పోల్‌డైరీ: ఎన్‌డిఏకు 184-209, మహాగఠ్‌బంధన్ 32-49, ఇతరులు 1-5
- టిఫ్ రీసెర్చ్: ఎన్‌డిఏ 145-163, మహాగఠ్‌బంధన్ 76-95, ఇతరులు 3-6
- పీమార్క్: ఎన్‌డిఏ 142-162, మహాగఠ్‌బంధన్ 80-98, జెఎస్‌పి 1-4, ఇతరులు 3
- దైనిక్ భాస్కర్:
- ఎన్‌డిఏ 145- 160,
- మహాగఠ్‌బంధన్ 73- 91,
- జెఎస్‌పి 03,
- ఇతరులు 57

ఎగ్జిట్ పోల్స్‌ను అధికార ఎన్‌డిఏ నేతలు స్వాగతించగా, ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ నేతలు మాత్రం కొట్టిపారేశారు. బీహార్ ఓటర్లు తమ వైపు ఉన్నారు, తమకే పట్టంకడతారని, నవంబర్ 14న తీర్పు చాలా స్పష్టంగా ఉండనుందని ఇండియా కూటమి సిఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. నవంబర్ 18న బీహార్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నామని తెలిపారు. ఎగ్జిట్ పోల్స్‌పై ప్రశాంత్ కిశోర్ తనదైన శైలిలో స్పందిస్తూ, మార్పు కోసమే తాము ప్రయత్నించాం, తమ పార్టీ ఈ ఎన్నికల్లో గణనీయమైన సీట్లు సాధించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.

## పాక్ కోర్టు వద్ద భారీ పేలుడు

>> భావిస్తున్నా, ఇది ఆత్మాహుతి దాడి అయి ఉండొచ్చని కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ పేలుడు తీవ్రతకు చుట్టుపక్కల పార్క్ చేసిన అనేక వాహనాలు ధ్వంసమయ్యాయి. సుమారు 6 కిలోమీటర్ల దూరం వరకు పేలుడు శబ్దం వినిపించినట్లు స్థానికులు తెలిపారు. నేను నా కారు పార్క్ చేసి కాంప్లెక్స్‌లోకి వెళుతుండగా, గేటు దగ్గర పెద్ద శబ్దం వినిపించింది. అక్కడ రెండు మృతదేహాలు పడి ఉన్నాయి. అనేక కార్లు మంటల్లో కాలిపోతున్నాయని రుస్తుమ్ మాలిక్ అనే న్యాయవాది ఏఎఫ్‌పీ వార్తా సంస్థకు వివరించారు. ఈ ఆత్మాహుతి దాడిని పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ పేలుడుకు కొన్ని గంటల ముందే దక్షిణ వజీరిస్థాన్‌లో పాక్ భద్రతా దళాలు ఓ ఉగ్రకుట్రను భగ్నం చేశాయి. వానాలోని కేడెట్ కాలేజీపై తెహ్రీక్‌ఏతాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు చేయబోయిన దాడిని భద్రతా దళాలు అడ్డుకుని, ఇద్దరు ఉగ్రవాదులను హతమార్చాయి. 2014లో పెషావర్‌లోని ఆర్మీ స్కూల్‌పై జరిగిన తరహా దాడినే పునరావృతం చేయాలని ఉగ్రవాదులు ప్రయత్నించారని పాక్ సైన్యం వెల్లడించింది.



## ఒకేఒక్క బ్లడ్‌టెస్ట్‌తో కేన్సర్ వ్యాధి గుర్తింపు!

### శాస్త్రవేత్తల అధ్యయనంలో అద్భుత ఫలితాలు

**న్యూఢిల్లీ, నవంబరు 11:** క్యాన్సర్ మహా మ్మారి ప్రపంచాన్ని భయపెడుతున్న తరుణంలో వైద్య రంగంలో ముఖ్యమైన పరిశోధనలు వెల్లడి అయ్యాయి. లక్షణాలు బయటపడక ముందే, కేవలం ఒక సాధారణ రక్త పరీక్ష ద్వారా అనేక రకాల క్యాన్సర్లను గుర్తించే సరికొత్త విధానం అందుబాటులోకి రాబోతోంది. ఈ లిక్విడ్ బయాప్సీ పరీక్ష ద్వారా, వ్యాధి ముదిరిపోయి నాలుగో దశకు చేరే కేసులను గణనీయంగా తగ్గించవచ్చని ఓ అధ్యయనం వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) ప్రకారం, ఒక్క 2020లోనే క్యాన్సర్ వల్ల కోటి మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం రొమ్ము, గర్భాశయ, పెద్దప్రేగు వంటి కొన్ని క్యాన్సర్లకు మాత్రమే ప్రామాణిక స్క్రీనింగ్ పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. దీంతో 70 శాతానికి పైగా కొత్త క్యాన్సర్ కేసులు, లక్షణాలు ముదిరిన తర్వాతే బయటపడుతున్నాయి. దీనివల్ల చికిత్స కష్టమవడమే కాకుండా, ప్రాణనష్టం ఎక్కువగా జరుగుతోంది. అయితే, ఒకే రక్త నమూనాతో పదుల సంఖ్యలో క్యాన్సర్లను గుర్తించే మల్టీక్యాన్సర్ ఎర్లీ డిటెక్షన్ టెస్టులు ఈ పరిస్థితిని మార్చగలవని పరిశోధకులు చెబుతున్నారు. అమెరికన్ క్యాన్సర్ సొసైటీకి చెందిన క్యాన్సర్ అనే ప్రముఖ జర్నల్‌లో ఈ అధ్యయన వివరాలు ప్రచురితమయ్యాయి. 'క్యాన్సర్‌గార్డ్' అనే టెస్టును ఉపయోగించి ఈ పరిశోధన చేశారు. అమెరికాలోని 50 లక్షల మంది ప్రజల 10 సంవత్సరాల డేటాను తీసుకుని, వారికి ఏటా ఈ రక్త పరీక్ష చేస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో సిమ్యులేషన్ ద్వారా అంచనా వేశారు. ఈ సిమ్యులేషన్ ఫలితాలు అద్భుతమైన మార్పును సూచించాయి. ఈ పరీక్ష వల్ల క్యాన్సర్‌ను మొదటి దశలో గుర్తించే కేసులు 10శాతం, రెండో దశలో 20శాతం, మూడో దశలో 30శాతం పెరిగాయి. అత్యంత కీలకమైన విషయం ఏమిటంటే, వ్యాధి ముదిరి పోయి చివరిదైన నాలుగో దశలో బయటపడే కేసులు ఏకంగా 45శాతం తగ్గాయి. ముఖ్యంగా ఊపిరి తిత్తులు, పెద్దప్రేగు, ప్యాంక్రియాటిక్ కేన్సర్లలో నాలుగో దశ కేసులు గణనీయంగా తగ్గుతాయని తేలింది.

# యాసంగిలో 68.67 లక్షల ఎకరాల సాగు

### అత్యధికంగా 51.48 లక్షల ఎకరాల్లో వరి

### 20.10 లక్షల టన్నుల ఎరువులు

### వ్యవసాయ శాఖ ప్రణాళిక

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 68.67 లక్షల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేయనున్నారు. అయితే గత యాసంగి సీజను కన్నా ఈ సారి 16.50 లక్షల ఎకరాల విస్తీర్ణం తగ్గడం విశేషం. ఇక ప్రస్తుత యాసంగి సీజను అంచనా విస్తీర్ణంలో అత్యధికంగా వరి 51.48 లక్షల ఎకరాల్లో నాట్లు వేస్తారని వెల్లడించింది. రాష్ట్రంలోని వాతావరణ పరిస్థితులు, అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, వాటి వినియోగం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని వ్యవసాయ శాఖ రబీ సీజను కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. యాసంగిలో సాగు చేసే విస్తీర్ణంలో ప్రధానంగా వరికి అత్యంత ప్రాధాన్యత కల్పించింది. అలాగే మొక్కజొనన 6.45 లక్షల ఎకరాలు, శనగలు 3.04 లక్షల ఎకరాలు, వేరుశెనగ 2.60 లక్షల ఎకరాల్లో వేసే అవకాశం ఉందని ప్రణాళికలో పేర్కొంది. కాగా గత యాసంగిలో రాష్ట్ర వ్యాప్తంగా 80.05 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి.

ఆ సీజనులో రాష్ట్రంలో 47.27 లక్షల ఎకరాల్లో పంటలు పండిస్తారని వ్యవసాయ శాఖ అంచనా వేయగా, అంతకన్నా మించి దాదాపు 15.50 లక్షల ఎకరాల్లో సాగు చేయగా, ఇందులో ఒక్క వరి 12.5 లక్షల ఎకరాల్లో అధికంగా నాట్లు వేశారు. ఇక ఎరువుల విషయానికి వస్తే ఈ సీజనులో 20.10 లక్షల టన్నులు కేటాయిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇందులోఓ 10.40 లక్షల టన్నులు యూరియాను మంజూరు చేసింది. గత యాసంగి సీజనులో రాష్ట్రానికి 9.80 లక్షల టన్నుల యూరియాను మాత్రమే కేటాయించగా, ఈ సారి 60 వేల టన్నులు అదనంగా కేటాయించడం విశేషం. ఇక ఈ యాసంగికి మరో 1.45 లక్షల టన్నుల డ్రై అమ్మోనియమ్ ఫాస్పేట్, 7 లక్షల టన్నుల కాంప్లెక్స్, 65 వేల టన్నుల మ్యూరో ఆఫ్ పొటాష్, 60 లక్షల టన్నుల సింగిల్ సూపర్ ఫాస్పేట్ ఎరువులను కేటాయింపు చేసింది.

# రాష్ట్రంలో సినిమాటోగ్రఫీ ఉత్సవాలు

### రూ. 55 లక్షలు మంజూరు చేసిన సర్కార్

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సినిమాటోగ్రఫీ ఉత్తవాలు జరగనున్నాయి. తెలంగాణ-నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్, టెక్నో-కల్చరల్ ఫెస్టి వల్ కల్చరల్ సావరినిటీ త్రూ సినిమా అనే విభిన్న సాంస్కృతిక సినిమాటోగ్రఫీ ఉత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఉత్సవాల నిర్వహణకు 55 లక్షల రూపాయల మేర నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీజీఎఫ్డీసీ) ఆధ్వర్యంలో ఈ నెలలో హైదరాబాద్‌లోని ప్రసాద్ మల్టీప్లెక్స్, హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా నిర్వహించనున్నట్లు సినిమాటోగ్రఫీ అధికారులు వెల్లడించారు. తెలంగాణను దేశంలోని కళ, సంస్కృతి, సినిమాటోగ్రఫీ రంగాల కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఈ ఫెస్టివల్ ద్వారా ఈశాన్య రాష్ట్రాలతో సాంస్కృతిక, సృజనాత్మక బంధాలు మరింత బలపడతాయని ప్రభుత్వం భావిస్తోంది. మరోపక్క ఈ సినిమాటోగ్రఫీ ఉత్సవాల్లో జాతీయ అవార్డు గెలుచుకున్న చిత్రాలను ప్రదర్శించడంతో పాటు, ప్యానెల్ చర్చలు, సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయని అధికారులు వివరించారు. తెలంగాణ రాష్ట్రం కల్చరల్ ఎక్స్ఛేంజ్‌కు కేంద్ర బిందువుగా ఎదుగుతున్న నేపథ్యంలో ఈ ఉత్సవాలను నిర్వహించడంతో దేశంలో మరింత గుర్తింపు లభిస్తుందని చెబుతున్నారు. రాష్ట్ర సినీ సాంస్కృతిక రంగాన్ని దేశవ్యాప్తంగా విస్తరించాలనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తోందని అధికారవర్గాలు వెల్లడించాయి.

## సినీనిర్మాత బెల్లంకొండ సురేష్‌పై కేసు నమోదు

**హైదరాబాద్ (ఫిల్మ్‌నగర్), నవంబరు 11, ప్రభాతవార్త:** సినీనిర్మాత బెల్లంకొండ సురేష్‌పై కేసు నమోదైంది. ఫిల్మ్ నగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఫిల్మ్ నగర్ రోడ్ నంబర్ 7లో ఉన్న ఒక ఇంటిని బెల్లంకొండ సురేష్ అక్రమంగా ఆక్రమించారంటూ శివప్రసాద్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాను కొంతకాలంగా బంధువుల వద్ద ఉంటున్నానని, ఈ సమయంలో బెల్లంకొండ సురేష్ అనుచరులు ఇంటితాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించారన్నారు. ఇంటిలోని సామగ్రిని, గోడలను ధ్వంసం చేశారు. ఆయన తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఈ విషయాన్ని గుర్తించారు. దీంతో ఈ వ్యవహారంపై మాట్లాడ టానికి వెళ్లిన తమ సిబ్బందిని బెల్లంకొండ సురేష్ బెదరించారంటూ శివ ప్రసాద్ ఫిల్మ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బీహార్‌లో రికార్డు పోలింగ్ 68.76 శాతం

- కిషన్‌గంజ్‌లో అత్యధికంగా 76 శాతం నమోదు
- చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతం
- 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ముగిసిన పోలింగ్
- 14న బీహార్‌తోపాటు ఉపఎన్నికల ఓట్ల లెక్కింపు

**న్యూఢిల్లీ/పాట్నా, నవంబరు 11:** బీహార్‌లో రికార్డు స్థాయిలో 68.76శాతం పోలింగ్ నమోదైంది. రాష్ట్రంలో ఏ అసెంబ్లీ లేదా లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటి వరకు నమైదన అత్యధిక పోలింగ్ శాతం నమోదు కావడమే కాకుండా మొత్తం ప్రక్రియ పూర్తయిన తర్వాత తుది పోలింగ్ శాతం ఇంకా పెరిగే అవకాశముందని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. రెండో దశ జరిగిన 20 జిల్లాలో కనీసం నాలుగు జిల్లాల్లో 70శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. కిషన్‌గంజ్ 76.26శాతం, కతిహార్ 75.23శాతం, పూర్ణియా 73.79శాతం, సుపాల్ 70.69శాతం నమోదైంది. మొదటి దశలోనూ అత్యధికంగా పోలింగ్ 64.46 శాతం నమోదైన విషయం తెలిసిందే. ఇది 2020లో నమోదైన 62.57శాతం కంటే 2.09శాతం ఎక్కువ. ఇది మొత్తంగా బీహార్‌లో రెండో దశ పోలింగ్ చెదురుముదురు ఘటనలు మినహా అంతా ప్రశాంతంగా ముగిసింది. పశ్చిమ చంపారన్, తూర్పు చంపారన్, సాతామర్హి, మధుబాని, సుపాల్, అరారియా, కిషన్‌గంజ్, గయా తదితర జిల్లాలోని కొన్ని చోట్ల బిజెపి, ఆర్‌జెడి కార్యకర్తల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. జెడియు అభ్యర్థి వాహనంపై ఆర్‌జెడి పార్టీ శ్రేణులు రాళ్లు రువ్వారు. దొంగ ఓట్లు వేస్తున్నారంటూ కాంగ్రెస్- బిజెపి శ్రేణుల మధ్య వాగ్వాదాలు చెలరేగగా, పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. ఇక దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని 8 అసెంబ్లీ స్థానాలకు మంగళశారం జరిగిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. జమ్మూకాశ్మీర్ లోని బుద్గామ్‌లో 48శాతం పోలింగ్ నమోదు కాగా, నగ్రోటాలో 72శాతం నమోదైంది. రాజస్థాన్ లోని అంటా నియోజకవర్గంలో అత్యధికంగా 79.32శాతం పోలింగ్ నమోదైంది. ఒడిశాలోని నుపాడలో 75.39 శాతం, మిజోరంలోని డంపాలో 75.15 శాతం, జార్ఖండ్‌లోని ఘట్‌శిల్‌లో 73.88 శాతం, పంజాబ్‌లోని టర్న్‌టరన్‌లో 60.95 శాతం, తెలంగాణలోని జూబ్లీహిల్స్‌లో 47 శాతం పోలింగ్ నమోదైంది. బీహార్‌తోపాటు 8 అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరుగనుంది.




## కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే ఢిల్లీ బాంబు పేలుళ్లకు కారణం

### ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం: సిపిఎం రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త :** దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం జరిగిన బాంబు పేలుళ్లకు కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే కారణమని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ అభిప్రాయ పడింది. బాంబు పేలుళ్ల సంఘటన దిగ్భ్రాంత్రికి గురిచేసిందని పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో సోమవారం జరిగిన బాంబు పేలుడు ఘటనను తమ పార్టీ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు 13 మంది మరణించినట్టు తెలుస్తోందని... మృతులకు సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తు న్నామన్నారు. కేంద్రంలోనూ, ఢిల్లీలోనూ బిజేపి ప్రభుత్వమే అధికారంలో ఉన్నదని, కేంద్ర నిఘా సంస్థలు వారి ఆధీనంలోనే పనిచేస్తున్నాయని.. ఈ ఘటన జరగడానికి కేంద్ర ప్రభుత్వం, నిఘా సంస్థల వైఫల్యమే కారణమన్నారు. పేలుళ్లకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని.. ఘటనపై వెంటనే అత్యున్నత స్థాయి దర్యాప్తు చేసి, నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జాన్‌వెస్లీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను తరలిస్తూ ఆటో బోల్తా

### నలుగురికి తీవ్రగాయాలు..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 11, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు తరలించడం కోసం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను తీసుకెళ్లిన ట్రాలీ ఆటో ప్రమాదవశాత్తు బోల్తా పడ్డ ఘటనలో నలుగురు విద్యార్థులు తీవ్ర గాయాల పాలైన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... పెద్దకొత్తపల్లి మండలం సాతాపూర్ జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలకు పార్ట్-2 పాఠ్యపుస్తకాలను ఆటోలో తీసుకొచ్చేందుకు 9వ తరగతి చదువుతున్న విద్యార్థులను వినియోగించారు. సాతాపూర్ గ్రామ సమీపంలోకి రాగానే ప్రమాదవశాత్తు టైరు పేలి ఆటో బోల్తా కొట్టింది. దీంతో 9వ తరగతి చదువుతున్న కార్తీక్, అశోక్, నాని, శివ అనే విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని నాగర్‌కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. వారిలో శివ అనే విద్యార్థి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. పాఠశాలలో చదువుకోవాల్సిన విద్యార్థులను పాఠ్యపుస్తకాలు తరలించేందుకు వినియోగించడంపై ఉపాధ్యాయులపై తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ ను వివరణ కోరగా తనకు ఎలాంటి సంబంధం లేదన్నట్లు వ్యవహరించడంపై విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నాయి. సంఘటనపై మంత్రి జూపల్లి కృష్ణారావు ఆందోళన వ్యక్తం చేసి సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. నీలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి శివకు మెరుగైన వైద్యాన్ని అందించాలని ఆసుపత్రి వర్గాలకు సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో తల్లీకొడుకులు మృతి

**మహబూబ్‌నగర్ బ్యూరో నవంబరు 11, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కోయిలకొండ మండల పరిధిలోని దమ్మాయిపల్లి గ్రామం వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లి కొడుకులు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. కోయిలకొండ మండలం వీరన్నపల్లి గ్రామానికి చెందిన బలరాం (36), తన తల్లి ముత్యాలమ్మ (54)ను అనారోగ్యం కారణంగా మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి మోటార్ సైకిల్ పై తీసుకువెళ్లాడు. వైద్య సేవల అనంతరం తల్లి కొడుకులు ఇరువురు తమ సొంత గ్రామానికి తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ క్రమంలో దమ్మాయిపల్లి గ్రామానికి చేరుకోగానే కోయిలకొండ వైపు నుంచి మహబూబ్ నగర్ వెళ్తున్న కారు వేగంగా మోటార్ సైకిల్ ను ఢీ కొట్టింది. ఈ సంఘటనలో తల్లీకొడుకులు మృతి చెందారు.

### బెట్టింగ్ యాప్‌ల రగడపై హీరో విజయ్ దేవరకొండను

# విచారించిన సిఐడి

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అనేక మందిని బలిగొన్న బెట్టింగ్ యాప్‌ల అక్రమాలపై రాష్ట్ర నేర పరిశోధనా విభాగం సి ఐడి తొలిసారిగా విచారణ చేబట్టింది. గత మార్చి నెల 31వ తేదీన బెట్టింగ్ యాప్‌లపై లోతుగా విచారణకు సిట్ ఏర్పాటవడం తెలిసిందే. అప్పట్లో ఈ గోల్‌మాల్‌పై విచారణకు సిట్ ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేసిన తరువాత నాలుగు రోజులకు దీనికి సంబంధించి ఉత్తర్వులు వెలువడ్డాయి. సిట్ బాస్‌గా పి అండ్ ఎల్ ఐజి రమేష్ రెడ్డిని నియమించగా సభ్యులుగా ఇంటెలిజెన్స్ ఎస్‌పి సింధూ శర్మ, సిఐడి ఎస్‌పి వెంకటలక్ష్మి సహా పలువురు పోలీసు అధికారులు సిట్‌లో సభ్యులుగా నియమితులయ్యారు. బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించి రాష్ట్రంలో పంజాగుట్టతో పాటు మియాపూర్ పోలీసు స్టేషన్‌లలో సినీ తారలతో పాటు టివి నటులు, యాంకర్లపై కేసు లుండడం తెలిసిందే. వీరితో పాటు యాప్‌ల యజ మానులపైనా కేసులు నమోదు చేయడం తెలిసిందే. కాగా కేసులు నమోదైన యాంకర్లు, నటులలో కొందరు విచారణకు హాజరు కాగా మరికొందరు సమయం కోరారు. బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించి సిట్ తన విచారణను 90 రోజుల్లో పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదికను అందించాల్సి వుంటుం దని సర్కారు అప్పట్లో ఆదేశించగా దీనికి సంబంధించి ఇప్పటికీ విచారణ ఇంకా సాగుతూనే వుంది. ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా నెలన్నర క్రి తం సోదాలు చేబట్టిన సిఐడి కొన్ని ఆధారాలను సేకరించింది. కొందరికి నోటీసులు ఇచ్చింది.



ఇదే క్రమంలో మంగళవారం నాడు సినీ నటుడు వి జయ్ దేవరకొండను గంటన్నర పాటు సిఐడి ఆర్థిక నేరాల విభాగం అధికారులు విచారించారు. విజయ్ దేవరకొండతో పాటు మరో నటుడు ప్రకాష్ రాజ్ కూడా హాజరు కావాల్సి వుండగా ఆయన వ్యక్తిగత పనుల కారణంగా రాలేదు. విచారణ సందర్భంగా విజయ్ దేవర కొండ తాను ప్రమోట్ చే సిన యాప్‌లు చట్టబద్ధమైనవేనని సిఐడి అధికారులకు చెప్పినట్లు తెలిసిది. ఇందులో కొన్ని యాప్‌లు తెలంగాణలో ఓపెన్ అవవని చెప్పినట్లు తెలిసి ంది. విజయ్ దేవరకొండ వాంగ్మూలం తీసుకున్న తరువాత అవసరం అయితే మరోసారి రావాలని సిఐడి అధికారులు అతన్ని కోరినట్లు తెలిసింది. కాగా ఈ యాప్‌లపై ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ విచారిస్తుండడం విదితమే. ఇందులో భాగంగా విజయ్ దేవరకొండతోపాటు ప్రకాష్ రాజ్, రానా దగ్గుపాటి తదితరులను ఈడీ అధికారులు పలుమార్లు విచారించారు

# బస్సు చక్రాల కిందపడి బాలుడు మృతి

### మిన్నంటిన కుటుంబసభ్యుల రోదనలు

**చంద్రుగొండ, ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలం వెంకట్యతండా గ్రామ పంచాయతీ కరిశెల బోడు గ్రామంలో మంగళవారం ప్రమాదవశాత్తు ప్రవేట్ పాఠశాల బస్సు చక్రాల కిందపడి పసి బాలుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకున్నది. వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రుగొండ మండలం వెంకటాయ తండా గ్రామపంచాయతీ కరిశల బోడు గ్రామానికి రోజు మాదిరిగానే జూలూరు పాడు మండలంలో ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాల కి చెందిన స్కూల్ బస్సు విద్యార్థులను ఎక్కించుకునే అం దుకు మంగళవారం ఉదయం గ్రామానికి చేరుకున్న బస్సు విద్యార్థులను ఎక్కించుకొని వెళ్లే క్రమంలో అదే గ్రామానికి చెందిన భూక్య ద్రాక్షీత్ (18 నెలలు) ఇంటి ముందు ఆడుకుంటూ బస్సు కిందికి వెళ్లడంతో అది గమనించని బస్సు డ్రైవర్ ముందుకి బస్సుని పోనీయడంతో బస్సు చక్రాలు ద్రాక్షీత్ తలపై ఎక్కి పోవడంతో బాబు అక్కడికక్కడే మృతి చెందాడు. అప్పటివరకు తల్లి వెంటే ఆడుకుంటూ రెప్పపాటులో బయటికి వచ్చి బస్సు చక్రాల కింద పడి కన్నుమూశాడు అన్న వార్త విన్న తల్లి అఖిల కొడుకుని ఎత్తుకొని బోరున విలపించింది. పోలీసులకు సమాచారం తెలియడంతో స్థానిక ఎస్సై శివరామకృష్ణ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని ప్రమాద స్థలాన్ని పరిశీలించి ద్రాక్షీత్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం తరలించారు. బస్సు డ్రైవర్ నిరక్ష్యం వల్లనే ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు. కరిశలబోడు గ్రామానికి చెందిన భూక్య గోపికి గానుగపాడు గ్రామపంచాయతీ అన్నారం తండా గ్రామానికి చెందిన అఖిలతో గత ఏడు సంవత్సరాల క్రితం వివాహం వీరికి ఒక అబ్బాయి, ఒక అమ్మాయి కవలలు జన్మించారు. కాగా కుమారుడు మృతిచెందడంతో ఆ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.




AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK

**AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** — ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001, రాజస్థాన్, (ఇండియా), (CIN: L36911RJ1996PLC011381)

అనుబంధం-IV-A
(నియమం 8 (6) నిబంధన చూడండి)
**స్థిర ఆస్తుల అమ్మకానికి విక్రయ ప్రకటన**

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) నిబంధనతో చదవబడిన, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు. AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన క్రింద వివరించిన స్థిరాస్తులన్నింటినీ ఇక్కడ AUSFBగా సూచిస్తామని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు(లు)కి ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. సెక్యూర్డ్ ఆస్తులను "ఎక్కడ ఉందో అలాగే", "ఏదో అలాగే" మరియు "అక్కడ ఏదో అలాగే" ప్రాతిపదికన E-వేలం ద్వారా దిగువ పట్టికలో పేర్కొన్న మొత్తాన్ని రికవరీ చేయడానికి, AUSFB కారణంగా వచ్చే వడ్డీ, ధర, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు విక్రయించబడతాయి. సెక్యూర్డ్ క్రెడిటర్, https://sarfaesi.auctiontiger.net వెబ్‌సైట్ ద్వారా మేము పబ్లిక్ ఇ-వేలం నిర్వహించబోతున్నామని మీకు ఇందుమూలంగా తెలియజేయబడుతోంది.

| ఖాతా నం. & రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తనఖాదారులు, హామీదారుడి పేరు | డిమాండ్ నోటీసు U/s 13(2) & భౌతిక స్వాధీనం తేదీ ప్రకారం తేదీ & మొత్తం మరియు (తేదీ) నాటికి మొత్తం | ఇ-వేలం తేదీ మరియు సమయం, ఇఎండి సమర్పణ చివరి తేదీ, బిడ్‌లు & డాక్యుమెంట్ల సమర్పణ స్థలం, తనిఖీ తేదీ |
|---|---|---|
| (రుణ ఖాతా నం.) 6666666666180813<br>SLN ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్<br>దాని డైరెక్టర్ల శ్రీ మోడిగిరి ఓబులేష్ & శ్రీ మోడీగారి వెంకటేశ్వర్లు (రుణగ్రహీత) ద్వారా<br>శ్రీ మోడిగిరి ఓబులేష్ S/o శ్రీ ఓబులేష్ మోడిగిరి (హామీదారు / తనఖాదారు)<br>శ్రీమతి మోడిగిరి అనురాధ W/o శ్రీ మోడిగిరి ఓబులేష్ (హామీదారు / తనఖాదారు)<br>శ్రీ మోడిగిరి వెంకటేశ్వర్లు S/o శ్రీ మోడీగిరి ఓబులేష్ (హామీదారు)<br>శ్రీ మోడిగారి వెంకటేశ్వర్లు S/o శ్రీ ఓబులేష్ మోడీగారి (హామీదారు)<br>గతంలో శ్రీ లక్ష్మీ నరసింహ ఏజెన్సీలుగా పిలువబడే SLN ప్రాజెక్ట్స్, దాని భాగస్వాములు శ్రీ మోడిగిరి ఓబులేష్ & శ్రీమతి మోడిగిరి అనురాధ (హామీదారు / తనఖాదారు) ద్వారా | **13(2) నోటీసు జారీ తేదీ 17/05/2025**<br>లోన్ అకౌంట్ నంబర్ 6666666666180813 రూ. 24,17,97,406/- (రూపాయలు ఇరవై నాలుగు కోట్ల పదిహేడు లక్షల తొంభై ఏడు వేల నాలుగు వందల ఆరు మాత్రమే) 17/05/2025 నాటికి<br>**BG బకాయి బాధ్యతలు క్రింద పేర్కొనబడ్డాయి:**<br>లబ్దిదారుడు - స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2,85,56,816/- FD పై తాత్కాలిక హక్కు రూ. 57,11,363/- కు గుర్తించబడింది.<br>లబ్దిదారుడు - న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ రూ. 31,98,594/- FD పై తాత్కాలిక హక్కు రూ. 6,39,718/- కు గుర్తించబడింది.<br>**భౌతికంగా స్వాధీనం 24-09-2025న జరిగింది**<br>లోన్ అకౌంట్ నంబర్ 6666666666180813 రూ. 26,01,28,977/- (రూపాయలు ఇరవై ఆరు కోట్ల ఒక లక్ష ఇరవై ఎనిమిది వేల తొమ్మిది వందల డెబ్బై ఏడు మాత్రమే) 03-10-2025 నాటికి<br>**BG బకాయి బాధ్యతలు క్రింద పేర్కొనబడ్డాయి:**<br>లబ్దిదారుడు - స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2,85,56,816/- FD పై తాత్కాలిక హక్కు రూ. 57,11,363/- కు గుర్తించబడింది.<br>లబ్దిదారుడు - న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ రూ. 31,98,594/- FD పై తాత్కాలిక హక్కు రూ. 6,39,718/-తో పాటు భవిష్యత్తు వడ్డీ & అదనపు ఛార్జీలు. | 17 డిసెంబర్ 2025 మధ్యాహ్నం 02:00 నుండి సాయంత్రం 04:00 వరకు ఐదు నిమిషాల అపరిమిత పొడిగింపుతో<br>బిడ్ సమర్పణ చివరి తేదీ 16 డిసెంబర్ 2025 సాయంత్రం 06:00 గంటల వరకు<br>AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్యాంక్ బ్రాంచ్- గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నెం. B.No. 160/2/GF, సర్దార్ పటేల్ రోడ్, అశోక భూపాల్ చాంబర్ ఎదురుగా, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003<br>ఇమెయిల్ ID: rakesh.jain1@aubank.in ద్వారా<br>తనిఖీ తేదీ 04 & 05 డిసెంబర్ 2025 |

| ఆస్తి/ఆస్తుల వివరణలు | రిజర్వ్ ధర, ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ & బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం (రూ.లలో) |
|---|---|
| **ఆస్తి నం. 1 :-** 1. స్వతంత్ర ఇల్లు/విల్లా నెం. 19, 483.33 చదరపు గజాలు కలిగి ఉంది. విల్లా/ప్లాట్ నెం. 19 కలిగిన ఇది "సైప్రస్ పామ్స్" అని పిలువబడే గేటెడ్ కమ్యూనిటీలో భాగం, సర్వే నెం. 80/A, తెలంగాణాలోని రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, హఫీజ్‌పేట్ గ్రామంలో ఉన్న ఆస్తి యొక్క మొత్తం అదంతా. శ్రీ మోడిగిరి ఓబులేష్ & శ్రీమతి మోడిగిరి అనురాధ యాజమాన్యంలో ఉంది. సరిహద్దులు: - **తూర్పు: విల్లా నం. 18, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: విల్లా నం. 20, మొత్తం బిల్ట్ అప్ ఏరియా 4570 చదరపు అడుగులు. సుమారు (GF+FF+SF).** | **ఆస్తి నం. 1 కొరకు**<br>రిజర్వ్ ధర: రూ. 14,00,00,000/- (రూపాయలు పద్నాలుగు కోట్లు మాత్రమే)<br>బయానా రూ. 1,40,00,000/- (రూపాయలు ఒక కోటి నలభై లక్షలు మాత్రమే)<br>బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: రూ. 1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే) |
| **ఆస్తి నం. 2:-** 2. స్వతంత్ర ఇల్లు/విల్లా నం. 84, 429.16 చదరపు గజాలు కలిగి, గేటెడ్ కమ్యూనిటీలో భాగంగా ఉంది, దీనిని "సైప్రస్ పామ్స్" అని పిలుస్తారు, సర్వే నం. 80/Aలో, హఫీజ్‌పేట్ గ్రామంలో ఉంది, ఇది తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలంలోని ఆస్తి యొక్క మొత్తం అదంతా. శ్రీ మోడీగిరి ఓబులేష్ & శ్రీమతి మోడీగిరి అనురాధ యాజమాన్యంలో ఉంది. సరిహద్దులు: - **తూర్పు: విల్లా నం. 79, పడమర: రోడ్డు, ఉత్తరం: విల్లా నం. 85,, దక్షిణం: విల్లా నం. 83, మొత్తం బిల్ట్ అప్ ఏరియా 4530 చదరపు అడుగులు. సుమారు (GF+FF+SF).** | **ఆస్తి నం. 2 కొరకు**<br>రిజర్వ్ ధర రూ. 12,00,00,000/- (రూపాయలు పన్నెండు కోట్లు మాత్రమే)<br>బయానా రూ. 1,20,00,000/- (రూపాయలు ఒక కోటి ఇరవై లక్షలు మాత్రమే)<br>బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం రూ. 1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే) |
| **ఆస్తి నం. 3:-** 3. ఫ్లాట్ నెం. 1504, 1695 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ప్రాంతం, టవర్ నెం. 18, 15వ అంతస్తు/ 15వ అంతస్తులో, "ప్రజయ్ మెగాపోలిస్" అని పేరు పెట్టబడిన మరియు స్టైల్ చేయబడిన భవనం, సర్వే నెం. 78, హఫీజ్‌పేట్ గ్రామం, సెరిలింగంపల్లి మండలం, GHMC పరిధిలో ఉన్న రంగారెడ్డి జిల్లా, తెలంగాణలోని ఆస్తి యొక్క మొత్తం అదంతా. శ్రీ లక్ష్మీ నరసింహ ఏజెన్సీస్ యాజమాన్యంలో ఉంది, ప్రస్తుతం దీనిని మెస్సర్స్ SLN ప్రాజెక్ట్స్ అని పిలుస్తారు. సరిహద్దులు: - **తూర్పు: బహిరంగం, పడమర: కారిడార్ & బహిరంగం, ఉత్తరం: బహిరంగం, దక్షిణం: బహిరంగం, మొత్తం నిర్మాణ ప్రాంతం 1695 చదరపు అడుగులు సుమారు.** | **ఆస్తి నం. 3 కొరకు**<br>రిజర్వ్ ధర రూ.1,25,00,000/- (రూపాయలు ఒక కోటి ఇరవై ఐదు లక్షలు మాత్రమే)<br>బయానా రూ.12,50,000/- (రూపాయలు పన్నెండు లక్షల యాభై వేలు మాత్రమే)<br>బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం రూ. 1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే) |
| **ఆస్తి నం. 4 :-** 4. ఆ ఆస్తి భాగం మరియు పార్సిల్, ఫ్లాట్ నం. 104, మొదటి అంతస్తు/2వ స్థాయిలో 1695 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన టవర్ నం. 18, "ప్రజయ్ మెగాపోలిస్" అని పేరు పెట్టబడిన మరియు శైలిలో ఉన్న భవనం, సర్వే నం. 78, హఫీజ్‌పేట్ గ్రామం, సెరిలింగంపల్లి మండలం, GHMC సెరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా. శ్రీ లక్ష్మీ నరసింహ ఏజెన్సీస్ యాజమాన్యంలో ఉంది, ప్రస్తుతం మెస్సర్స్. SLN ప్రాజెక్ట్స్ అని పిలుస్తారు. కింద సరిహద్దు: - **తూర్పు: ఆకాశానికి తెరవండి, పడమర: కారిడార్ & ఆకాశానికి తెరవండి, ఉత్తరం: ఆకాశానికి తెరవండి, దక్షిణం: ఆకాశానికి తెరవండి, మొత్తం నిర్మాణ ప్రాంతం 1695 చదరపు అడుగులు. సుమారు.** | **ఆస్తి నం. 4 కొరకు**<br>రిజర్వ్ ధర రూ. 1,25,00,000/- (రూపాయలు ఒక కోటి ఇరవై ఐదు లక్షలు మాత్రమే)<br>బయానా రూ.12,50,000/- (రూపాయలు పన్నెండు లక్షల యాభై వేలు మాత్రమే)<br>బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం రూ. 1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే) |

**గమనిక: - SA నెం. 394/2025 కలిగిన సెక్యూరిటైజేషన్ దరఖాస్తు గౌరవనీయులైన DRT-II-హైదరాబాద్ ముందు SLN PROJECTS PVT LTD మొబిలేష్ M అనురాధ M వెంకటేశ్వర్లు SLN PROJECTS పేరుతో పెండింగ్‌లో ఉంది. V/S AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, ఈ తేదీ నాటికి ఏ కోర్టు లేదా ట్రిబ్యునల్ నుండి స్టే లేదు.**

ఆసక్తిగల పాల్గొనేవారు / బిడ్డర్లు అందరూ ఇ-వేలంలో పాల్గొనడానికి నిబంధనలు & షరతులతో సహా మరిన్ని వివరాల కోసం https://sarfaesi.auctiontiger.net & https://www.aubank.in/bank-auction వెబ్‌సైట్‌ను సందర్శించాలని అభ్యర్థించారు. అమ్మకపు ప్రక్రియకు సంబంధించిన వివరాలను మరియు శ్రీ రాకేష్ జైన్‌ను, కాంటాక్ట్ నంబర్ **9116181827** మరియు **rakesh.jain1@aubank.in** ఈ-మెయిల్ ద్వారా సంప్రదించాలని కూడా సూచించబడింది.

**ఇది కూడా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నియమం 8(6) కింద ఒక చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకపు నోటీసు, రుణగ్రహీత / తనఖాదారులకు చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకపు నోటీసు.**

**ఇ-వేలం అమ్మకం నిబంధనలు మరియు షరతులు:-**

1. సెక్యూర్డ్ ఆస్తి యొక్క E-వేలం అమ్మకం "ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే", "ఏది ఉందో అలాగే", "ఏది ఉందో అలాగే" మరియు "ఏది ఉందో" ఆధారంగా సెక్యూర్డ్ క్రెడిటర్ అంటే AUSFB తరపున జరుగుతుంది మరియు పేర్కొన్న ఆస్తిపై ఎటువంటి తెలిసిన భారం లేదు. 2. ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి, బిడ్ డాక్యుమెంట్, పాన్ కార్డ్ కాపీలు, కంపెనీ విషయంలో బోర్డు రిజల్యూషన్ మరియు ఫోటో ఐడి, చిరునామా రుజువును బయానాతో పాటు సమర్పించాలి, దీనిని MSME AUCTION POOL AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ఖాతా, కరెంట్ ఖాతా నం. 1921201121711599 AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ఐదవ మరియు ఆరవ అంతస్తు సన్నీ బిగ్ జంక్షన్ STC ఖస్రా నం. 64 నుండి 67, గ్రామ్ సుల్తానపురా న్యూ ఆతిష్ మార్కెట్ జైపూర్ 302020, IFSC కోడ్: AUBL0002011. ఆన్‌లైన్ బిడ్ సమర్పించిన తర్వాత, దానిని ఉపసంహరించుకోలేరు. ఇంకా బిడ్డర్ సమర్పించిన ఏదైనా EMD రద్దు చేయబడిన చెక్కు కాపీతో RTGS/NEFT యొక్క UTR/రిఫరెన్స్ నంబర్‌ను ఈ క్రింది ఇమెయిల్ IDలకు అంటే rakesh.jain1@aubank.in కు పంపాలి.
3. ఆసక్తిగల పాల్గొనేవారు / బిడ్డర్లు నిబంధనలు & షరతులతో సహా మరిన్ని వివరాల కోసం **https://sarfaesi.auctiontiger.net & https://www.aubank.in/bank-auction** వెబ్‌సైట్‌ను సందర్శించాలని అభ్యర్థించారు. ఈ-వేలం అమ్మకపు ప్రక్రియలో పాల్గొనడానికి మరియు శ్రీ రాకేష్ జైన్‌ను **9116181827** నంబర్ మరియు **rakesh.jain1@aubank.in** ఈ-మెయిల్ ద్వారా సంప్రదించమని కూడా సూచించబడింది.

**తేదీ: 11-నవంబర్-2025** ప్రదేశం: రంగారెడ్డి జిల్లా, తెలంగాణ **అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.**

వార్త

ప్రస్తుతమున్న అవకాశాన్ని వాడుకోలేని వారు,
ఎన్ని అవకాశాలిచ్చినా ఏమీ చేయలేరు.

-యూరిపిడెస్

# ఉగ్రవాదానికి ఊపిరి పోస్తున్నదెవరు?

దేశంలో అరాచకం ప్రబలిపోయింది. అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. అనుకోని సంఘటనలు మరీను. పెరిగిన శాస్త్రవిజ్ఞానం, సాంకేతికత దుష్టుల చేతుల్లో పడింది. వారే వీటిని ఎక్కువగా వినియోగించుకుంటున్నారు. దుర్వినియోగం చేస్తున్నారు. డిటోనేటరు ఉపయోగించి ఢిల్లీలో ముష్కరులు కొందరు కారులో ఆత్మాహుతి పేలుడుకు రూపకల్పన చేశారు. ఢిల్లీలో ఎర్రకోట వద్ద ఒక్కసారిగా పేలిన కారు వలన పెద్ద విధ్వంసానికే ఒడికట్టారు. టెర్రరిస్టుల ఘాతుకమేనని తెలిపోయింది. వారు మాత్రమే ఇలాంటి దురాగతాలకు పూనుకుంటారు. తాము శత్రువుగా భావించిన దేశ ప్రజల చెడును కోరుకుంటారు. ఒకపక్క దేశ నిఘా వర్గాలు టెర్రరిస్టుల కుట్రలను భగ్నంచేసి వారి వల్ల కలిగే ఆగడాలను అరికడ్తున్న వేళ ఢిల్లీ ప్రేలుడు దుర్ఘటనతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఎర్రకోట మెట్రోస్టేషన్ వద్ద సోమవారం సాయంత్రం కారులో విస్ఫోటం సంభవించగా 6 కార్లు, రెండు ఆటోలు పూర్తిగా ధ్వంసంకాగా 12మంది మృతిచెందారు. మరికొందరు ఢిల్లీ ఆసుపత్రులలో క్షతగాత్రులై చికిత్స పొందుతున్నారు. కొందరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ దుర్ఘటనతో దేశమంతటా 'రెడ్ అలర్ట్' ప్రకటించారు. ఈ కుట్రకు పాత్రధారులెవరో, సూత్రధారులెవరో కనుక్కునేందుకు వారి తదుపరి దుశ్చర్యల ఆటకట్టించేందుకు ఢిల్లీ యుపి, హర్యానా, జమ్మూకాశ్మీర్, పంజాబ్, హైదరాబాద్, విజయవాడలలో హై అలర్ట్ ప్రకటించారు. లాల్‌ఖిలా మెట్రో స్టేషన్ ట్రాఫిక్ సిగ్నల్ దగ్గరకు చేరుకున్న ఓ కారులో ఈ పేలుడు సంభవించింది. డాక్టర్ ఉమర్ మహ్మద్ అనే వ్యక్తి కారులో పేలుడు పదార్థాలుంచి ఆత్మాహుతి దాడికి సిద్ధమైనట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ పేలుడు ఘటనను దేశద్రోహం ఉపా చట్టం కింద కేసు నమోదుచేశారు. ఢిల్లీ ఘటనకు డాక్టర్ ఉమర్‌ను కీలక సూత్రధారిగా ఎంచి ఎన్ఐఏ అరెస్టు చేసింది. పేలుడు కోసం అమ్మోనియం నైట్రేట్ ఫ్యూయల్ ఆయిల్‌ను ఉపయోగించినట్లు తేలింది. ఈ రసాయనిక ద్రావణం అత్యంత ప్రమాదకరమైనది. గతంలో లెబనాన్‌లో జరిగిన అతిపెద్ద పేలుడుకు ఓడలో ఉన్న అమ్మోనియం నైట్రేటే కారణం. పేలుడు తర్వాత హానికర విష పదార్థాలను విడుదల చేస్తుంది. ప్రాణాపాయకరమే. బీరుట్ నగరానికి ఆర్థికనష్టం కలిగించిన అతిపెద్ద దుస్సంఘటన అది. దాదాపు 200 మంది చనిపోయారు. వేలాది మంది క్షతగాత్రులయ్యారు. ఆనాటి దుర్ఘటన తాలూకు పథకాన్ని అర్థం చేసుకుని అదే తరహాలో ఢిల్లీ కారుబాంబ్ బ్లాస్టకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. విధ్వంసకారుల ఆలోచనలు అంతకన్నా మంచి దారిలో ఉండే అవకాశం లేదు. కాగా ప్రజల్లో అప్రమత్తత తీసుకురావడం ద్వారా అధిక ప్రాణ, మాన, ఆస్తినష్టాలు లేకుండా చూసుకోగలం. కశ్మీర్‌లోని పహల్గాం సంఘటనలో నేరుగా యాత్రికులపై కాల్పులు జరిపిన దురాగతం తర్వాత ఉగ్రవాదులు ఉన్మాదం ఎలా ఉంటుందో తెలియ చేసే ఘటనగా ఈ ప్రేలుడు భావించవచ్చు. ఆత్మాహుతి దాడిగా దర్యాప్తు బృందాలు చెబుతున్నా ఉగ్రవాదానికి పరాకాష్టగా కారు పార్కింగ్‌లో రిమోట్‌తో పేల్చిఉంటారని కూడా అనుమానిస్తున్నారు. దేశంలోని ప్రధాన నగరాలన్నీ ప్రస్తుత దర్యాప్తు బృందాల నిఘా పరిశీలనలో ఉన్నారు. హైదరాబాద్‌లో కూడా ఉగ్రవాదుల మూలాలు లేదా వారి కన్నుసన్నల్లో పనిచేసే స్లీపర్ సెల్స్ ఉంటాయని గత అనుభవాలు చెబుతున్నందున హైదరాబాద్‌లో అనుమానితుల ఇండ్లల్లో పరిసర ప్రాంతాల్లో తనిఖీలు జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల్లో జల్లెడపడ్తున్నారు. భూటాన్ వెళ్లిన ప్రధాని నరేంద్రమోడీ ఢిల్లీ ఉగ్రకుట్ర మూలాలు కనిపెట్టామని బాధాతప్త హృదయంతో చెప్పారు. ఢిల్లీకి సమీపంలోని ఫరీదాబాద్‌లో 9 మంది ఉగ్రవాదుల్ని 2900 కిలోల బాంబు తయారీ పదార్థాలను పట్టుకున్నరోజునే ఇలాంటి దుస్సంఘటన జరగడంతో 'ఉగ్ర'కుట్ర తాలూకు సమాచారాన్ని దర్యాప్తు సంస్థలు విశ్లేషిస్తున్నాయి. ఈ భారీ కుట్రకు కారకులై ఉంటారన్న అనుమానితులైన వారిని 3 రాష్ట్రాల్లో 8 మంది ఉగ్రవాదుల్ని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తే మరో విధమైన కుట్రలు కూడా బయటపడ్డాయి. ఉగ్ర లింకులున్నవారంతా డాక్టర్లే కావడం విచారకరం. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ అహ్మద్ సయ్యద్ మొహియుద్దీన్ ఇంట్లోనే 'రెసిన్' అనే విషపదార్థాన్ని తయారు చేస్తున్నక్రమంలో పట్టుకున్నారు. మంచినీటి ట్యాంకుల్లో ప్రసాదాల్లో ఈ విషపదార్థాన్ని కలిపి భారీ సంఖ్యలో మనుషుల్ని చంపే పన్నాగంగా పోలీసులకు ప్రాథమిక సమాచారం లభించింది. తాజా పరిస్థితులను బట్టి ఉన్న విద్యావంతుల్లో కొందరు ఉగ్రవాదానికి ప్రోత్సాహకాలుగా బయటికొస్తున్నారు. ఈవిషయం తలుచుకోవడానికి విస్మయం కలిగిస్తోంది. ఒక చోట అత్యంత భారీ మొత్తంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నప్పటికీ మరో చోట జరుగకూడదని ఘోరం జరిగిపోయింది. ఇలా ఉగ్రవాదంవైపు ఉన్నత విద్యావంతుల్ని మరలించడమే కాదు. వారే క్రియాశీలకంగా ఉండేట్లు భారత్‌పట్ల శత్రుత్వాన్ని నూరిపోయడంలో ఉగ్రవాద సంస్థలు ఎంతకైనా తెగిస్తాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇలా భారత్‌లో దొరికిన ఉగ్రవాదులు విద్యాసంస్థలకు ధాతృత్వ సంస్థలనుంచి నిధుల కోసం కృషి చేయడం కొత్త కోణంగా ఆవిష్కృతమైంది. వీరికి పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థలతో ఎలాంటి సంబంధాలు ఉన్నాయో దర్యాప్తు సంస్థలు తేల్చిచెప్పాలి. ఇరు దాయాది దేశాల మధ్య పోరు తప్పించుకోలేక పాలకులే పరోక్షంగా చిచ్చుపెట్టడం క్షమించరానిది.

నలుగురు రావడం ఆరంభం,
నలుగురు సఖ్యతగా కలవడం
అభివృద్ధి, నలుగురు కలిసి
పనిచేయడం విజయం.

జి. ఇలియట్

నైతిక విలువలు విడిచిపెట్టి
పూజచేసినా, జపం చేసినా,
ధ్యానం చేసినా, అది భక్తి కాదు
రాక్షసభక్తి. కనుకనే
రావణాదులు నాశనమయ్యారు.

బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### ఢిల్లీలో పేలుళ్లు అమానుషం

దేశ రాజధాని ఢిల్లీ పేలుళ్లతో దద్దరిల్లింది. ఎర్రకోట సమీపంలో పార్క్ చేసిన రెండుకార్లలో వరుస పేలుళ్లు సంభవించాయి. ఈ ఘటనలో 9మంది మృతి చెందారు అనేక మంది గాయపడ్డారు పేలుడు ధాటికి పలువురి శరీరాలు ఛిద్రమయ్యాయి. దీంతో ఆప్రాంతంలో భీతావహ దృశ్యాలు అక్కడివారిని కలిచివేశాయి. మరోపక్క మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశముందని పోలీసు ఉన్నతాధికారులు అంటున్నారు. ఢిల్లీ సహ మెట్రో నగరాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. ఉగ్రవాదులు మరో మారు పంజా విసిరారు. మరోమారు ఇలాంటి ఘటనలుజరగకుండా జాగ్రత్త తీసుకోవాలి. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి దాడి ఘటనకు ప్రణాళిక వేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### ప్రత్యేక కార్యాచరణ ప్రకటించాలి

పాఠశాలలో ఉన్న సంవత్సరానికి 220 పని దినాలలో ఒక్క రోజు కూడా పిల్లలకోసం లేదు. చాచా నెహ్రూ పుట్టిన రోజైననవంబర్ 14న బాలలదినోత్సవంగా జరుపుకుంటాం. కానీ ఆ రోజుకూడా పాఠాలు రోజూ లాగే చెప్పుకుంటూ ఉంటాం. కనీసం సంవత్సరంలో ఒక్క రోజు కూడా ఆటలు, పాటలు కోసం వినియోగించము. పిల్లలు ఉన్న పాఠశాలలో రకరకాల దినోత్సవాలపేరుతో పిల్లలు, పాఠశాల సమయం వృధాచేస్తాం. పిల్లలకు సృజనాత్మక అంశాలతో కూడిన ఎజెండా విడుదల చేయాలి. అంతేకాకుండా ప్రతీ సంవత్సరం పిల్లల పండుగ కడు రమ్యంగా జరిగేటట్లు చూడాలి. దీనికోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాలి. పిల్లలు పండుగ నాడు పిల్లలు నచ్చే మెచ్చే అంశాలనే అమలు పరచాలి.

- రాళ్లబండి సంగం నాయుడు, విజయనగరం

### మారుతున్న విలువలు

ఇటీవలికాలంలో పట్టణ ప్రాంతాల్లో 'లివింగ్ రిలేషన్‌షిప్' అనే ధోరణి వేగంగా విస్తరిస్తోంది. వివాహం చేసుకోకుండానే ప్రేమజంట కలిసి జీవించడం అనే ఈ విధానం పాశ్చాత్య ప్రభావంతో మన సమాజంలో స్థిరపడుతోంది. కొందరు దీన్నిస్వేచ్ఛా జీవనానికి ప్రతీకగాచూస్తే, మరికొందరుసాంప్రదాయ విలువలకువ్యతిరేకంగా భావిస్తున్నారు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### ప్రజలతో ఉన్నవారికే నాయకత్వ పగ్గాలు

న్యూయార్క్ నగరానికి పిన్నవయస్కుడైన జోహ్రాన్ మందానీ ఎన్నిక కావడం చాలా కోణాల్లో శుభ సంకేతం. అంతే కాదు ఒక కొత్త చరిత్ర. వందేళ్ల తర్వాత అతి తక్కువ వయసులో ఎన్నికైన 34ఏళ్ల ఆయువకుడు ట్రంప్ విధానాలకు వ్యతిరేకం. దక్షిణాసియా మూలాలు, ఇంకా చెప్పాలంటే భారత మూలాలు కలిగి ఆ నగరంలో అత్యున్నత పదవికి ఎన్నికైన మొదటి వ్యక్తి. అక్కడి వాళ్లు ద్వేషించక పోయినా, అంతగా ఇష్టపడని మతానికి చెందినవ్యక్తి. సంపన్నులు, పెట్టుబడి దారులు శాసించే రాజకీయ రంగంలో నిలదొక్కుకున్న సాధారణ పౌరుడు. ఇన్ని విశేషాలతో గెలవడమేకాదు ఆయన ఎన్నికైతే ఫెడరల్ నిధుల్ని న్యూయార్క్ అందనివ్వనని ప్రస్తుత అధ్యక్షుడు, ప్రత్యర్థి పార్టీ పెద్ద, ట్రంప్ నేరుగా భయపెట్టినా ప్రజామోదం పొందిన నాయకుడు. ఆయన గెలుపుతో అమెరికా పౌరసమాజం ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పదనాన్ని మరోమారు చాటింది.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### మితిమీరిపోతున్న వ్యక్తిగత దూషణలు

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ముఖ్యమైన మూడు పార్టీలు అనగా రూలింగ్ కాంగ్రెసు, బి.జె.పి, బి.ఆర్.ఎస్. తీవ్రంగా తమ పార్టీ నిలబెట్టిన అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించారు. గెలుపు తమదే అని ధీమాగా ప్రకటనలు చేసారు. తమస్తోమత కొలది ఓటర్లకు డబ్బు పంచారని కూడా వార్తలొచ్చాయి. ఈదేశంలో ఓటర్లను కొనకపోతే గెలుపు అసంభవమని అందరికి తెలిసిందే. ముఖ్యంగా ప్రజలను కలవరపరుస్తున్నదీ, అర్థంకానిది మరొకటున్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారేమంటారంటే బిజెపి కిషన్‌రెడ్డి బిఆర్ఎస్ కెటిఆర్ బ్యాడ్ బ్రదర్స్ అని అంటే కెసిఆర్ గారు రేవంత్ రెడ్డిలు బ్యాడ్ బ్రదర్స్ అని కిషన్ రెడ్డి గారంటారు. ఇకపోతే హరీష్ రావు గారి ఉవాచ ఏమంటే రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డి గారిది ఫెవికాల్ బంధమట.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### పరిశ్రమలతో విద్యాసంస్థల అనుసంధానం

ప్రస్తుతం ఉన్న డిగ్రీ, పీజీ సిలబస్‌లో కాలానికి అనుగుణమైన మార్పులు అత్యవసరమయ్యాయి. ఉద్యోగ మార్కెట్ పెద్దఎత్తున మారిపోయింది. పరిశ్రమలు నైపుణ్యాలు, ప్రాక్టికల్ పరిజ్ఞానం, సమస్య పరిష్కార సామర్థ్యాన్ని కోరుతున్నాయి. విద్యార్థి పుస్తక జ్ఞానంతోబయటకువస్తున్నాడు. ప్రభుత్వం ముందుగా పరిశ్రమ-విద్యా సంస్థల అనుసంధాన విధానాన్ని బలోపేతం చేయాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# రైల్వే సంస్కరణల ముసుగులో వ్యాపార ధోరణి!

**రిజర్వేషన్ పొందలేక రైలుబోగీలలో కిటకిటలాడే జనాలు, టికెట్ రేట్ల భారంతో వెనక్కు వెళ్లే విద్యార్థులు, స్టేషన్‌లో తాగునీరు లేదా టాయిలెట్ లేని పరిస్థితుల్లో ప్రయాణించే గ్రామీణ ప్రజలు ఇవన్నీ కేంద్రప్రభుత్వం గర్వంగా చెప్పుకునే 'అమృత్ కాలం'కి విరుద్ధమైన దృశ్యాలు. అంతిమంగా చెప్పాలంటే, రైల్వే సంస్కరణలు అవసరమే, కానీ అవి సేవాధోరణిని నశింపచేయకుండా ఉండాలి. స్లీపర్ కోచ్‌లు తగ్గించడం, ధరలు పెంచడం, ప్రైవేటీకరణ పెరగడం ఇవన్నీ ప్రజా సేవకుబదులు లాభదాయక వ్యాపారం వైపు తీసుకెళ్తున్న సూచనలు. ప్రజల విశ్వాసం కోల్పోతే రైల్వే గాడి తిరగదు. రైల్వేలు భారత ప్రజాస్వామ్యపు ఇనుపనాడి. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు నిజంగా అభివృద్ధి దిశగా నడుస్తున్నాయా లేక ప్రజల సేవా దిశ నుండి తప్పిపోయాయా అనే ప్రశ్నకు సమాధానం ఇప్పుడు ప్రజల అనుభవంలోనే దాగి ఉంది. రైల్వే చక్రం గిరికీడుతూ ఉండాలంటే, దాని దిశ ప్రజల వైపు ఉండాలి, లాభాల వైపు కాదు.**

అప్పన్న గొనప

భారత రైల్వేలు దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రాణాధారంగా శతాబ్దాలుగా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న సంస్థ. ప్రతి రోజు సుమారు 2.3 కోట్ల మంది రైలు ద్వారా ప్రయాణం చేస్తారు. 1853లో ప్రారంభమైన ఈ వ్యవస్థ దేశ ఐక్యత, చౌకైన ప్రయాణం, గ్రామీణ ప్రగతి, కార్మిక జీవనాధారం వంటి అనేక రంగాలకు మూలస్థంభంగా నిలిచింది. కానీ గత పదేళ్లుగా కేంద్రంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం తీసుకున్న 'సంస్కరణలు' రైల్వే వ్యవస్థను వాణిజ్యపరమైన దిశలో మలుస్తూ, సామాన్య ప్రజల సేవల నుండి దూరం చేస్తున్నాయన్న అభిప్రాయం పెరుగుతోంది. 'సంస్కరణ' అనే పదం ఆచరణలో సాంకేతికత, సమర్థత, పారదర్శకతను సూచించాలి. కానీ భారత రైల్వేల్లో ఆ పదం ప్రస్తుతం 'ప్రైవేటీకరణ'కు సమానార్థకమైపోయింది. ప్రభుత్వ పబ్లిక్ సెక్టార్ ఆత్మను దెబ్బతీస్తూ, రైల్వే వ్యవస్థను కార్పొరేట్ దిశగా నడిపించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు నిర్ణయాలు చూపుతున్నాయి. టికెట్ ధరల పెరుగుదల, సాధారణ స్లీపర్ కోచ్‌ల సంఖ్య తగ్గించడం, రిజర్వేషన్ సౌకర్యాల కఠినతరం, ప్రైవేట్ భాగస్వామ్యాల విస్తరణ ఇవన్నీ సాధారణ ప్రజలకు ప్రతికూలంగా మారాయి. గత 10ఏళ్ల గణాంకాలను పరిశీలిస్తే, 2014లో దేశవ్యాప్తంగా ప్యాసింజర్ ట్రైన్‌లలో స్లీపర్ కోచ్‌ల సంఖ్య సుమారు 47,000 ఉండగా, 2024నాటికి అది 38,000కు తగ్గింది. అదే సమయంలో ఎయిర్‌కండిషన్ (ఎసి) కోచ్‌ల సంఖ్య 19,000 నుండి 32,000కు పెరిగింది. అంటే సామాన్యుడు ఉపయోగించే స్లీపర్ సీట్లు 20శాతం తగ్గి, ధనవంతులకు అనువైన ఎసి సీట్లు 68 శాతం పెరిగాయి. వందే భారత్, తేజస్, బుల్లెట్ ట్రైన్ వంటి లగ్జరీ ప్రాజెక్టులపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించడం ఈ మార్పుకు కారణమైంది. ఇది 'సబ్కా సాత్ సబ్కా వికాస్' అనే నినాదానికి విరుద్ధంగా ఉంది. రైల్వే బడ్జెట్ 2017లో సాధారణ బడ్జెట్‌లో విలీనం చేయడం కూడా పారదర్శకతను దెబ్బతీసింది. అప్పటి నుండి రైల్వే ఆదాయం, ఖర్చులు, సామాజిక సేవా రాయితీలపై స్వతంత్ర చర్చలు జరగడం తగ్గిపోయాయి. కంప్ట్రోలర్ ఆడిటర్ అండ్ జనరల్ (కాగ్) నివేదిక ప్రకారం, ప్యాసింజర్ సేవల నుండి వచ్చేఆదాయం మొత్తం రైల్వేరాబడిలో 2014లో 43శాతం ఉండగా, 2023లో అది 29శాతానికి పడిపోయింది. ఫ్రైట్ (సరకు రవాణా) ఆదాయం 63శాతానికి పెరిగింది. అంటే రైల్వేలు ప్రజా రవాణా కంటే వాణిజ్య రవాణాపైనే దృష్టి పెట్టాయి. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'స్టేషన్ రీ డెవలప్‌మెంట్' 'రైల్‌పీఎస్‌యూ మోనిటైజేషన్', ప్రైవేట్ ట్రైన్ ఆపరేటర్ స్కీమ్' వంటి సంస్కరణలు ప్రజా సేవల కంటే ఆదాయ వనరుల పెంపుపై ఎక్కువగా కేంద్రీకృతమై ఉన్నాయి. సుమారు 150 ట్రైన్‌రూట్లు ప్రైవేట్ ఆపరేటర్లకు ఇవ్వాలన్న ప్రణాళిక ఉండగా, వాటి టికెట్ ధరలు ప్రస్తుత సాధారణ రేట్లకంటే 25-35 శాతం ఎక్కువగా ఉండేఅవకాశం ఉంది. ఇక స్లీపర్ కోచ్‌ల తగ్గింపు వల్ల గ్రామీణ మధ్య తరగతి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఐఆర్‌సిటిసి డేటా ప్రకారం, 2023-24 సంవత్సరంలో రిజర్వేషన్ వేటింగ్ లిస్ట్‌లో ఉన్న ప్రయాణికుల సంఖ్య 4.2 కోట్లకు చేరింది. ఈసంఖ్య 2015లో 2.8కోట్లుగా ఉండేది. అంటే సీట్లు తగ్గి, డిమాండ్ పెరిగిపోయింది. పేద ప్రజలు



తక్కువ ధరలో ప్రయాణించే అవకాశం కోల్పోతున్నారు. డైనమిక్ ప్రైసింగ్ విధానం(విమాన టికెట్‌ల తరహా చార్జీలు) కూడా సాధారణ ప్రజల భారం పెంచుతోంది. ఒకే రైలులో ఒకే కోచ్‌కి భిన్నమైన ధరలు వసూలు చేయడం వల్ల పేద ప్రయాణికులు వెనక్కు తగ్గుతున్నారు. సీనియర్ సిటిజన్, విద్యార్థులు, రోగులు వంటి వర్గాలకు ఇచ్చే కన్సెషన్‌లు కూడా 2020తర్వాత నిలిపివేయబడ్డాయి. గణాంకాల ప్రకారం, 2019లో 11.5 కోట్లమంది కన్సెషన్ పొందగా, 2023లో అది2.3కోట్లకు పడిపోయింది. మరోవైపు, ఉద్యోగ నియామకాల తగ్గింపు కూడా గమనార్హం. 2015లో రైల్వేలో 15.3 లక్షల మంది పనిచేస్తుండగా, 2024లో అది 12.5 లక్షలకు తగ్గింది. సుమారు 3లక్షల ఉద్యోగాలు 'నాన్‌క్రిటికల్' పేరుతో రద్దుఅయ్యాయి. స్థానంలో అవుట్‌సోర్సింగ్ పెరిగింది. ఈ చర్యలు భద్రతా ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. 2023లో రైల్వే ప్రమాదాలసంఖ్య 275 కాగా, 2014లో అది160 మాత్రమే. అంటే భద్రతా అంశాలు సాంకేతిక సంస్కరణల వెనుక మరిచిపోతున్నాయి. ఇక కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్న 'వందే భారత్' ప్రాజెక్టులు దేశవ్యాప్తంగా 100రైళ్లు నడుస్తు న్నాయి. కానీ వీటిలో ప్రయాణించే వారిలో 90శాతం మంది మధ్యతరగతికి పై బడినవారు. సాధారణ స్లీపర్ ప్రయాణి కులు వీటికి దూరంగా ఉన్నారు. ఆ రైళ్ల టికెట్ ధరలు సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లకంటే సగటున 60శాతం ఎక్కువగా ఉన్నాయి. ఒక విశ్లేషణ ప్రకారం, సికింద్రాబాద్ నుండి విశాఖపట్నం వందే భారత్ సీటు ధర రూ.1640 ఉండగా, అదే మార్గంలోని సాధారణ రైలు స్లీపర్ టికెట్ రూ.460 మాత్రమే. ఈ వ్యత్యాసం కేంద్ర ప్రభుత్వ రైల్వే విధానదిశను స్పష్టంగా తెలియజేస్తుంది. ప్రభుత్వం 'సంస్కరణలు' పేరుతో తీసుకుంటున్న నిర్ణయాల వల్ల సామాన్యుడు రైలు ప్రయాణం నుండి క్రమంగా దూరమవుతున్నాడు. నేషనల్ సాంపిల్ సర్వే (ఎన్ఎస్ఎస్) 2023 గణాంకాల ప్రకారం, గ్రామీణ ప్రాంతాల 62శాతం ప్రజలు రైల్వేబదులు బస్సులు లేదా ఇతర వాహనాలను ఎంచుకుంటున్నారు. 2014లో ఆ సంఖ్య 41 శాతం మాత్రమే. కారణాలు -టికెట్ ధరలు, సీట్లులభించకపోవడం, ఆన్‌లైన్ సాంకేతిక అడ్డంకులు, సౌకర్యాల లేమి. భద్రత పరంగాకూడా పరిస్థితి ఆందోళనకరం. సిగ్నల్ మానిటరింగ్, పాయింట్ మెషిన్ మెయింటెనెన్స్ వంటి విభాగాల్లో సిబ్బంది తగ్గిపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయి. అయినప్పటికీ, ప్రైవేట్ కంపెనీ లకు మెయింటెనెన్స్ కాంట్రాక్టులు ఇవ్వడం భద్రతా ప్రమాణాలను మరింత ప్రమాదంలో పడేస్తోంది. ఇక స్టేషన్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుల పేరుతో ప్రధాన నగరాల్లోని రైల్వే భూములను వాణిజ్య అవసరాల కోసం కేటాయించడం జరుగుతోంది. న్యూఢిల్లీ, ముంబై, లక్నో వంటి నగరాల్లో రైల్వే భూముల విలువ రూ.2.3 లక్షల కోట్లుగా అంచనా వేయబడగా, వాటిలో పెద్దభాగం కార్పొరేట్ ఒప్పందాలకు కేటాయించబడింది. ఈ విధమైన సంస్కరణలు రైల్వేలను ప్రజా సేవారంగం నుండి 'రెవెన్యూ జనరేటింగ్ కార్పొరేట్ మోడల్"గా మార్చుతున్నాయి. ఇన్ని మార్పుల మధ్య సామాన్యుడు ఎదుర్కొంటున్న దైనందిన ఇబ్బందులు ప్రభుత్వ దృష్టికి రావడం లేదు. రిజర్వేషన్ పొందలేక రైలుబోగీలలో కిటకిటలాడే జనాలు, టికెట్ రేట్ల భారంతో వెనక్కు వెళ్లే విద్యార్థులు, స్టేషన్‌లో తాగునీరు లేదా టాయిలెట్ లేని పరిస్థితుల్లో ప్రయాణించే గ్రామీణ ప్రజలు ఇవన్నీ కేంద్రప్రభుత్వం గర్వంగా చెప్పుకునే 'అమృత్ కాలం'కి విరుద్ధమైన దృశ్యాలు. అంతిమంగా చెప్పాలంటే, రైల్వే సంస్కరణలు అవసరమే, కానీ అవి సేవాధోరణిని నశింపచేయకుండా ఉండాలి. స్లీపర్ కోచ్‌లు తగ్గించడం, ధరలు పెంచడం, ప్రైవేటీకరణ పెరగడం ఇవన్నీ ప్రజా సేవకుబదులు లాభదాయక వ్యాపారం వైపు తీసుకెళ్తున్న సూచనలు. ప్రజల విశ్వాసం కోల్పోతే రైల్వే గాడి తిరగదు. రైల్వేలు భారత ప్రజాస్వామ్యపు ఇనుప నాడి. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు నిజంగా అభివృద్ధి దిశగా నడుస్తున్నాయా లేక ప్రజల సేవా దిశ నుండి తప్పిపోయాయా అనే ప్రశ్నకు సమాధానం ఇప్పుడు ప్రజల అనుభవంలోనే దాగి ఉంది. రైల్వే చక్రం గిరికీడుతూ ఉండాలంటే, దాని దిశ ప్రజల వైపు ఉండాలి, లాభాల వైపు కాదు. •

# వీధి కుక్కల నియంత్రణలో నెదర్లాండ్స్ ఆదర్శం

బసవరాజు నరేవీదర్ రావు

ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదికల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 20 కోట్ల వీధి కుక్కలున్నట్టు తెలుస్తున్నది. వీటివల్ల సంక్రమించే ప్రమాదకరమైన రేబీస్ వ్యాధి ప్రతియేటా వేలాది మందిని బలికొంటున్నది. అందువల్ల వీధి కుక్కల నియంత్రణ పలుదేశాలకొక ప్రధాన సమస్యగా పరిణమించింది. ప్రపంచంలోని దేశాలన్నీ పౌరులమీద వీధికుక్కల దాడులతో తల్లడిల్లుతన్నా , ఒక్క దేశంలో మాత్రం వీధుల్లో వీధికుక్కలు కనిపించవు. అందువల్ల కుక్కకాటు బాధితులు ఆ దేశంలో మచ్చుకయినా కనిపించరు. దీనివల్ల వీధికుక్కల సంపూర్ణ నియంత్రణలో విజయం సాధించిన తొలిదేశంగా గుర్తించబడిందా దేశం. ఆ దేశమే యూరప్‌లోని నెదర్లాండ్. అయితే ఈవిజయం ఆ దేశంలో ఒక్క రోజులో రాలేదు. దశాబ్దాలుగా ఆదేశ ప్రభుత్వాల కృషి ఈ విజయం వెనుక దాగివుంది. అంతేకాదు ఆదేశ జంతు ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ కృషికి అండగా నిలిచారు. వాస్తవంగా 18, 19 శతాబ్దాల్లో నెదర్లాండ్ సంపన్న కుటుంబాల్లో పెంపుడు కుక్కలని హోదాకు చిహ్నంగా భావించేవారు. అందువల్ల ప్రతి సంపన్న కుటుంబం కొన్ని కుక్కలని పెంచుకొనేది. అయితే 19వ శతాబ్దంలో ఆ దేశంలో కుక్కల్లో రేబీస్ వ్యాధి ప్రబలింది. దీనితో భయపడ్డ కుక్కల యజమానులు అన్నేళ్ళుగా తాము అల్లారు ముద్దుగా పెంచుకొన్న పెంపుడు కుక్కలని వీధుల్లోకి తరిమారు.. ఈ కుక్కల్లో చనిపోయేవి చనిపోగా బ్రతికిన కుక్కలు తమ సంతతని వీధికుక్కలుగా విపరీతంగా పెంచుకొన్నాయి. ఒక ఆడకుక్క ఏడాదికి పది పిల్లలని సృష్టిస్తూ అయిదు సంవత్సరాల్లో తనకుటుంబాన్నిఅయిదువేలకు పెంచుతుంది. అందువల్ల సరైన ఒక విధానం, దానితోపాటే నిరంతర కృషి వుండాలని నెదర్లాండ్ ప్రభుత్వం భావించింది. దానికనుగుణంగా కార్యాచరణ కొనసాగింది. వివిధ వర్గాలనుండి సూచనలు సేకరించిన ప్రభుత్వం చివరగాఈ సిఎన్‌విఆర్ పద్ధతిని తన విధానంగా మార్చుకొంది. వివరంగా చెప్పాలంటే, మొట్టమొదట వీధి కుక్కలని పట్టుకొని సంరక్షణ గృహాలకు తరలిస్తారు, రెండవ దశలో శస్త్ర చికిత్స ద్వారా వాటికి కుటుంబ నియంత్రణ చేస్తారు. మూడవ దశలో వాటికి వ్యాధులు సోకకుండా టీకాలు ఇస్తారు. ఆ తరువాత వాటిని ఎక్కడినుండి తెచ్చారో అక్కడే వదిలి పెడతారు. ఈ విధానం పాటించడంతో నెదర్లాండ్‌లో వీధికుక్కల నియంత్రణ సంపూర్ణ విజయవంతమైంది. నెదర్లాండ్ విధానాన్ని పరిశీలించిన వివిధ దేశాలు తమ దేశాల్లో కూడా ఈ విధానాన్ని అనుసరించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇక మన దేశ విషయానికొస్తే మన దేశంలో 1.53కోట్ల వీధి కుక్కలున్నాయని, వీటివల్ల సంక్రమించే రేబీస్‌తో20వేలమంది మరణిస్తున్నారని తెలుస్తున్నది. ప్రత్యేకంగా మన రాష్ట్రమ్లో 5.5 లక్షల వీధికుక్కలున్నట్టు,, వీటవల్ల రేబిస్ సోకిపదుల సంఖ్యల్లో పౌరులు మరణిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. మనకేంద్ర ప్రభుత్వం ఈవిషయాన్ని తీవ్రంగా పరిగణిస్తూ వీధికుక్కల నియంత్రణకు తగు చర్యలని చేపట్టాల్సిన అవసరముంది. అంతేకాదు అవసరమనిపిస్తే అమాత్యులతో కూడిన ఒక అధికారుల బృందాన్ని నెదర్లాండ్ పంపించి, ఆ ప్రభుత్వం అనుసరించిన విధానాలను పరిశీలించి, వాటిని మన దేశంలో అమలు పరిచి వీధి కుక్కలను నియంత్రించాల్సిన అవసరముంది. •

# 'న్యూ మల్టీ పోలార్ వరల్డ్' ఇక అసాధ్యమేనా?

సుంకవల్లి సత్తిరాజు

భారత్ పై అమెరికా వత్తిళ్లు పని చేస్తున్నాయా? అంటే కొన్నిసార్లు అవునని, మరికొన్ని సార్లు కాదనే సమాధానం మనకు లభిస్తుంది. అమెరికా భారత్‌పై ఇప్పటికే వాణిజ్య సుంకాలు పెంచి, వీసా నిబంధనలు కఠినతరం చేసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌పై విదేశాల్లోనే కాకుండా స్వదేశంలో కూడా తీవ్ర వ్యతిరేకత కనిపిస్తున్నది. ఇటీవల యు.ఎస్‌లోని రాష్ట్రాల గవర్నర్ల ఎన్నికల్లోను, ఆర్థిక రాజధాని న్యూయార్క్ మేయర్ ఎన్నికలోను రిపబ్లికన్ పార్టీ చిత్తుగా ఓడిపోవడమే ఇందుకు నిదర్శనం. అయినా ట్రంప్ ధోరణిలో మార్పు రావడం లేదు. అమెరికా అధ్యక్ష పదవికి పోటీచేయడానికి మరో పర్యాయం అవకాశం లేనందున తనకు ఇదే ఆఖరి అవకాశంగా భావించిన ట్రంప్ తన అహాన్నిబలంగా ప్రదర్శిస్తూ, నియంతలా వ్యవహరిస్తున్నాడు. ఇతర దేశాల వ్యవహారాల్లో తలదూర్చుతూ, యుద్ధ సమయాల్లో తనకు అనుకూలమైన దేశాలకు ఆర్థిక, ఆయుధ సహాయం చేస్తూ అమెరికా ఆర్థికంగా నష్టపోతున్న మాట వాస్తవం. రష్యా, ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధానికి అప్పటి జోబైడెన్ నాయకత్వంలోని అమెరికా ప్రభుత్వమే కారణం. రష్యా సమగ్రతను, సార్వభౌమత్వాన్ని దెబ్బతీయడానికి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీని రెచ్చగొట్టి, భారీగా ఆయుధాలను సరఫరా చేసి, ఆర్థిక సహాయం చేసి రోజుల్లో ముగుస్తుందనుకున్న యుద్ధాన్ని సుదీర్ఘ కాలం కొనసాగేలా చేసిన అమెరికా ప్రస్తుతం శాంతి ప్రవచనాలు వల్లించడం దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా బహు విచిత్రంగా ఉంది. రష్యా ఉక్రెయిన్ దేశాలు ఈ యుద్ధంలో అపారమైన ప్రాణనష్టం చవిచూస్తున్నాయి. వేలాది మంది పౌరులు, సైనికులు మరణించినట్టు కొన్ని నివేదికలు సూచిస్తున్నా లక్షలాది మంది పౌరులు, సైన్యం ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధంలో ప్రాణాలు కోల్పోయినట్టు వార్తలు వెలువడుతున్నాయి. ఊహించిన దానికంటే భారీ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం సంభవించిన దాఖలాలు కనబడుతున్నాయి. ఈ పాపం అమెరికాదే. అమెరికా జోక్యం లేకపోతే ఈ యుద్ధం ఎప్పుడో ముగిసిపోయేది. ఉక్రెయిన్ నాటో కూటమిలో చేరాలనుకోవడం, అందుకు అమెరికా, నాటో దేశాలు వత్తాసు పలకడమే ఇంతటి విధ్వంసానికి కారణం. తన పొరుగునున్న ఉక్రెయిన్‌లోకి నాటోదేశాలు ప్రవేశిస్తే, అది రష్యా సమగ్రతకు, సార్వభౌమత్వానికి పెను ప్రమాదమన్న విషయం అమెరికా, ఉక్రెయిన్ దేశాలకు తెలియదా? ఇందుకు రష్యా అంగీకరించి మిన్నకుంటుందా? అందుకే రష్యా, ఉక్రెయిన్‌పై యుద్ధానికి దిగింది. అయితే రష్యా, ఉక్రెయిన్‌పై యుద్ధానికి దిగడం పిచ్చుకపై బ్రహ్మాస్త్రంలా రష్యాతోసహా పలు ప్రపంచదేశాలు మొదట్లో భావించాయి. అయితే అమెరికా, నాటో దేశాల సహాయంతోనే ఉక్రెయిన్ ఇంతకాలం బలమైన ఆయుధ సంపత్తి గల రష్యాను ధీటుగా ఎదుర్కొంటున్నది. ఈయుద్ధాన్ని ట్రంప్ మొదటి నుండి వ్యతిరేకిస్తున్న మాట వాస్తవం. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో కూడా ట్రంప్ తాను అధికారంలోకి వస్తే యుద్ధాన్ని క్షణాల్లో ఆపేస్తానని ప్రకటించారు. అయితే ట్రంప్ వాగ్దానం ఇప్పటికీ ఆచరణకు నోచు



కోలేదు. రష్యా, ఉక్రెయిన్ దేశాలు పట్టువిడుపులు లేకుండా యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయి. ఈ విషయంలో ఉభయ దేశాలు ట్రంప్ మాటను పెడచెవిన పెట్టి మారణహోమం కొనసాగిస్తున్నాయి. ఈ యుద్ధానికి ఆజ్యం పోసిన అమెరికా ఇప్పుడు భారత్‌ను నిందిస్తూ, భారత్‌పై వాణిజ్య సుంకాలను భారీగా పెంచుతూ, రష్యా నుండి చమురు కొనుగోలు చేయవద్దని హెచ్చరించడంలో హేతుబద్ధత లేదు. చైనా తర్వాత రష్యా చమురుకు భారత్ పెద్ద దిగుమతిదారుగా ఉంది. ప్రపంచంలో ఆర్థిక మాంద్యం ఏర్పడినా, రష్యా భారత్‌కు తక్కువ ధరకే చమురును ఎగుమతి చేస్తున్నది. రష్యాతో భారత్‌కు చిరకాల వాణిజ్య, దౌత్యపరమైన సన్నిహిత సంబంధాలున్నాయి. రష్యాతోగల వ్యూహాత్మక రక్షణ, సాంకేతిక ఒప్పందాలు భారత్‌కు ఎంతగానో సాయపడుతున్నాయి. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ ప్రదర్శించిన సైనిక, వైమానిక, సాంకేతిక వ్యూహాలకు పాక్ బెంబేలెత్తిపోయింది. పాక్‌కు అమెరికా సరఫరా చేసిన ఆయుధాలు కూడా ఎందుకూ కొరగాకుండా పోయాయి. పటిష్టమైన భారత్ రక్షణవ్యవస్థను చూసి అమెరికా కూడా ఉలిక్కిపడింది. ఈ నేపథ్యంలోనే భారత్ రష్యాల మధ్య స్నేహసంబంధాలను విచ్ఛిన్నం చేయడానికి అమెరికా కుట్రలు పన్నుతున్నది. ఈప్రయత్నాల్లో భాగమే భారత్‌పై సాగిస్తున్న ట్రేడ్‌వార్, వీసా ఆంక్షలు. కెనడా కూడా అమెరికా బాటలోనే పయనిస్తూ, భారతీయులకు స్టడీ పర్మిట్లను భారీగా తగ్గించింది. ఆస్ట్రేలియాలోకూడా భారతీయులకు వ్యతిరేకంగా ఇటీవల పెద్ద ర్యాలీ జరిగిన సంగతి విదితమే. అమెరికా వత్తిడికి తలొగ్గిమరికొన్ని దేశాలు భారత్ వ్యతిరేక వైఖరిని ప్రదర్శించాలని చూస్తున్నా, భారత్‌తో వాటికున్న వాణిజ్య అవసరాల రీత్యా వెనకడుగు వేస్తున్నాయి. అయితే అమెరికా మాత్రం మాటల్లో భారత్‌ను గొప్ప దేశం, మిత్ర దేశం అంటూ ప్రశంసిస్తూనే భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నది. ఆ ప్రయత్నంలో భాగమే రష్యాతో భారత్‌కు గల సంబంధాలను దెబ్బతీయడం. రష్యా వద్ద చమురు కొనుగోలు చేయవద్దనే అమెరికా ప్రయత్నం ఫలిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే పలు భారత్ ఆయిల్ కంపెనీలు రష్యా నుండి క్రూడాయిల్ దిగుమతులను తగ్గించుకుంటున్నాయి. ఈ ఏడాది చివరికల్లా రష్యా నుండి భారత్ కు ఆయిల్ దిగుమతులు భారీగా తగ్గే అవకాశముంది. ఈ సంఘటనతో పాకిస్థాన్‌ను ఎదిరించినట్టుగా అగ్రరాజ్యమైన అమెరికాను భారత్ ఎదురించే సాహసం చేయబోదన్న వాస్తవం నిరూపితమైనది. అమెరికాతో గల సహజమైన మైత్రి, వాణిజ్య సంబంధాల దృష్ట్యా భారత్ ఏరికోరి ఇబ్బందులు కొనితెచ్చుకోలేదు. ఈ కారణంగానే అమెరికా పట్ల భారత్ గట్టిగా వ్యవహరించడం లేదన్నది వాస్తవం. ఇక 10 దేశాల సభ్యులతో కూడిన 'బ్రిక్స్ కూటమి'కూడా అమెరికా డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీని తీసుకురాలేదనే వాదన కూడా నిజమే. చైనా తన దేశ కరెన్సీ యువాన్ విలువ పెంచుకోవాలని, అమెరికా డాలర్ విలువను తగ్గించాలని ప్రయత్నిస్తున్నా భారత్ చైనాతోకలిసి ఈ సాహసం చేయబోదనే చెప్పాలి. అమెరికా జిడిపి (30.6 ట్రిలియన్ డాలర్లు)భారత్ జిడిపి (4.19ట్రిలియన్ డాలర్లు)తో పోల్చి చూస్తే సుమారు ఏడు రెట్లు అధికం. ప్రపంచంలో నాల్గవ ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగినప్పటికీ2047వరకు అమెరికా ఆర్థిక వ్యవస్థను చేరుకోవడం భారత్‌కు అసాధ్యం. భారత్ కంటే అనేకవిషయాల్లో ముందంజలో ఉన్న అమెరికా ప్రస్తుతం పాక్‌తో అంటకాగుతూ భారత్‌ను ఇబ్బంది పెట్టాలని ప్రయత్నించడం హాస్యాస్పదం. ఉగ్రవాదానికి వ్యతిరేకంగాపని చేసే అమెరికా తన స్వప్రయోజనాల కోసం పాక్‌నుచేరదీయడం అత్యంత ప్రమాదకరం. ఇటీవల రష్యా, భారత్, చైనాలు అమెరికాకు ధీటుగా బలమైన ప్రత్యామ్నాయం కాగ లవన్న నమ్మకంఏర్పడినా, భారత్ చైనాలు ఒకరినొకరు విశ్వసించే పరిస్థితులు లేనందున ప్రపంచదేశాలు ఆశించే న్యూ మల్టీ పోలార్ వరల్డ్ ఒకమిథ్యగా మిగిలే అవకాశాలే అధికం. •

# 'ఉగ్ర'కార్యకలాపాలకు అడ్డాగా 'అల్‌ఫలా'



## ఢిల్లీ పేలుడుకు బాధ్యులుగా అనుమానిస్తున్న ముగ్గురు వైద్యులు ఆ వర్సిటీ వారే

### జైష్ ఏ మహామ్మద్ మహిళా విభాగం కమాండర్‌గా డాక్టర్ షహీన్ షహీద్

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ కారు బాంబు పేలుడు తరువాత హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్‌ఫలా యూనివర్శిటీ పేరు మీడియాలో పతాక శీర్షికలకు ఎక్కింది. కారు బాంబు పేలుడులో అనుమానితులుగా వున్న ముగ్గురు వైద్యులు (ఇ ందులో ఒకరు మహిళ వుంది) ఈ వర్శిటీలో వైద్యులుగా పనిచేస్తున్న వారు కావడం గమనార్హం. వీరిలో డాక్టర్ ముజమిల్ షకీల్, డాక్టర్ ఉమర్ మ హమ్మద్‌లు కాశ్మీర్‌కు చెందిన వారు కాగా మహిళా వైద్యురాలు షహీన్ షహీద్ యుపిలోని లక్నోకు చెందినదిగా పోలీసులు గుర్తించారు. ఈ యూని వర్శిటీలో పనిచేస్తున్న డాక్టర్ ముజమిల్ షకీల్ సమీపంలోని దౌజా గ్రామంలో రెండు గదులను అద్దెకు తీసుకుని అందులో ఐఈడీ బాంబుల తయా రీకి వాడే అమ్మోనియం నైట్రేట్ పేలుడు పదార్థం 2950 కిలోలను నిలువ వుంచడం సంచలనం రేపింది. ఈ పేలుడు పదార్థంతో పాటు కొన్ని టై మర్లను, ఇంకొన్ని వస్తువులను ఢిల్లీ, హరియాణా పోలీసులు సోమవారం పట్టుకోవడం తెలిసిందే. ఇతనికి కాశ్మీర్‌కే చెందిన సహచర వైద్యుడు ఉమర్ మహమ్మద్ సహకరిస్తున్నట్లు తేలింది. వీరిద్దరికి తోడుగా మహిళా వైద్యురాలు షహీన్ షహీద్ కూడా సహకరిస్తోందని పోలీసులు తేల్చారు. పాక్ కేం ద్రంగా పనిచేస్తున్న నిషిద్ధ ఉగ్రవాద సంస్థ జైష్ ఏ మహమ్మద్ మహిళా విభాగానికి షహీన్ షహీద్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు గుర్తి ంచారు. ఆపరేషన్ సింధూర్ తరువాత జైష్ ఏ మహమ్మద్ భారత్‌లో తమ కార్యకలాపాల విస్తరణ కోసం మహిళలను రంగంలో దించుతున్నట్లు ప్ర కటించడం తెలిసిందే. ఇందులో ఆ సంస్థ అధినేత మసూద్ బంధువులు కూడా వున్నారని నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే భారత్‌లో ఉగ్ర కార్యకలాపాలకు తొలిసారిగా ఒక మహిళను ఆ సంస్థ కమాండర్‌గా నియమించిందని పోలీసులు భావిస్తున్నాయి. వైట్ కలర్ టెర్రర్ మాడ్యూల్‌లో వైద్యులతో పాటు వైద్య విద్యార్థులను, పారా మిలటరీ సిబ్బందిని ఉగ్రవాదులుగా తయారు చేయడం కోసం జైష్ ఏ మహమ్మద్ నిర్ణీ త కాల వ్యవధిని నిర్ణయించుకుని పనిచేస్తున్నట్లు పోలీసులకు ఆధారాలు లభించాయి. ఇందుకు జైష్ ఏ మహమ్మద్ ఫరీదాబాద్‌లోని అల్‌ఫలా వర్సి టీని అడ్డాగా మార్చుకుందని పోలీసులు ఆధారాలు సేకరించారు. ఈ క్రమంలోనే జమ్మూ కాశ్మీర్, ఢిల్లీ సహా దేశ వ్యాప్తంగా పేలుళ్లకు జైష్ ఏ మహ మ్మద్ కుట్రలు పన్నగా వాటిని భద్రతా బలగాలు నిర్వీర్యం చేశాయి. ఈ సందర్భంగానే తొలిసారిగా ఉగ్ర కుట్రలో వైద్యుల పాత్ర వెలుగు చూసింది. ఐఎస్ఐ ఉగ్ర వాదుల కుట్రలో ఇప్పటి వరకు వైద్యులు నేరుగా పాలుపంచుకున్న దాఖలాలు లేక పోవడం గమనా ర్హం. తాజాగా వెలుగు చూసిన కుట్రలో ఒక మహిళా వైద్యురాలితో పాటు ముగ్గురు వైద్యులు వుండడం, వీరంతా ఫరీదాబాద్‌లోని అల్‌ఫలా వర్శిటీలో ఉద్యోగులు కావడంతో పోలీసులు, ఎన్ఐఎ అధికారులు అక్కడికి చేరుకుని అనుమానిత అధికారులను, వైద్యులు, ఇతర సిబ్బందిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించ సాగారు.

**పేలుడు జరిగిన కారు ఢిల్లీలో ఎక్కడెక్కడ తిరిగిందంటే:** ఇదిలావుండగా ఢిల్లీలో సంభవించిన కారు బాంబు పేలుడుకు కారణమైన ఐ 20 కారు సోమవారం నాడు ఎక్కడెక్కడ తిరిగిందనే దానిపై పోలీసు లు మంగళవారం వివరాలు విడుదల చేశారు. ఉదయ ం ఎనిమిది గంటలకు ఢిల్లీ శివార్లలోని బదర్పూర్ టోల్ బూత్ నుంచి ఢిల్లీలోకి ఎంట్రీ ఇచ్చి ంది. మధ్యాహ్నం 3.19 గంటలకు ఎర్రకోట పార్కింగ్ ఏరియాలో వచ్చింది. సాయంత్రం 6.22 గంటలకు అక్కడి నుంచి బయటకు వచ్చింది. ఆ సమయంలో కారులో కాశ్మీర్‌లోని పుల్వామకు చెందిన వైద్యుడు ఉమర్ నబీ వున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సాయంత్రం 6.52 గంట లకు మెట్రో స్టేషన్ సమీపంలో గల సిగ్నల్ వద్ద నెమ్మదిగా కదులుతూ భారీ శబ్దంతో పేలి పోయింది. ఈ పేలుడులో కారులో వున్న వ్యక్తితో పాటు మొత్తం 12 మంది మరణించారు. మృతుల్లో కారులో వున్న వ్యక్తి ఉమర్ నబీగా భావిస్తున్నారు. ఇతన్ని గుర్తించేందుకు డిఎన్ఎ పరీక్ష నిర్వహించా రు. కాగా ఈ కారు నంబర్‌ను హెచ్‌ఆర్ 26సిఈ 7674గా గుర్తించారు. కారులో వున్న వ్యక్తి పేలుడు జరిగే వరకు అందులోనే వున్నట్లు పోలీసులు గుర్తించారు. కాగా ఈ కారు అనేక చేతులు మారిందని తేలింది. మొదట ఈ కారును హరియాణాలోని గురుగ్రాంకు చెందిన సల్మాన్ అనే వ్యక్తి 2025 మార్చిలో ఓఖ్లాలోని దేవేందర్ అనే వ్యక్తికి అమ్మాడు. దీని తరువాత అతను పంజాబ్‌లోని అంబాలకు చెందిన రషీద్ అనే వ్యక్తికి అమ్మగా అతను అమీర్‌కు అమ్మాడు. చివరగా కాశ్మీర్‌లోని పుల్వామకు చెందిన తారిక్ ఉమర్ చెంతకు ఈ కారుచేరింది. ఈ నేపథ్యంలో తారిక్, అమీర్, రషీద్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.



# 41రోజుల షట్‌డౌన్‌కు తెర

## నిధుల బిల్లును ఆమోదించిన సెనేట్

### యుఎస్‌లో ఇక యధావిధిగా కార్యకలాపాలు

**వాషింగ్టన్, నవంబరు 11:** అమెరికాలో 41 రోజులుగా కొనసాగుతున్న సుదీర్ఘ ప్రభుత్వ షట్‌డౌన్‌కు తెరపడనుంది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను, ఫెడరల్ ఏజెన్సీల కార్యకలాపాలను స్తంభింపజేసిన షట్‌డౌన్‌ను ముగించేందుకు ఉద్దేశించిన కీలక నిధుల బిల్లును అమెరికా సెనేట్ ఆమోదించింది. ఈ బిల్లు ఇప్పుడు ప్రతినిధుల సభ (హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్) ఆమోదం కోసం వెళ్లనుంది. అక్కడ కూడా ఆమోదం పొందిన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకంతో ఇది చట్టంగా మారుతుంది. ఈ చట్టంతో 2026 జనవరి వరకు ప్రభుత్వానికి అవసరమైన నిధులు అందుబాటులోకి వస్తాయి. దీంతో పాటు అనేక ప్రధాన ఏజెన్సీలకు పూర్తి స్థాయి వార్షిక బడ్జెట్‌లు కూడా కేటాయించడం జరుగుతుంది. షట్‌డౌన్ కారణంగా తాత్కాలికంగా విధులకు దూరమైన వేలాది మంది ఫెడరల్ ఉద్యోగులు తిరిగి విధుల్లో చేరడంతో పాటు వారికి రావలసిన జీతభత్యాలు కూడా అందనున్నాయి. తుది ఓటింగ్‌లో సెనేట్ 60 :40 ఓట్ల తేడాతో ఈ బిల్లును ఆమోదించింది. అంతకుముందు జరిగిన ఓటింగ్‌లో 8 మంది డెమొక్రాట్లు బిల్లుకు మద్దతు ఇవ్వడంతో ప్రతిష్టంభన వీడింది. ఈ రాజీ ఒప్పందంలో భాగంగా డెమొక్రాట్లు డిమాండ్ చేస్తున్న ఆరోగ్య సంరక్షణ పన్ను ప్రయోజనాల పొడిగింపుపై డిసెంబర్ మధ్యలోగా ప్రత్యేక ఓటింగ్ నిర్వహిస్తామని రిపబ్లికన్లు హామీ ఇచ్చారు. అయితే, ఈ హామీ పట్ల డెమొక్రాటిక్ పార్టీలో కొందరు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ అంశాన్ని నేరుగా ఈ బిల్లులోనే చేర్చాలని వారు పట్టుబట్టారు. "ట్రంప్ ఆరోగ్య సంరక్షణ సంక్షోభం గురించి అమెరికా ప్రజలు ఇప్పుడు మేల్కొన్నారు. ఈ సంక్షోభాన్ని వెంటనే పరిష్కరించాలని మేము డిమాండ్ చేసినా, రిపబ్లికన్లు అంగుళం కూడా కదలలేదు. అందుకే అమెరికా ఆరోగ్య సంక్షోభాన్ని పరిష్కరించడంలో విఫలమైన ఈ రిపబ్లికన్ బిల్లుకు నేను మద్దతివ్వలేను" అని సెనేట్ మైనారిటీ లీడర్ చక్ షుమర్ ఓటింగ్‌కు ముందు వ్యాఖ్యానించారు. మరోవైపు హౌస్ స్పీకర్ మైక్ జాన్సన్ ఇప్పటికే చట్టసభ సభ్యులను వాషింగ్టన్‌కు తిరిగి రావాలని పిలుపునిచ్చారు. ఈ వారం చివర్లో బిల్లుపై ఓటింగ్ జరిగే అవకాశం ఉంది. హౌస్‌లో ఆమోదం లభించిన వెంటనే అధ్యక్షుడు ట్రంప్ దీనిపై సంతకం చేస్తారని రిపబ్లికన్ నేతలు తెలిపారు. యూఎస్ చరిత్రలోనే అత్యంత సుదీర్ఘమైన ఈషట్‌డౌన్ కారణంగా ఫెడరల్ సేవలకు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు విమాన ప్రయాణాలు, ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం పడిన విషయం తెలిసిందే.

# మహిళా రిజర్వేషన్ చట్టం అమలు

## కేంద్రానికి సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ, నవంబరు 11:** చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ చట్టం-2023 అమలుకు సంబంధించి సుప్రీంకోర్టు తాజాగా కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. మహిళా రిజర్వేషన్ల అమలుపై తమ అభిప్రాయం తెలియజేయాలని ధర్మాసనం ఆదేశించింది మహిళా రిజర్వేషన్ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ బివి నాగరత్న, ఆర్.మహదేవన్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. దేశంలో మహిళలు అతిపెద్ద మైనారిటీ అని ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. త్వరలో నిర్వహించే డీలిమిటేషన్ ప్రక్రియతో సంబంధం లేకుండా, 2023 మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకురాలు జయ ఠాకూర్ సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది శోభాగుప్త వాదనలు వినిపించారు.

# స్థానికంలోనూ ఎంవిఎ కూటమి సమష్టిపోటీ

## ఎంఎన్‌ఎస్‌తో అవగాహన చర్చకు రాలేదు

### సమన్వయకమిటీ నేతలు వెల్లడి



**ముంబయి, నవంబరు 11:** మహారాష్ట్రలోని స్థానిక సంస్థల్లో ఎన్నికలకుగాను శరద్‌పవార్ ఎన్సీపీ, కాంగ్రెస్‌పార్టీ, థాకరే శివసేనలు కూటమిగా ఏర్పడ్డాయి. ఇందుకోసం సమన్వయ కమిటీని కూడా ఏర్పాటుచేసుకున్నాయి. అయితే రాజ్‌థాకరే ఆధ్వర్యంలోని మహారాష్ట్ర నవనిర్మాణ్‌సేతో కలిసి పోటీచేసే అంశంపై ఇప్పటివరకూ ఎలాంటి ప్రతిపాదనలు, చర్చలు రాలేదని ఎంవిఎ నేతలు తెలిపారు. ఆప్రతిపాదన అంటూ వస్తే సమిష్టిగా చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్సీపి పవార్ యూనిట్ రాష్ట్ర చీఫ్ శశికాంత్ షిండే మాట్లాడుతూ ప్రస్తుతం ఈ మూడుపార్టీలు కలిసే పోటీలో ఉంటాయన్నారు. ఎంఎన్‌ఎస్ లేని ఈ సమావేశంలో అవగాహనతో పోటీపై చర్చించేందుకు ఎంఎన్ఎస్ ప్రాతినిధ్యం లేనం దున చర్చలు జరగలేదన్నారు. కాంగ్రెస్‌రాష్ట్ర చీఫ్ హర్షవర్ధన్ సప్కాల్, శివసేన థాకరే ఎమ్మెల్సీ అనిల్ పరబ్, షిండేలు సమావేశంలో చర్చలను మీడియాకు వివరించారు. అ సమ న్వయ కమిటీలోనే అవసరమైన సమయాల్లో కీలక నిర్ణయాలు తీసుకునేందుకు కూడా స్వేచ్ఛ ఉంటుందని తెలిపారు. రానున్న ఎన్నికలను తాము సమిష్టిగా ఎదుర్కొంటామని తెలిపారు. ఎంవిఎ భాగస్వాము లంతా కూడా ఇప్పటివరకూ జరిగిన మేజర్ ఎన్నికల్లో కలిసే పోటీచేసాయని రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా అదే పోటీ ఉంటుందని తెలిపారు. ఎంఎన్ఎస్ రాజ్‌థాకరే మరాఠ్వాడా వాదం, ఉత్తరభారతీయుల వలసలు పెరగడంపై వాడివేడి నిరసనలతో ఉన్నారు. ఈ దశలో ఎంఎన్ఎస్‌తోకలిస్తే ఎంతవరకూ ఎంవి ఎకు మేలు జరుగుతుందన్న చర్చలు వచ్చాయి. అయితే ముంబయి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సోలోగానే వెళుతుందని వడెట్టివార్ తెలిపారు. నాసిక్ పరంగా చూస్తే వారు ఎంఎన్ఎస్‌తో అవగాహనకు రావాలని నిర్ణయించినట్లు కనిపిస్తోంది. స్థానిక పరిస్థితులకు అనుగుణంగానే ముందుకు వెళతామన్నారు. అయితే ఎంఎన్ఎస్ రాజ్‌థాకరే నిర్వహించినసమావేశానికి వెళ్లిన నాసిక్ కాంగ్రెస్ నాయకులకు నోటీసులు జారీ చేసామని పార్టీ చీఫ్ సప్కాల్ స్పష్టం చేసారు.

# హెచ్‌ఆర్ పొరపాటుతో ఉద్యోగులందరికీ లే ఆఫ్ మెయిల్స్




**న్యూఢిల్లీ, నవంబరు 11:** ప్రస్తుతం అంతటా లేఆఫ్‌ల కలకలం రేగుతున్న తరుణంలో, ఓ కంపెనీ హెచ్‌ఆర్ విభాగం చేసిన చిన్న పొరపాటు పెద్ద గందరగోళానికి దారితీసింది. కొత్త ఆటోమేషన్ సాఫ్ట్‌వేర్‌ను పరీక్షిస్తూ, ఏకంగా కంపెనీ సీఈఓ సహా ఉద్యోగులందరికీ ఉద్యోగం నుంచి తొలగిస్తున్నాం అంటూ ఈమెయిల్స్ పంపింది. ఈ ఘటన ఉద్యోగుల్లో తీవ్ర భయాందోళనలకు కారణం కాగా, సోషల్ మీడియాలో మాత్రం నవ్వులు పూయిస్తోంది. ఓ కంపెనీలో ఉద్యోగుల రాజీనామా లేదా తొలగింపు ప్రక్రియను సులభతరం చేసేందుకు హెచ్‌ఆర్ విభాగం కొత్త ఆఫ్‌బోర్డింగ్ సాఫ్ట్‌వేర్‌ను పరీక్షిస్తోంది. అయితే, సిస్టమ్‌ను టెస్ట్ మోడ్ నుంచి లైవ్ మోడ్‌కు మార్చి, తిరిగి మార్చడం మర్చిపోయారు. దీంతో ఆ సంస్థలో పనిచేస్తున్న సుమారు 300 మంది ఉద్యోగులకు వెంటనే అమలులోకి వచ్చేలా ఇదే మీ చివరి పని దినం అనే సందేశంతో ఈమెయిల్స్ వెళ్లాయి. ఈ ఊహించని మెయిల్‌తో ఉద్యోగులంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఓ మేనేజర్ అయితే, నేను నా వస్తువులు సర్దుకోవడం ప్రారంభించాలా అని సరదాగా రిప్లై ఇచ్చారు. ఈ ఘటనను ఓ ఉద్యోగి రెడ్డిట్‌లో పోస్ట్ చేయడంతో విషయం వైరల్‌గా మారింది. గందరగోళాన్ని గమనించిన ఐటీ విభాగం వెంటనే రంగంలోకి దిగింది. ఎవరినీ ఉద్యోగం నుంచి తొలగించలేదు. దయచేసి మీ బ్యాడ్జ్‌లను తిరిగి ఇవ్వకండి అంటూ అత్యవసర సందేశం పంపింది. హెచ్‌ఆర్ విభాగం కూడా తమ పొరపాటును అంగీకరిస్తూ, ఆటోమేషన్ టూల్ వల్ల ఇది జరిగిందని, కంగారు పడవద్దని ఉద్యో గులకు స్పష్టం చేసింది. ఇలాంటి సమయంలో నన్ను తొలగిస్తే, మూడు నెలల జీతం వస్తుంది, వెంటనే పని మానేయవచ్చు. అదృష్టం అంటే ఇదే అని కొందరు, నన్ను ఉద్యోగం నుంచి తీసేంత తెలివితక్కువ కంపెనీలో నేను పనిచే యాలనుకోను అంటూ మరికొందరు స్పందిం చారు. మొత్తానికి, ఈ హెచ్‌ఆర్ పొరపాటు ఇప్పుడు ఇంటర్నెట్‌లో హాట్ టాపిక్‌గా మారింది.



# మతమార్పిడి నిరోధక చట్టాలపై

## అత్యవసర విచారణకు సుప్రీం నిరాకరణ

**న్యూఢిల్లీ, నవంబరు 11:** మతమార్పిడి నిరోధక చట్టాలపై స్టే విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను అత్యవసరంగా విచారించేందుకు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం నిరాకరించింది. ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఆమోదించిన మత మార్పిడి నిరోధక బిల్లులపై పలువురు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆయా పిటిషన్లను డిసెంబర్‌లో విచారణకు జాబితా చేయనున్నట్లు జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ కె వినోద్ చంద్రన్, ఎన్‌వీ అంజరియాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. పిటిషనర్ల తరఫున హాజరైన న్యాయవాది.. చట్టాలపై స్టే విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను సత్వరమే విచారణకు వచ్చేలా చూడాలని కోరారు. దాంతో సీజేఐ స్పందిస్తూ "అది సాధ్యం కాదు. తాను తీర్పులు రాయాలి. నవంబర్ 23న పదవీ విరమణ చేస్తున్నా" అని సిజెఐ పేర్కొన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో మతమార్పిడి నిరోధక చట్టాలపై స్టే విధించాలంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు పలు రాష్ట్రాలను వైఖరి ఏంటో చెప్పాలని సుప్రీంకోర్టు కోరింది. ఈ మేరకు రాయా రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. అలాంటి చట్టాల అమలును నిలిపివేయాలని చేసిన అభ్యర్థనను సమాధానాలను సమాధానం విన్న తర్వాత పరిశీలిస్తామని సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ తర్వాత రాష్ట్రాలకు స్పందన చెప్పేం దుకు నాలుగువారాల సమయం ఇచ్చింది. పిటి షనర్లు రెండు వారాల తర్వాత రిజాయిండర్లు దాఖలు చేయడానికి అనుమతించింది.

# ఐఎఎస్ భర్త హింసిస్తున్నారంటూ ఐఎఎస్ భార్య ఫిర్యాదు



**జైపూర్, నవంబరు 11:** పెళ్లైన కొన్ని రోజులకే ఐఎఎస్ దంపతుల మధ్య కొట్లాటలు ప్రారంభం కావడంతో విసిగిపోయిన ఐఎఎస్ భార్య భర్తపై ఫిర్యాదులుచేసింది. ఇంతకీ భర్తకూడా ఐఎఎస్ కావడం గమనార్హం. భర్తపై గృహహింస కేసునమోదుచేయాలంటూ భర్త సీనియర్ ఐఎఎస్ అయిన అశీష్‌మోడీపై భార్య భారతీ దీక్షిత్ ఫిర్యాదుచేయడం ఐఎఎస్ వర్గాల్లో కలకలం రేపింది. ఐఏఎస్ అధికారి అయిన తన భర్త ఆశీష్ మోడీ తనపై వేధింపులకు పాల్పడుతున్నాడని ఐఎఎస్ అధికారి అయిన భార్య భారతీ దీక్షిత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గృహహింస చట్టం కింద ఆయనపై కేసు పెట్టారు. పోలీసులు వివరాల ప్రకారం రాజస్థాన్ ప్రభుత్వ ఆర్థిక శాఖలో జాయింట్ సెక్రెటరీగా విధులు నిర్వహిస్తున్న భారతి దీక్షిత్ భర్త వేధిస్తున్నాడంటూ జైపూర్ పోలీసులను ఆశ్రయించారు. సామాజిక న్యాయం, సాధికారత విభాగంలో డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న తన భర్త వివాహం జరిగినప్పటి నుంచి తనను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారని, ఈ మధ్య వేధిం పులు తీవ్రమయ్యాయని భారతి దీక్షిత్ ఆరో పించారు. అత్తింటివారి నుంచి తన ప్రాణాలకు హాని ఉందని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తామిద్దరం 2014 బ్యాచ్‌కు చెందిన రాజస్థాన్ కేడర్ ఐఏఎస్ అధికారులమని, అదే ఏడాది వివాహం జరిగిందని, అప్పటి నుంచి ఆశిష్ మోడీ తరచూ మద్యం సేవించి తనను శారీరకంగా, మానసికంగా హింసిస్తున్నాడని ఆరోపించారు. ఆశీష్ మోడీకి పలువురు నేరస్థులతోనూ సంబంధాలున్నాయని తెలిపారు. ఈ మధ్య కాలంలో వేధింపులు మరీ ఎక్కువయ్యాయని, గత నెలలో ఆశిష్ అతడి స్నేహితులతో కలిసి తనను ఓ ప్రభుత్వ వాహనంలో అపహరించి, చాలా గంటలపాటు నిర్బంధంలో ఉంచారని పేర్కొన్నారు. విడాకులకు అంగీకరించకపోతే తనను, తన కుటుంబాన్ని చంపేస్తామని బెదిరించారని ఆరోపించారు. దాంతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న అతడి కోసం గాలింపు చేపట్టారు.

# నటుడు విజయ్ ఇంటికి బాంబు బెదిరింపులు

**చెన్నై, నవంబరు 11:** తమిళ చలనచిత్ర పరిశ్రమలోని అగ్రశ్రేణి నటులందరికీ ఇటీవల బాంబు బెదిరింపులు పెరిగిపోయాయి. ఇళ్లను బాంబులతో పేల్చివేస్తామంటూ వస్తున్న బెదిరింపు ఈమెయిల్స్ ఎక్కువగానే ఉన్నాయి. అగ్రనటులు కమల్‌హాసన్, ధనుష్, రజనీకాంత్ వంటి వారితోపాటు తాజాగా మరో అగ్రనటుడు విజయ్ ఇంటికిసైతం బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ నేపథ్యంలో చెన్నైలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సత్యమూర్తి భవన్, ఈసీఆర్‌లో ఉన్న నటుడు అజిత్ కుమార్ నివాసం, ఈవీసీ ఫిలిమ్ సిటీ తదితర ప్రాంతాల్లో బాంబులు ఉన్నట్లు ఈరోజు డీజీపీ కార్యాలయానికి ఈ మెయిల్ ద్వారా బెదిరింపులు అందాయి. సమాచారం అందిన వెంటనే బాంబు స్క్వాడ్ రంగంలోకి దిగి ఆయా ప్రాంతాలలో తనిఖీలు చేపట్టింది. తనిఖీల్లో ఎటువంటి బాంబులు లేవని నిర్ధారించారు. ఇదివరకే ఎస్వీ శేఖర్, నటి రమ్యకృష్ణ ఇళ్లకు కూడా బాంబు బెదిరింపులు వచ్చిన విషయం విదితమే. సోమవారం నాడు నటి త్రిష నివాసం, ఈడీ డైరెక్టరేట్ కార్యాలయానికి కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ బెదిరింపులకు పాల్పడుతున్నది ఎవరు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సంక్షిప్తంగా..

## పుతిన్ భారత్ పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు



**మాస్కో, నవంబరు 11:** రష్యా అధ్యక్షుడు పుతిన్ డిసెంబరులో భారత్‌లో పర్యటించనున్నారు. ఆయన పర్యటనకు సంబంధించి క్రెమ్లిన్ ముమ్మ రంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆ దేశ ప్రభుత్వ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. డిసెంబరులో పుతిన్ భారత్‌లో పర్యటించాలని నిర్ణయించుకున్నట్లు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు. దీనికి సంబంధించిన సన్నాహాలు వేగంగా పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. పుతిన్ పర్యటన నేపథ్యంలో రెండు దేశాల మధ్య కార్మికుల మార్పిడి ఒప్పందం జరగనున్నట్లు పలు మీడియాల్లో కథనాలు వచ్చిన సంగతి తెలిసిందే. దీని గురించి ప్రశ్నించగా కుదుర్చు కోవాలనుకున్న ఒప్పందాల గురించి త్వరలోనే వెల్లడిస్తామన్నారు. 2021 తర్వాత పుతిన్ భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.

## బిలియన్ డాలర్లు చెల్లించండి: బిబిసికి ట్రంప్ లేఖ



**వాషింగ్టన్, నవంబరు 11:** అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా 2021లో ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రసంగాన్ని తప్పుడు అర్థం వచ్చేలా మార్చడంలో బిబిసి చిక్కుల్లో పడిన విషయం తెలిసిందే. దీనికి బాధ్యత వహిస్తూ ఇప్పటికే ఆ సంస్థకు చెందిన ఉన్నతాధికారులు రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో తన ప్రసంగాన్ని మార్చినందుకు గాను పరిహారంగా బిలియన్ డాలర్లు చెల్లించాలని అమెరికా అధ్యక్షుడు బిబిసికి లేఖ రాశారు. సవరణ చేసిన డాక్యుమెంటరీని పూర్తిగా ఉపసంహించుకోవాలని ట్రంప్ లాయర్ అలెజాండ్రో బ్రిటో బిబిసికి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ వార్త లు ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా వైరల్‌గా మారా యన్నారు. తప్పుడు ప్రచారాలు చేసి ట్రంప్ పరువుకు భంగం కలిగించినందుకు బిలియన్ డాలర్లు పరిహారంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇందుకు శుక్రవారం వరకు గడువు ఇస్తున్నట్లు తెలిపారు.

## హంగేరి రచయిత డేవిడ్‌సాలేకు బుకర్ ప్రైజ్



**లండన్, నవంబరు 11:** హంగేరికి చెందిన బ్రిటీష్ రచయిత డేవిడ్ సాలే 2025 బుకర్ ప్రైజ్ గెలుచుకున్నారు. ఫ్లెష్ అనే నవలకు గాను ఆయనను ఈ అవార్డు వరించింది. లండన్‌లో సోమవారం రాత్రి బుకర్ ప్రైజ్ వేడుక జరిగింది. భారతీయు రచయిత కిరణ్ దేశాయ్ రాసిన ద లోన్లీనెస్ ఆఫ్ సోనియా అండ్ సన్నీ నవల తీవ్ర పోటీ ఇచ్చింది. కానీ చివరకు డేవిడ్ రాసిన నవలకు అవార్డు దక్కింది. 51 యేళ్ల డేవిడ్ సాలేకు సుమారు 50 వేల పౌండ్ల నగదు పురస్కారం అందజేశారు. గత యేడాది విన్నర్ సమంతా హార్వే చేతుల మీదుగా ట్రోఫీని బహూకరించారు. కిరణ్ దేశాయ్ రెండోసారి ఈ అవార్డు కోసం పోటీ పడ్డారు. 2006లో రాసిన ద ఇన్‌హెరిటెన్స్ ఆఫ్ లాస్ నవలకు ఆమెకు బుకర్ ప్రైజ్ వచ్చింది. అయితే ఈసారి కూడా ఆ అవార్డు కోసం ఆమె తీవ్రంగా పోటీపడ్డారు.

## రిపబ్లికన్ ఎన్ఆర్ఐ సిబి చంద్రయాదవ్‌కు ట్రంప్ క్షమాబిక్ష



**వాషింగ్టన్, నవంబరు 11:** అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, భారత సంతతికి చెందిన రిపబ్లికన్ పార్టీ కార్యకర్త సీబీ చంద్ర యాదవ్‌కు ముందస్తు క్షమాభిక్ష ప్రసాదించారు. 2020 అధ్యక్ష ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు కీలక రాజకీయ నేతలతో పాటు యాదవ్‌కు కూడా ఈ క్షమాభిక్ష వర్తిస్తుంది. ఈ క్షమాభిక్షలు కేవలం ఫెడరల్ స్థాయి నేరాలకు మాత్రమే పరిమితం. దీనివల్ల భవిష్యత్తులో ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆయనపై ఎలాంటి అభియోగాలు మోప లేరు. అమెరికా న్యాయ వ్యవస్థలో ఫెడరల్, రాష్ట్రస్థాయి విచారణలు వేర్వేరుగా ఉంటాయి. అందుకే జార్జియాలో ఆయనపై నమోదైన రాష్ట్రస్థాయి కేసులకు ఈ క్షమాభిక్ష వర్తించదు. ఈ కేసులో ఆయనపై విచారణ కొనసాగే అవకాశం ఉంది.

## ఢిల్లీ పేలుళ్లపై పాక్ మీడియాలో విస్తృత కవరేజి

**ఇస్లామాబాద్,నవంబరు 11:** దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం భారీ పేలుడు ఘటనలో ఇప్పటి వరకూ 12మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 17 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ పేలుడు ఘటనను భారత్‌లోని అన్ని మీడియా సంస్థలు ఫ్రంట్ పేజీలో కవర్ చేశాయి. ముఖ్యంగా దాయాది పాకిస్థాన్ మీడియా సంస్థలు ఈ ఘటనను తమ ఫ్రంట్ పేజ్‌లో కథనాన్ని ప్రచురించాయి. పాక్‌కు చెందిన మీడియా సంస్థలు డాన్,జియోన్యూస్, ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్, దన్యూస్ ఇంటర్నేషనల్, పాకిస్థాన్‌టుడే సంస్థలు ప్రచురించాయి.

# ధర్మేంద్ర ఆరోగ్యం నిలకడగానే ఉంది

## నిరంతరం వైద్యులు పర్యవేక్షిస్తున్నారు

### భార్య హేమమాలి, కుమార్తె ఇషాడియోల్ వెల్లడి



**ముంబయి, నవంబరు 11:** బాలివుడ్ సీనియర్ నటుడు ధర్మేంద్ర ఆరోగ్యపరిస్థితి విషమించిందంటూ వచ్చిన ప్రచారాన్ని ఆయన భార్య ఎంపి హేమమాలినితోపాటు ధర్మేంద్ర కుమార్తె ఇషాడియోల్‌కూడా తీవ్రంగా ఖండించారు. తమ కుటుంబం చెప్పిన వివరాలను మాత్రమే ప్రసారంచేయాలని వారు విజ్ఞప్తి చేసారు. సోషల్ మీడియా వదంతులు నమ్మవద్దని కోరారు. ప్రస్తుతం ధర్మేంద్ర ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన క్షేమంగానే ఉన్నారని, ఆయనకు చికిత్స అందుతోందని నాన్న సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించిన అందరికీ మా కృతజ్ఞతలు అని వారిరువురు పేర్కొన్నారు. ఆరోగ్యపరిస్థితి విషమించిందంటూ వచ్చిన వార్తలను భార్య హేమమలిని కూడా తీవ్రంగా ఖండించారు. ఇలాంటి బాధ్యతారహిత వార్తలను ఎలా ప్రచారంచేస్తారంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. 89 ఏళ్ల నటుడు ధర్మేంద్ర వయోభారంతో వచ్చిన సమస్యలపై ఆయన ఆసుపత్రిలో చేరారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే ఆయన కంటికి కూడా శస్త్రచికిత్స చేయించు కున్నారు. ధర్మేంద్ర భార్య హేమమాలినితోపాటు కుమారుడు సన్నీ డియోల, బాబీ డియోల్, మనవళ్లు కరణ్, రాజ్‌వీర్‌డియోల్‌లు ఆసుపత్రికి వెళ్లి వైద్యులను వాకబుచేసారు. ధరమ్‌జీని వైద్యలు నిరంతర పర్యవేక్షణలో ఉంచారని అన్నారు.

# విదేశీ విద్యార్థులను వద్దనుకోవడం లేదు: యుఎస్ అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్, నవంబరు 11:** విదేశీ విద్యార్థులు అమెరికాలో చదువుకునేందుకు ఎలాంటి అడ్డంకులు లేవని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. వారు రావడం అమెరికాలోని వ్యాపారాలకు మంచిదేనని వ్యాఖ్యానించారు. దీనివల్ల ఉన్నత విద్యావ్యవస్థకు మద్దతుగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల నుంచి అమెరికాకు వస్తోన్న విద్యార్థుల సంఖ్యను సగానికి తగ్గించకూడదు. దానివల్ల మన విశ్వవిద్యాలయ, కళాశాల వ్యవస్థ నాశనం అవుతుంది. నేను అలా జరగనివ్వను. ఇతర దేశాలకు చెందిన విద్యార్థులు ఉండటం మంచిది.

నేను ప్రపంచంతో కలిసి ఉండాలని అనుకుంటున్నాను' అని ట్రంప్ వెల్లడించారు. అమెరికాకు వచ్చే వారిని సగానికి తగ్గిస్తే అది కొంతమందికి సంతోషాన్ని ఇస్తుందన్నారు. అయితే అమెరికాలో సగం కళాశాలలకు వ్యాపారం లేకుండా పోతుందని వ్యాఖ్యానించారు. దేశీయ విద్యార్థులతో పోలిస్తే విదేశాల నుంచి వచ్చే వారు రెట్టింపు కంటే ఎక్కువ చెల్లిస్తున్నారని పేర్కొన్నారు.

# నిలిచిన యూరియా ఉత్పత్తి

## రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో సాంకేతిక సమస్య

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కీలకమైన రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్)లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో యూరియా ఉత్పత్తికి విఘాతం ఏర్పడింది. యూరియా ప్లాంట్‌లో గ్యాస్ పైప్‌లైన్‌కు సంబంధించి సాంకేతిక సమస్య ఏర్పడి లీకేజీ కి దారితీసింది. దీంతో అధికారులు యూరియా ఉత్పత్తిని నిలిపివేశారు. ప్రస్తుతం అమ్మోనియా, యూరియా ఉత్పత్తి కొనసాగు తోంది. ఆర్ఎఫ్‌సీఎల్ సాంకేతిక నిపుణులు యూరియా ప్లాంట్ మర మ్మతు చేస్తున్నారు. ఒకటి రెండు రోజుల్లో మరమ్మతు పూర్తవుతుందని ఆర్ఎఫ్‌సీఎల్ వర్గాలు పేర్కొంటున్నాయి. కాగా రామగుండం ఎరువుల కర్మాగారంలో రోజుకు 2,200 టన్నుల అమ్మోనియా, 3,850 టన్నుల యూరియా ఉత్పత్తి జరుగాల్సి ఉంది. హెచ్‌టీఆర్ వైఫల్యంతో ఇప్పటికే అమ్మోనియా, యూరియా ఉత్పత్తులపై ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో ఎరువుల ఉత్పత్తి సామర్థ్యాన్ని 3,850 టన్నుల నుంచి 3,500 టన్నులకు కుదించారు. ఇక ఈ ఏడాది సాంకేతిక వైఫల్యాలతో సుమారు 4 నెలల పాటు రామగుండం ఎరువుల ప్లాంట్‌లో ఉత్పత్తి నిలిచి పోయింది. మరమ్మతు పూర్తయి అక్టోబరులో ఉత్పత్తి ప్రారంభమైంది. ఈ నెలలో ఇప్పటి వరకు 12 వేల టన్నుల యూరియా సరఫరా చేశారు. మళ్ళీ ఇప్పుడు సాంకేతిక సమస్యలతో యూరియా ఉత్పత్తి నిలిచిపోయింది.



ధర్మ పోరాట దీక్ష వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, గుజ్జ కృష్ణ తదితరులు

# ఢిల్లీకి సెగ తగిలేలా రేపు 'ధర్మపోరాట దీక్ష'లు

## బిసి జెఎసి వర్కింగ్ ఛైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** రాజ్యాంగబద్ధంగా బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగంలో 42 రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13న రాష్ట్ర వ్యాప్తంగా బీసీల ధర్మ పోరాట దీక్షలు చేపడుతున్నట్లు బీసీ జేఏసీ వర్కింగ్ ఛైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణలోని 33 జిల్లాలు,119 నియోజకవర్గాలు, మండల కేంద్రాల్లో ధర్మ పోరాట దీక్ష లో పాల్గొని బీసీల దమ్మును ప్రదర్శించి ఢిల్లీకి సెగ తగిలేలా చూపించాలని పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లో బిసి జెఎసి చీఫ్ కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ, బిసి కుల సంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేష్‌చారి తదితరులతో కలిసి ఆయన 'ధర్మ పోరాట దీక్ష' వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఢిల్లీ పాలకుల మెడలు వంచి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రేపు జరిగే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో తొందరపడి ఎన్నికలపై నిర్ణయం తీసుకోవద్దని కోరారు. డిసెంబరు ఒకటవ తేదీ నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాల్లో బిసి రిజర్వేషన్ల అంశంపై రాహుల్‌గాంధీ ఇండియా కూటమి నేతలతో సమన్వయం చేసుకుని పార్లమెంటును స్తంభింపచేయాలన్నారు. సిఎం రేవంత్ రెడ్డి తక్షణమే అఖిలపక్ష పార్టీలను ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.




రోదిస్తున్న అందెశ్రీ సతీమణి రమాదేవిని ఓదారుస్తున్న మాజీ ఎంపి వి.హనుమంతరావు

# ప్రముఖ కవి 'అందెశ్రీ'కి విహెచ్ నివాళులు

**హైదరాబాద్ నవంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, సహజ కవి అందెశ్రీ స్వర్గస్తులు కావడాన్ని తెలంగాణ సమాజం, కవులు, కళా కారులు జీర్ణించుకోలేకపోతున్నారని పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు. మంగళవారం అందెశ్రీ పార్థివదేహంపై పూలమాలలు వేసి విహెచ్ నివాళులర్పించారు. రోదిస్తున్న అందెశ్రీ సతీమణి రమాదేవి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చాడు. అందెశ్రీతో తనకున్న అనుభవాలను నెమరువేసుకున్నారు. అందెశ్రీ రాసిన అనేక పాటలు ప్రజల హృదయాల్లో ఎల్లప్పుడూ నిలిచిపోతాయని, మాయమై పోతున్నడమ్మ మనిషన్న వాడు అంటూ, జయ జయహే తెలంగాణ వంటి అద్భుతమైన పాటలను తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన పాటలతో లక్షలాది మందిలో స్ఫూర్తి రగిలించారని విహెచ్ పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలపై మూడు కేసులు నమోదు

**హైదరాబాద్ (బేగంపేట) నవంబరు 11, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించిన పలువురిపై హైదరాబాద్ సిటీ పోలీసులు మూడు కేసులను నమోదు చేశారు. ఎమ్మె ల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్రనాయక్, రాందాస్ పై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులను, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, మెతుకు ఆనంద్‌పై బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లం ఘించిన వారిపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తున్నట్లు హైదరాబాద్ సిటీ పోలీసులు స్పష్టం చేశారు.



సిఎం ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డా.చిన్నారెడ్డి.

# సిఎం ప్రజావాణికి అందిన దరఖాస్తులు 132

**హైదరాబాద్ (బేగంపేట) నవంబరు 11, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన సిఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 132 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 41దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 29 దరఖాస్తులు, హోంశాఖకు సంబంధించి 10 దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం 31 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణీకి 2 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 19దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సీఎం ప్రజావాణీ ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి దరఖా స్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

# 'మొంథా'తో 1,17,757 ఎకరాల పంటలకు దెబ్బ

## సర్కార్‌కు వ్యవసాయ శాఖ నివేదిక

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఇటీవల కురిసిన మొంథా తుఫాన్‌తో రాష్ట్రవ్యాప్తంగా 1,17,757 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బ తిన్నాయి. ఈ మేరకు దెబ్బతిన్న పంటల వివరాలను కేంద్రానికి పంపి నష్ట పరిహారం కింద నిధులను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరనుంది. కాగా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో వ్యవసాయ శాఖ క్షేత్ర స్థాయిలో పంట నష్టాలను సర్వేచేసి నివేదికను మంగళవారం ప్రభుత్వానికి సమర్పించింది. తుఫాన్ కారణంగా నష్టం వాటిల్లిన జిల్లాలలో పర్యటించిన వ్యవసాయశాఖ అధికారుల బృందం, దెబ్బతిన్న పంటల వివరాలను, సర్వే చేసి నివేదికను రూపొందించారు. ఈ నివేదిక ప్రకారం అత్యధికంగా 83,407 ఎకరాల మేర వరి పంట దెబ్బతింది. దీని తర్వాత 30,144 ఎకరాల్లో పత్తి, 2,097 ఎకరాల్లో మొక్కజొన్న నష్టం వాటిల్లినట్లు వెల్లడించింది. ఇక ఈ వర్షాల కారణంగా పంట నష్టం జరిగిన జిల్లాల్లో అత్యధికంగా రూ.23.58 లక్షలతో నాగర్ కర్నూల్ అగ్రస్థానంలో ఉంది. కాగా రాష్ట్రంలో 33 శాతానికి పైగా పంట నష్టం జరిగిన వివరాలు సేకరించడం జరిగిందని, 27 జిల్లాలలోని 1,22,142 మంది రైతులకు చెందిన 1,17,757 ఎకరాలలో నష్టం వాటిల్లిందని వ్యవసాయ మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎకరానికి ఇసుకమేటలకు రూ.7,285, నీటిపారుదల కింద సాగైన పంటలకు రూ.6,880, వర్షాధార పంటలకు రూ.3,440, తోటలకు రూ.9,106/ చొప్పున మొత్తం రూ.70 కోట్ల నిధులు రాష్ట్రానికి నిధులు ఇవ్వవలసి ఉందని తెలిపింది. గతంలో వరదలు సంభవించినప్పుడు కూడా కేంద్రం నుండి రాష్ట్రానికి ఎలాంటి సహాయం అందలేదని, ఈ పంట నష్టం వివరాలు కూడా కేంద్రానికి పంపి నిధులు అడుగుతామని మంత్రి తుమ్మల నాగేశ్వరావు వెల్లడించారు. ఇప్పటికే మొంథా తుఫాన్ వలన జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి రాష్ట్రానికి కేంద్ర బృందాన్ని పంపించవలసిందిగా కోరడం జరిగిందని చెప్పారు. త్వరలోనే పంటనష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఎకరానికి రూ. 10,000 చొప్పున పరిహారం చెల్లించడానికి ఏర్పాట్లు చేస్తున్నా మని స్పష్టం చేశారు.

# విద్యను జాతి అభివృద్ధికి మూలాధారంగా చూపిన మౌలానా అబుల్ కలాం

## జాతీయ విద్యా దినోత్సవంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త :** విద్య అనేది జాతి అభివృద్ధికి మూలాధారమని దేశ ప్రథమ విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ భావించారని హర్యానా, హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. సమాజంలోని ప్రతి బాలుడు, బాలిక విద్యను పొందడానికి ఆయన కృషి చేశాడని తెలిపారు. బండారు వైష్ణవ్ మెమోరియల్ ఫౌండేషన్, స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తాధ్వర్యంలో మంగళవారం ఘనంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని స్టాన్లీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి అనురాధ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హర్యానా, హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, వైష్ణవ్ మెమోరియల్ ఫౌండేషన్



చైర్మన్ విజయలక్ష్మి, ఓయూ మాజీ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్ యాదవ్, శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ మాజీ వీసీ ఆచార్య కొలకనూరి ఇనాక్, స్టాన్లీ కాలేజీ కరస్పాండెంట్ కె కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ .. నవంబర్ 11న మన దేశపు ప్రథమ విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించ బడు తోందన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యను ఒక జాతి అభివృద్ధికి మూలాధారంగా చూశారన్నారు. విద్య మనిషికి కేవలం ఉద్యోగం కోసం కాకుండా ఆలోచన, మనోధైర్యం, సద్గుణాలు, దేశభక్తి పెంపొందించేందుకు సహకరిస్తుందన్నారు. విద్యావంతులైన యువత దేశాన్ని ముందుకు నడిపించగలరన్నారు. నూతన జాతీయ విద్యా విధానం-2020 ఈ రకంగా అభివృద్ధిని కాంక్షిస్తూ తీర్చిదిద్దబడిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్టాన్లీ కళాశాల మేనేజ్‌మెంట్ సభ్యులు టి రాకేష్ రెడ్డి, ఆర్ ప్రదీప్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎల్ రాజు, ఏవో రమేష్ ఆకుల పాల్గొన్నారు.

# డిజిపి శివధర్‌రెడ్డికి పార్టీ నేతల విజ్ఞప్తి

# సిపిఎం రాష్ట్ర నేత సామినేని హత్య కేసులో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త :** సిపిఎం రాష్ట్ర నాయకుడు సామినేని రామారావును హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షిం చాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి నేతృత్వంలోని సిపిఎం నేతల బృందం మంగళవారం డిజిపి శివధర్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు.

ఖమ్మం జిల్లా, చింతకాని మండలం, పాతర్ల పాడు గ్రామానికి చెందిన సిపిఎం రాష్ట్ర నాయకుడు సామినేని రామారావును అక్టోబరు 31న తెల్లవారు జామున ఉదయం 5.30గంటల సమయంలో వారి కొట్టంలో పాతర్లపాడు గ్రామానికి చెందిన వ్యక్తులు బొర్రా ప్రసాద్ (తండ్రి) వెంకయ్య, కంచుమర్తి రామకృష్ణ (తండ్రి) బాబు, మద్దినేని నాగేశ్వరావు (తండ్రి) నర్సయ్య, కండ్రా పిచ్చయ్య (తండ్రి) వీరయ్య, కొత్తపల్లి వెంకటేశ్వర్లు (తండ్రి) సీతారామయ్యతో పాటు, మరికొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి అతి దారుణంగా నరికి చంపారని డిజిపికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రామారావు బ్రతికి ఉంటే సిపిఎం పార్టీని ఓడించడం సాధ్యం కాదని, రాజకీయ కక్ష్యతో ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుట్రపన్ని అత్యంత కిరాతకంగా హత్య చేశారని తెలిపారు.

హత్య జరిగి ఇప్పటికి 12 రోజులు పూర్తయిందని.. రామారావు భార్య స్వరాజ్యం హత్య చేసిన వారిని తాను స్వయంగా చూశానని. వారి పేర్లు చెప్పి పిటిషన్ ఇచ్చినప్పటికీ ఇంతవరకు వారిని అరెస్టు చేయలేదన్నారు. రామారావు నిస్వార్థ ప్రజానాయకుడని, ఆ గ్రామంలో ఏకగ్రీవ సర్పంచ్‌గా రెండు సార్లు చేశాడని, వారి సతీమణి ఒకసారి సర్పంచ్‌గా చేసిందని.. పేదలకు తమ స్వంత భూమిని, ఇండ్ల స్థలాలకు పంచిన చరిత్ర వారికి ఉందన్నారు.

సిపిఎం జిల్లా, రాష్ట్ర నాయకుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుమారు 50 సంవత్సరాల పాటు పని చేశారని తెలిపారు. గత కొంతకాలంగా స్వగ్రామంలోనే ఉంటూ గ్రామాభివృద్ధికి పాటు పడ్డారని.. ఇది సహించలేని కాంగ్రెస్ నాయకులు ఆయన ఉంటే రాజకీయంగా తమ మనుగడ సాగదని భావించి కుట్ర చేసి హత్య చేశారని తమ ఫిర్యాదులో పేర్కొన్న సిపిఎం నేతలు హంతకులను, కుట్రకు పాల్పడిన వారిని అరెస్టు చేసి, చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవల్సిందిగా డిజిపిని కోరారు.

# సంక్షేమ శాఖల హాస్టళ్ల నిర్వహణకు ఇంటెగ్రేటెడ్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్

## సంక్షేమ శాఖల అధికారులతో సబ్యసాచి ఘోష్ సమావేశం

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న సంక్షేమ శాఖల హాస్టళ్ల నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఇంటిగ్రేటెడ్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని సంక్షేమ శాఖలలో హాస్టల్ నిర్వహణ కోసం ఇంటిగ్రేటెడ్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్‌ను రూపొందించడం కోసం మంగళవారం సమావేశం జరిగింది. సమావేశానికి సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ అధ్యక్షత వహించారు.

ఎస్‌సిడిడి, బిసి సంక్షేమం, మైనారిటీల సంక్షేమం, వికలాంగుల సంక్షేమ శాఖ కార్యదర్శులు కూడా హాజరయ్యారు. వివిధ విభాగాల హాస్టల్ నిర్వహణలో ఉమ్మడిగా ఉండే కీలక రంగాలను గుర్తించి, అందుకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయడానికి ముందుకు వెళ్లే మార్గాన్ని సబ్యసాచి ఘోష్ వివరించారు. విద్యార్థుల సంక్షేమం, నివాసితుల సంక్షేమం, హాస్టల్ సౌకర్యాలు, ఆహార సరఫరా, వైద్య అత్యవసర పరిస్థితులు, తనిఖీలు, నివేదికలు వంటి ముఖ్యమైన విధులకు సాఫ్ట్‌వేర్ ప్రాధాన్యత ఇవ్వాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. సిస్టమ్ ద్వారా సంగ్రహించాల్సిన పారామితులపై సాఫ్ట్‌వేర్ డెవలపర్‌లకు స్పష్టమైన మార్గదర్శకాలు అందించబడ్డాయి. హాస్టళ్లు మరియు రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ మరియు పర్యవేక్షణను మెరుగుపరచడమే కాకుండా మెరుగైన మరియు మరింత ప్రభావవంతమైన పర్యవేక్షణను నిర్ధారించడానికి వివరణాత్మక కార్యాచరణ నివేదికలను అందించే అప్లికేషన్‌ను రూపొందించాలన్న ముఖ్యమంత్రి ఆదేశానికి ప్రతిస్పందనగా ఈ చొరవ చేపట్టబడింది.

# విద్యావ్యవస్థను భ్రష్టుపట్టిస్తోన్న బిజెపి

## ఎస్ఎఫ్ఐ అఖిల భారత ప్రధానకార్యదర్శి శ్రీజన్ భట్టాచార్య

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి)తో విద్యా వ్యవస్థను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భ్రష్టుపట్టిస్తోందని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీజన్ భట్టాచార్య మండిపడ్డారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వ నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం హైదరాబాద్‌లో రాష్ట్ర అధ్యక్షుడు శనిగారపు రజిని కాంత్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. సమావేశానికి అఖిల భారత ప్రధాన కార్యదర్శి శ్రీజన్ భట్టాచార్య హాజరై మాట్లాడుతూ.. దేశంలో నూతన జాతీయ విద్యా విధానాన్ని బలవంతంగా రాష్ట్రాలలో అమలు చేస్తూ పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులను మధ్యలోనే ఆపేసేందుకు కంకణం కట్టుకున్నారని విమర్శించారు. దేశంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సౌకర్యాలు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయకుండా ఏ కారణం లేకుండా ప్రభుత్వ పాఠశాలను మూసి వేయాలని ప్రధాని మోడీ కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. అంగన్వాడీ కేంద్రాలను ఎత్తివేయాలనే ఆలోచనను వెనక్కి తీసుకోవాలని, విద్యా రంగంలోకి మతోన్మాద, కాషాయ శక్తులకు వ్యతిరేకంగా ఈ దేశంలో విద్యార్థి లోకాన్ని ఏకంచేసి భవిష్యత్ లో దేశంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించుతామని హెచ్చరించారు. ఇటీవల కాలం లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న ఎస్‌సి, ఎస్టి, బిసి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు పాఠశాలలో అందించే మధ్యాహ్నం భోజనం రేట్లు పెంచామని గొప్పలు చెప్పుకుంటున్నా బిజెపి ప్రభుత్వాన్ని, నరేంద్రమోడీను ఎస్ఎఫ్ఐ ప్రశ్నిస్తోందని.. రూ. 12తో ఒక పేద, మధ్యతరగతి విద్యార్థులు కడుపు నిండా భోజనం తినడం సాధ్యమా అని ప్రశ్నించారు.

# గ్రేటర్‌లో తాగు నీటిసమస్యకు తావీయొద్దు

## అధికారులతో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రామకృష్ణారావు సమీక్ష



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 11:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రేటర్ హైదరాబాద్‌లో రానున్న రోజుల్లో తాగు నీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో హైదరాబాద్ వాటర్ వర్క్స్ విభాగం పని తీరు పై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.. మంజీర, సింగూరు, గోదావరి ఫేజ్-2, ఫేజ్-3 పనులపై సమీక్ష చేశారు. భూసేకరణ, పైప్‌లైన్ల నిర్మాణంపై అధికారులతో చర్చించారు. ఇరిగేషన్, రెవెన్యూ, అటవీ, రోడ్లు, భవనాల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ నిర్దేశించిన ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సహకరించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, హైదరాబాద్ వాటర్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, రంగారెడ్డి, సిద్దిపేట జిల్లా కలెక్టర్లు, మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్‌రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

# రానున్నది సోషలిస్టు వ్యవస్థనే

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త :** రానున్నది సోషలిస్టు వ్యవస్థేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రజల భవిష్యత్తు సమానత్వం, సౌభ్రాతృత్వం, ఆర్థిక న్యాయం ఆధారిత సోషలిస్టు వ్యవస్థలోనే ఉందని అన్నారు. సమాజంలో అసమానతలు, కుల వివక్ష, పేద-ధనిక మధ్య ఉన్న అంతరాలను తొలగించగల ఏకైక మార్గం సోషలిజమేనని స్పష్టం చేశారు. జనసేవా దళ్ రాష్ట్ర సమితి సమావేశం పంజాల రమేష్ అధ్యక్షతన మంగళవారం ముగ్దూమ్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ .. సోషలిస్టు వ్యవస్థ స్థాపించడానికి ఆ దిశగా యువత ముందుకు రావడం శుభసూచకమన్నారు. మహాకవి శ్రీశ్రీ చెప్పినట్టు కొంతమంది యువత నవయుగ దూతలు అనే మాటలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

నూనుగు మీసాల యవ్వనంలోనే దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికంభం ఎక్కిన భగత్ సింగ్ స్ఫూర్తితో ఏర్పడిన యువజన, విద్యార్థి సమాఖ్య ల ఆధ్వర్యంలో సీపీఐ 100 సంవత్సరాల ముగింపు సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు పదిహేను వేల మంది యువ కమ్యూనిస్టులతో భారీ జనసేవా దళ్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. యూరప్‌లో కమ్యూనిస్టుల గాలి వీస్తుందని.. నేపాల్‌లో అన్ని వామపక్ష పార్టీల ఐక్యత కావడం రానున్నది సోషలిస్ట్ వ్యవస్థని అనేదానికి నిదర్శనమన్నారు.

దేశం గత కొన్నేళ్లుగా కార్పొరేట్ శక్తుల ఆధీనంలోకి వెళ్తోందని.. పేదలకు న్యాయం జరగాలంటే, ఉత్పత్తి సాధనాలు ప్రజల చేతుల్లోకి రావాలని, అదే నిజమైన సోషలిజమన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగం ఇచ్చిన హక్కులను అమలు చేయడమే కాకుండా, ఆర్థిక సదుపాయాలు సమానంగా పంచడం కూడా అవసరం కూనంనేని అన్నారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, ఈటీ బాల నరసింహా, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, జనసేవా దళ్ కన్వీనర్ పంజాల రమేష్, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వల్లివుల్లా ఖాద్రి, ధర్మేంద్ర పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ.203 కోట్లు జమ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 11:** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం తాజాగా రూ.202.93 కోట్లు విడుదల చేసింది. లబ్ధిదారులకు ప్రతి సోమవారం ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుండగా ఈ వారం 18,247 మంది లబ్ధిదారులకు నగదు జమ అయినట్లు స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి గౌతమ్ మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఆ ప్రక్రియలో భాగంగా నవంబరు 11వ తేదీ నాటికి పురోగతి సాధించిన మేరకు 18,247 మంది లబ్ధిదారులకు బిల్లులను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ వారం లబ్ధిదారులకు చేసిన చెల్లింపుల్లో బేస్ మెంట్ లెవల్ నిర్మాణాలు 4,615, రూఫ్ లెవల్ (గోడలు పూర్తి) అయిన 8,517, శ్లాబ్ వేసిన 5,115 ఇండ్లు ఉన్నాయని వివరించారు. ఈ పథకంలో భాగంగా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 2,33,069 ఇళ్ల నిర్మాణం ప్రారంభమైందని, మొత్తం రూ.2,900 కోట్ల చెల్లింపులు జరిగాయని పేర్కొన్నారు. వీటిలో బేస్ మెంట్ లెవల్ (బిఎల్) దాటిన ఇండ్లకు రూ.1610.79 కోట్లు, రూఫ్ లెవల్ (ఆర్ ఎల్) - రూ.716.91 కోట్లు, రూఫ్ క్యాస్టెడ్ (శ్లాబ్ పూర్తి -ఆర్ సి) అయిన ఇండ్లకు రూ.572.65 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంతవరకు 2,33,069 ఇండ్ల పనులు ప్రారంభం కాగా, వాటిలో బేస్ మెంట్ (బిఎల్) స్థాయిలో 90,613, గోడల నిర్మాణపు పూర్తి అయిన స్థాయిలో (ఆర్ ఎల్) 41,212 ఇండ్లు, శ్లాబ్ పూర్తి (ఆర్ సి) అయినవి 37,400 ఇండ్లు ఉన్నాయని మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతం తెలిపారు.

# డిసెంబరు 10 నుంచి 12 వరకు టిజి సెట్ పరీక్షలు

## 3 నుంచి హాల్‌టికెట్ల డౌన్‌లోడ్

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(టిజి సెట్)-2025 పరీక్షలను డిసెంబర్ 10 నుంచి 12 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లను డిసెంబర్ 3 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు టిజి సెట్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ బి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్, డిగ్రీ లెక్చరర్ అర్హత కోసం నిర్వహించే టిజి సెట్-2025 పరీక్షలను డిసెంబర్‌లో నిర్వహించనున్నట్టు తెలిపారు. డిసెంబర్ 10, 11, 12 తేదిల్లో నిర్వహించనున్నట్టు తెలిపారు. పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సిబిటి) విధానంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ ఏడాది కూడా టిజి సెట్ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీనే నిర్వహించనుంది. తదుపరి వివరాల కోసం టిజి సెట్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని మెంబర్ సెక్రటరీ శ్రీనివాస్ తెలిపారు.

# రేపటితో ముగియనున్న ఎస్ఎస్‌సి పరీక్ష ఫీజు గడువు

## అపరాధ రుసుంతో డిసెంబరు 19 వరకు అవకాశం

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో చేరిన విద్యార్థులకి సంబంధించి వచ్చే ఏడాది(2026) మార్చిలో జరగనున్న వార్షిక పరీక్షలకు సంబంధించిన ఫీజు చెల్లింపు గడువు రేపటి(గురువారం)తో ముగియనుంది. గత అక్టోబరు 30 నుంచి పరీక్ష ఫీజును స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. రేపటి(నవంబరు 13) వరకు అపరాధ రుసుం లేకుండా ఫీజును స్వీకరించనున్నట్టు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ గతంలో ప్రకటించారు. అపరాధ రుసుంతో డిసెంబరు 19 వరకు స్వీకరించనున్నారు. అపరాధ రుసుం రూ. 50తో ఈ నెల 15 నుంచి 29 వరకు, రూ. 200తో డిసెంబరు 2 నుంచి 11 వరకు, అపరాధ రుసుం రూ. 500తో డిసెంబరు 15 నుంచి 19 వరకు స్వీకరించనున్నారు.

# నక్కలగండి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలి

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**దేవరకొండ(పెద్దఅడిశర్లపల్లి), నవంబరు 11, ప్రభాతవార్త:** దేవరకొండ నియోజక వర్గంలో ఎస్ ఎల్ బి సి ప్రాజెక్ట్ పనులను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందినదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు, మంగళవారం నాడు దేవరకొండ నియోజకవర్గంలోని నక్కల గండి ప్రాజెక్టును, గురుకుల పాఠశాలను ఆమె సందర్శించి అక్కడ సమస్యలను విద్యార్థుల ద్వారా తెలుసుకోవడం జరిగింది, ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ దేవరకొండ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులను ఏర్పాటు చేయకుండా సమస్యల వలయంలో గురుకుల పాఠశాలను వదిలేయడం చాలా బాధాకరమని ఆమె అన్నారు, ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పాఠశాలలోకి మోకాళ్ళ లోతు నీళ్లు రావడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటన దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడంతోపాటు ఆమె డిమాండ్ చేశారు, అనంతరం నక్కల గండి ప్రాజెక్టును సందర్శించి అక్కడి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని నిర్వాసితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## బిసి గురుకుల డిగ్రీ కాలేజీలో బిఎస్‌సి(ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సుకు 14న కౌన్సెలింగ్

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాసంస్థల సొసైటీ ద్వారా పిజెటిఏయు అనుబంధ కళాశాలలో బిఎస్‌సి(హానర్స్) అగ్రికల్చర్ కోర్స్‌లో ప్రవేశం కోసం ఈనెల 14న కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు బిసి గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు తెలిపారు. బిసి గురుకుల డిగ్రీ కాలేజీలో బిఎస్‌సి(హానర్స్) అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 14న కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్టు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంజెపీ ద్వారా నిర్వహిస్తున్న ఈ కోర్సులో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ (పిజేటఏయు) ఆడిటోరియంలో నిర్వహించే కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని విద్యార్థులకు సూచించారు. అన్ని సర్టిఫికెట్స్ ఒరిజినల్, జిరాక్స్ కాపీలు తీసుకుని రావాలని మరిన్ని వివరాల కోసం అగ్రికల్చర్ యూనివర్సిటీతోపాటు, బిసి గురుకుల సొసైటీ వెబ్ సైట్ సందర్శించాలని సూచించారు.

## జల సంరక్షణ ప్రాజెక్టుల్లో తొలిస్థానంలో తెలంగాణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 11:** జల సంరక్షణ ప్రాజెక్టుల్లో తెలంగాణ తొలిస్థానంలో నిలిచిందని కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రకటించింది. జల్ సంచయ్ జన్ భాగీదారి 1.0 కింద 5.2 లక్షల టీఎంసీల నీటి సంరక్షణ నిర్మాణాలతో తెలంగాణ ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రంగా అవతరించిందని జల్ శక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్ వెల్లడించారు. అలాగే 4.05 లక్షల టీఎంసీల నీటి సామర్థంతో ఉన్న ప్రాజెక్టులతో ఛత్తీస్ గఢ్ 2వ స్థానంలో, 3.64 లక్షల నీటి సామర్థ్య ప్రాజెక్టులతో రాజస్థాన్ మూడవ స్థానంలో ఉందని తెలిపారు. జల్ శక్తి అభియాన్-క్యాచ్ ది రెయిన్ ప్రచారం కింద ఈ ఏడాది అవార్డులను అందిస్తున్నట్లు పాటిల్ ప్రకటించారు. నవంబర్ 18న జరిగే 6వ జాతీయ జల అవార్డుల కార్యక్రమంలో జలవనరులు, నదుల అభివృద్ధి, గంగా పునరుజ్జీవన శాఖ కార్యదర్శి వి.ఎల్. కాంతారావుతో కలిసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అవార్డులను ప్రదానం చేస్తారని తెలిపారు.

## ఎసిబికి చిక్కిన ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్

**ములుగు, నవంబరు 11, ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లా ములుగు పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ రాజుకు 50 వేలు రూపాయలు ఇచ్చి ఎస్ఐ విజయ్‌కుమార్‌కు అందజేస్తున్న క్రమంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుపడ్డారు.




లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడ్డ ఎస్ఐ విజయ్‌కుమార్

ప్రభుత్వం కేటాయించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇంటిలో వేరే వాళ్లు కబ్జాలోకి రాగా ఈ విషయంపై కోర్టుకు వెళ్లగా బాధితుల తరుపున కోర్టు ఆర్డర్ ఇవ్వగా దానిని తీసుకొని వచ్చి ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్‌కు కోర్టు ఆర్డర్లు అందజేసి న్యాయం చేయమని కోరగా ఆ ఇంటిని అప్ప చెప్పాలంటే లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో అంత డబ్బులు మా దగ్గర లేవు అని 50 వేలు ఇస్తామని మాట్లాడి ఏసీబీ ఆశ్రయించడంతో మంగళవారం సాయంత్రం ఏసీబీ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఏసీబీ డిఎస్పీ సుదర్శన్ తెలిపారు.

## త్వరలో మధ్యాహ్న భోజనంలో చేపల ఆహారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 11:** రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా చేపలను ఆహారంలో జత చేసి విద్యార్థులకు అందించే అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మత్స్య శాఖ క్రియాశీలకంగా మారేలా ప్రణాళికలు రచిస్తున్నామని వివరించారు. మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో మంగళవారం హెచ్ఐసిసిలో ఏర్పాటు చేసిన వరల్డ్ అక్వాకల్చర్ ఇండియా 2025 కాన్ఫరెన్స్‌కు ముఖ్యఅతిథిగా మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్ సందర్భంగా మత్స్య శాఖపై రూపొందించిన పాటను మంత్రి సమక్షంలో విడుదల చేశారు.

ప్రధానంగా ఈ సమావేశంలో మత్స్య సంపద, మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి పైన ప్రధాన చర్చ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి పరిశీలించారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మత్స్యకారుల కుటుం బానికి చెందిన వ్యక్తిగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో గర్వంగా ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నుండి ఇప్పటి వరకు మత్స్య శాఖను ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన వ్యక్తికి ఇవ్వలేదని, మొదటి సారిగా కాంగ్రెస్ ప్రభుత్వం తనకు మంత్రిగా అవకాశం ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. గతంలో నిర్వీర్యానికి గురైన మత్స్య శాఖను పునర్నిర్మాణం చేస్తూ నేను మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తొలి మంత్రివర్గ సమావేశంలోనే మత్స్య శాఖకు రూ.123 కోట్ల బడ్జెట్ కేటాయించిందని తెలిపారు.



## సంస్కరణలు, అభివృద్ధితో ముందుకుసాగే రాష్ట్రంగా తెలంగాణకు అవార్డు

### ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ రీఫార్మ్స్‌లో టాప్ అచీవర్‌గా గుర్తింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 11:** పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డిపిఐఐటి), భారత ప్రభుత్వం-రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను బలోపేతం చేయడానికి బిజినెస్ రిఫార్మ్స్ యాక్షన్ ప్లాన్(బిఆర్‌ఏపీ) 2024 అనే 7వ ఎడిషన్‌ను ప్రారంభించింది. విశిష్ట ప్రదర్శనకు గుర్తింపుగా, తెలంగాణ రాష్ట్రం బిఆర్‌ఏపీ 2024లో నాలుగు ప్రధాన (బిజినెస్ ఎంట్రీ, కన్‌స్ట్రక్షన్ పర్మిట్ ఎనేబ్లర్స్, సర్వీస్ సెక్టార్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) విభాగాల్లో టాప్ అచీవర్ గౌరవాన్ని సాధించింది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ మంగళవారం ఢిల్లీలో ఈ అవార్డును స్వీకరించారు. వ్యాపార సౌలభ్యాన్ని పెంపొందించడానికి విస్తృతమైన సంప్రదింపులు, వాటాదారుల అభిప్రాయాల ఆధారంగా రూపొందించిన బిఆర్‌ఏపీ 2024లో 434 రీఫార్మ్ పాయింట్లు ఉన్నాయి.

ఇవి కార్మిక చట్టాలు, భూసంవహన పరిపాలన, ఆస్తి రిజిస్ట్రేషన్, పెట్టుబడి సౌకర్యాలు, పర్యావరణ అనుమతుల వంటి కీలక అంశాలను కవర్ చేస్తాయి. బిఆర్‌ఏపీ 2024 మార్గదర్శకాల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాన సంస్కరణలను విజయవంతంగా అమలు చేయడమే కాకుండా, 13 శాఖల్లో 1,467 కాంప్లయెన్స్‌లను తగ్గించింది. దీని ద్వారా సమర్థవంతమైన పరిపాలన, పారదర్శకత, వ్యాపారానుకూల వాతావరణం పట్ల రాష్ట్రం కట్టుబాటు మరోసారి వెల్లడైంది. ఈ విశిష్ట ప్రదర్శనకు గుర్తింపుగా, తెలంగాణ రాష్ట్రం బిఆర్‌ఏపీ 2024లో నాలుగు ప్రధాన (బిజినెస్ ఎంట్రీ, కన్‌స్ట్రక్షన్ పర్మిట్ ఎనేబ్లర్స్, సర్వీస్ సెక్టార్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) విభాగాల్లో టాప్ అచీవర్ గౌరవాన్ని సాధించింది.

## రాయదుర్గ్‌లో చదరపు గజానికి రూ. 3,40,000 చొప్పున రికార్డు ధర!

### మునుపటి రికార్డు(చదరపు గజానికి.. 88,000) బద్దలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 11:** తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టిజిఐఐసి) హైదరాబాద్ నాలెడ్జ్ సిటీకి నడిబొడ్డున ఉన్న రాయదుర్గ్‌లో, వ్యూహాత్మకంగా కేటాయించిన సుమారు ఒక ఎకరం భూమి వేలాన్ని విజయవంతంగా ముగించింది. ఈ వేలంలో చదరపు గజానికి ..3,40,000 ల చొప్పున గణనీయమైన ధర పలికింది. చదరపు గజానికి ..3,40,000 ల ఈ చారిత్రాత్మక ధర, 2017లో (చదరపు గజానికి ..88,000) నమోదైన మునుపటి రికార్డును బద్దలు కొట్టింది. విజయవంతమైన ఈ వేలం, హైదరాబాద్‌ను అగ్రశ్రేణి పెట్టుబడి గమ్యస్థానంగా మరింత పటిష్టం చేస్తుంది. ఇక్కడ పరిమితంగా ఉన్న, అధికనాణ్యత గల స్థలాలకు అపారమైన విలువ లభిస్తుందని, ఇది తెలంగాణ ప్రభుత్వానికి విలువ చేకూరుస్తుందని రుజువు చేస్తోంది. టిజిఐఐసి విసి మేనేజింగ్ డైరెక్టర్ కె. శశాంక మాట్లాడుతూ, ఈ వేలంలో స్థిరంగా నమోదవుతున్న అధిక పనితీరు, ముఖ్యంగా బొటిక్ మల్టీ యూజ్ అభివృద్ధికి అనువైన ప్లాట్ల విషయంలో, హైదరాబాద్ ఆర్థిక వృద్ధి అసాధారణమైన లోతు పరిపక్వతను ప్రదర్శిస్తుంది. నగరంలోని అత్యంత వేగంగా విస్తరిస్తున్న అధిక రాబడినిచ్చే వ్యాపార కారిడార్‌లో ప్రధానమైన స్థలాలను దక్కించుకోవడానికి డెవలపర్లు వ్యూహాత్మకంగా ప్రీమియం చెల్లించి మరీ పెట్టుబడి పెడుతున్నారు అని వ్యాఖ్యానించారు. పారదర్శకమైన, పెట్టుబడిదారులకు అనుకూలమైన తెలంగాణను నిర్మించడంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు పరివర్తనాత్మక దృష్టికి ఈ వేలం చారిత్రాత్మక విజయం ఒక నిదర్శనం. రాయదుర్గ్‌లో జరిగిన ఈ కీలక ఒప్పందం, భారతదేశపు అగ్రగామి పెట్టుబడి కేంద్రంగా హైదరాబాద్ ఆధిపత్యాన్ని మరింత సుస్థిరం చేస్తూ, అపూర్వమైన విశ్వాసాన్ని మూలధనాన్ని ఆకర్షిస్తోంది ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండి తెలిపారు.

## తెలంగాణ ఎఐసిసి కో-ఇన్‌చార్జిగా సచిన్ సావంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 11:** పలు రాష్ట్రాలకు కాంగ్రెస్ (ఎఐసిసి) హైకమాండ్ కోఇన్చార్జులను నియమించింది. ఈ మేరకు మంగళవారం కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ కోఇన్‌చార్జిగా సచిన్ సావంత్(మహారాష్ట్రకు చెందిన సీనియర్ నాయకుడు) నియమితులయ్యారు. ప్రస్తుతం తెలంగాణ ఇన్‌చార్జిగా ఉన్న మీనాక్షి నట రాజన్‌కు సహాయకుడిగా సచిన్ పనిచేయనున్నారు. యువ నాయకత్వం, జాతీయ స్థాయిలో పార్టీపై నిబద్ధత చూపిన వ్యక్తిగా ఆయన గుర్తింపు పొం దారు. తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేత చేయడం, కేడర్‌ను సమన్వయం చేయడం లక్ష్యంగా ఆయన నియామకాన్ని హైకమాండ్ నిర్ణయించింది. ఒడిశా కోఇన్చార్జిగా జెట్టి కుసుమ్ కుమార్(తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నేత), మధ్యప్రదేశ్ కోఇన్చార్జిగా ఉషా నాయుడు లను ఏఐసీసీ నియమించింది. దీంతోపాటు హిమాచల్ ప్రదేశ్, హర్యానా, మధ్య ప్రదేశ్, తమిళనాడు, ఒడిశా, జార్ఖండ్, మణిపూర్, బిహార్, పంజాబ్, జమ్ము కశ్మీర్ రాష్ట్రాలకు కూడా కాంగ్రెస్‌కు కొత్త కోఇన్చార్జులను నియ మించింది.

## స్కూటర్లను ఢీకొన్న కంటైనర్

### చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై నెల్లూరు వద్ద ఘోర ప్రమాదం

### ముగ్గురు మృతి, నలుగురికి తీవ్రగాయాలు



ప్రమాదానికి కారణమైన కంటైనర్ లారీ

**నెల్లూరు క్రైమ్, నవంబరు 11, ప్రభాతవార్త:** నెల్లూరు నగర శివార్లలో చెన్నై కోలకతా 45వ నెంబర్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ముగ్గురు మరణిం చగా, మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఒకరి పరి స్థితి విషమంగా ఉంది. పోలీసుల కథనంతో పాటు సేకరించిన సమా చారం మేరకు చెన్నై వైపు నుండి కావలి వైపుగా వెళుతున్న చేపల కంటైనర్ లారీ నెల్లూరు ఎస్‌విజిఎస్ కళాశాల సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు క్రాస్‌చేస్తున్న ఒక మోటార్ సైకిలిస్టును తప్పించే క్రమంలో ఆదే రహదారిపై వెళుతున్న మరో రెండు స్కూటర్లను ఢీ కొట్టింది. అతి వేగంగా రోడ్డు పక్కన మొక్కజొన్న కంకులు అమ్ముతున్న మంజుల, పక్కనే కొబ్బరి బొండాలు అమ్ముతున్న మాలకొండయ్య పైకి దూసుకెళ్లింది. వారిద్దరితో పాటు అక్కడే కంకులను కొనుగోలు చేసేందుకు నిలబడి ఉన్న స్టోన్ హౌస్ పేట ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ఎలక్ట్రికల్ ఉద్యోగి అనిల్‌కు తీవ్ర గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో స్కూటర్‌పై వెళ్తున్న నగరంలోని సిరి గార్డెన్స్ ప్రాంతానికి చెందిన తండ్రి కొడుకులు షేక్ కాజా నజీమ్ మొహిదీన్ (70), షేక్ ముజాహిద్ అలీ (35), మరో బైక్‌పై వెళుతున్న అదే ప్రాంతానికి చెందిన వై సురేష్ (35)లు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదానికి కారణంగా భావిస్తున్న కోటి అనే బైకర్‌కు కూడా గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో బైక్‌లు, ఒక టాటా ఏస్ ఆటో, చక్రాల బండి ధ్వంసమయ్యాయి.

**రోడ్డు క్రాస్ చేస్తున్న బైకర్ వల్లే ప్రమాదం?**

వెనక వచ్చే వాహనాలను పరిశీలించకుండా జాతీయ రహదారిపై జంక్షన్ వద్ద రోడ్డు క్రాస్ చేస్తున్న కోటి అనే బైకర్ వలన ప్రమాదం చోటు చేసుకున్నట్లు, అదే సమయంలో అతివేగంతో వస్తున్న లారీ డ్రైవర్ బైకర్ను తప్పించే క్రమంలో మిగతా వారిపై విచక్షణ రహితంగా దూసుకెళ్లిపోవడంతో ఇంతటి విధ్వంసం జరిగినట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. రహదారి పక్కనే ఉన్న భారీ వృక్షం యొక్క కొమ్మలు విరిగిపోయాయి అంటే ప్రమాద తీవ్రత ఏస్థాయిలో ఉందో ఊహించవచ్చు.

## జూబ్లీహిల్స్ ఓటర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 11:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలింగ్ ముగిసిన అనంతరం ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. 'గత నెల రోజులుగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కోసం శక్తివంచన లేకుండా పనిచేసిన పార్టీ నేతలు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు. అధికార పార్టీ ఎన్ని దౌర్జన్యాలకు పాల్పడినా, భయభ్రాంతులకు గురిచేసినా బయటకు వచ్చి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదాలు' అని ఆయన పేర్కొన్నారు.

## నిఠారి వరుస హత్యలకేసులో నిందితుడు నిర్దోషి

### సుప్రీంకోర్టు సంచలన తీర్పు

**న్యూఢిల్లీ, నవంబరు 11:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నిఠారీ వరుస హత్యల కేసులో సుప్రీంకోర్టుసంచలన తీర్పు చెప్పింది. కేసులో నిందితుడిగా ఉన్న సురేంద్ర కోలి ని మంగళవారం నిర్దోషిగా ప్రకటించింది. నిందితుడిపై నేరారోపణలు రుజువు కానందున నిర్దోషిగా విడుదల చేస్తున్నామని చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్‌తో కూడిన త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది. ఆయనపై నమోదైన ఆఖరి కేసులో కూడా నిర్దోషిగా తేలడంతో సురేంద్ర దాదాపు 19 ఏళ్ల సుదీర్ఘ కాలం తర్వాత విడుదల కాబోతున్నాడు. నోయిడా సమీపంలోని నిఠారీ గ్రామంలో 2005-06 మధ్యకాలంలో చిన్నారులు, యువతులు అదృశ్యం కావడం తీవ్ర కలకలం రేపింది. ఫిర్యాదులను మొదట్లో పోలీసులు తేలికగా తీసుకున్నా.. బాధితుల సంఖ్య పెరుగడం, మీడియాలో వరుస కథనాలు రావడంతో తీవ్రంగా పరిగణించి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో 2006 డిసెంబర్ 29న ఒక ఘోరం వెలుగులోకి వచ్చింది. ఓ ఇంటి వెనుక ఉన్న మురికి కాలువలో ఎనిమిది మంది చిన్నారుల అస్థిపంజరాలు బయటపడ్డాయి. దాంతో ఈ కేసు దేశం దృష్టిని ఆకర్షించింది. అస్థిపంజరాలు బయటపడ్డ డ్రైయిన్‌ను ఆనుకుని వ్యాపారవేత్త అయిన మోనిందర్ సింగ్ పందేర్ ఇల్లు ఉంది. ముందుగా ఆ ఇంట్లో పనిచేసే సురేంద్ర కోలిని ప్రధాన అనుమానితుడిగా పేర్కొంటూ పోలీసులు అరెస్ట్ చేశారు. తర్వాత ఈ కేసు తీవ్రత దృష్ట్యా సీబీఐ చేతికి వెళ్లింది. 2007 నుంచి మూడేళ్లపాటు విచారణ జరిపిన సీబీఐ మోనిందర్‌తోపాటు సురేంద్ర కోలిని నిందితులుగా పేర్కొంది. చాక్లెట్లు చూపించి చిన్న పిల్లలను సురేంద్ర రప్పించేవాడని, మోనిందర్‌తో కలిసి హత్యాచారం చేసేవాడని అభియోగం నమోదు చేసింది. నిందితులపై నరమాంసం భక్షణ, ఆధారాలను ధ్వంసం చేసే ప్రయత్నం (అస్థిపంజరాలను కాలువలో పడేయడం) లాంటి అభియోగాలను కూడా మోపింది. విచారణ జరిపిన సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం నిందితులు ఇద్దరికీ మరణశిక్ష విధించింది. ఆ తర్వాత ఇద్దరూ రాష్ట్రపతి క్షమాభిక్ష కోసం ప్రయత్నించగా తిరస్కారం ఎదురైంది. అయితే 2023లో అలహాబాద్ హైకోర్టు కోలిని 12 కేసుల్లో, పందేర్‌ని రెండు కేసుల్లో నిర్దోషులుగా ప్రకటించింది. దాంతో అదే ఏడాది అక్టోబర్‌లో పందేర్ జైలు నుంచి విడుదలయ్యారు. దాంతో సీబీఐతోపాటు బాధిత కుటుంబాలు ఈ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. అయితే సుప్రీంకోర్టు ఈ ఏడాది జూలై 31వ తేదీన ఆ అప్పీల్‌ను తిరస్కరించింది. అలహాబాద్ హైకోర్టు తీర్పును సమర్థించింది. మరోవైపు 15 ఏళ్ల బాలికపై అత్యాచారం, హత్య కేసులో సుప్రీంకోర్టు విధించిన మరణశిక్ష రద్దు కోరుతూ సురేంద్ర కోలి క్యూరేటివ్ పిటిషన్ దాఖలు చేశాడు. మంగళవారం దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సరైన ఆధారాల లేవని, విచారణలో లోపాలు ఉన్నాయని పేర్కొంటూ కోలీ విడుదలకు ఆదేశాలు ఇచ్చింది.





## యూసుఫ్‌గూడలో తీవ్రఉద్రిక్తత

### బిఆర్ఎస్ నేతలను అదుపులోకి తీసుకొన్న పోలీసులు

### మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి గాయాలు

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), నవంబరు 11, ప్రభాతవార్త:** యూసుఫ్‌గూడలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. యూసుఫ్ గూడలోని ఒక ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ శ్రేణులు రిగ్గింగ్ చేయడానికి సిద్దంగా ఉన్నారని తెలుసుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, కార్పొరేటర్ సామల హేమ తదితరులతో కలిసి అక్కడికి చేరుకున్నారు. అదే సమయంలో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ శ్రేణులు సైతం అక్కడికి చేరుకున్నారు. దీంతో ఇక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.



దొంగ ఓటు వేసిన మహిళను అదుపులోకి తీసుకొన్న పోలీసులు

ఒకరినొరు నెట్టుకున్నారు. ఈ క్రమంలోనే నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని నెట్టివేయడంతో గాయలయ్యాయి. అదే సమయంలో అక్కడికి చేరుకున్న జాయింట్ కమిషనర్(ట్రాఫిక్) జోయల్ డేవిస్ ఫంక్షన్ హాల్‌లో ఉన్నది కళకారులుగా గుర్తించారు. ఈ క్రమంలోనే పోలీసులు అక్కడున్న బీఆర్ఎస్ నేతలను అక్కడి నుంచి పంపించారు. దొంగ ఓట్లు వేయించడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తుందని, అందులో భాగంగానే వీరందరిని ఇక్కడ పెట్టినట్లు బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపించాయి. తాము ఫిర్యాదు చేస్తుంటే పోలీసులు కాంగ్రెస్‌కు మద్దతు పలుకుతున్నారని, తమనే అరెస్ట్ చేస్తుంన్నారంటూ కార్పొరేటర్ సామల హేమ ఆరోపించారు. ఇదేమి ప్రజాస్వామ్యం అంటూ ప్రశ్నించారు. అనంతరం బీఆర్ఎస్ శ్రేణులు నడుచుకుంటూ యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు మీదుగా వెళ్తుండగా అక్కడే ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దకు చేరుకొనేసరికి ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకొంది. కాంగ్రెస్ శ్రేణులు సైతం అక్కడ పెద్దఎత్తున ఉండటంతో ఇరువర్గాల మధ్య మాటల యుద్దం పెరిగిపోయింది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలను శాంతిపజేయడానికి ప్రయత్నించారు. ఒకరికొకరు చెప్పులు చూపించుకున్నారు. పార్టీల పేరుతో నినాదాలు చేశారు. అదే సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ తండ్రి రౌడీషీటర్ అయిన చిన్న శ్రీశైలం యాదవ్ తన అనుచరులతో కలిసి అక్కడికి చేరుకున్నారు. దీంతో ఇక్కడ మరింత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అదే సమయంలో తమతో వచ్చిన ఒకరిపై శ్రీశైలం యాదవ్ చేయి చేసుకున్నారు. పోలీసులు శ్రీశైలం యాదవ్‌తో పాటు అతని కుమారుడు వెంకట్‌యాదవ్‌ను అక్కడి నుంచి పంపించారు. కాగా బీఆర్ఎస్ శ్రేణులు యూసుఫ్‌గూడ చెక్‌పోస్టులోని బెటాలియన్ సమీపంలో బైఠాయించాయి. ఈ సందర్భంగా మాగంటి సునీత మాట్లాడుతూ నియోజకవర్గం మొత్తం కాంగ్రెస్ రిగ్గింగ్‌కు పాల్పడిందని, దొంగ ఓట్లు వేయించిందని, రీ పోలింగ్ నిర్వహించాలంటూ డిమాండ్ చేశారు. కాగా ఆందోళన తీవ్రతరమవుతున్న నేపథ్యంలో పోలీసులు వారిని అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు. కార్యకర్తలను అక్కడి నుంచి పంపించారు. ఇదిలా ఉండగా షేక్‌పేట ప్రాంతంలోనూ దొంగ ఓట్లు వేయడానికి వచ్చిన వారిని బీఆర్ఎస్ శ్రేణులు అడ్డగించాయి. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ అక్కడున్న పోలీసులను నిలదీశారు. ఈ క్రమంలోనే పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తలపై లాఠీఛార్జి చేశారు. దీంతో మాగంటి గోపీనాథ్ కుమార్తె అక్షర, కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ ఇదేమి రాజ్యమంటూ పోలీసులను ప్రశ్నించారు. ఇక బోరబండలో లక్ష రూపాయల నగదును పోలింగ్ కేంద్రం వద్ద పంచుతుండగా అక్కడున్న వారు పట్టుకొనేందుకు ప్రయత్నించగా లక్ష రూపాయలను అక్కడ విసిరేసి ఆయా వ్యక్తి పరారయ్యాడు. కాగా ఈ డబ్బు మీదంటే మీదంటూ ప్రధాన పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. అమరావతి పబ్లిక్ స్కూల్‌తోపాటు మరో పోలింగ్ కేంద్రంలో కేవలం కలర్ జిరాక్స్‌తో గుర్తింపు కార్డులు తీసుకొచ్చి ఓట్లు వేయడంతో బీఆర్ఎస్ శ్రేణులు వారిని పట్టుకొన్నారు. అసలు లోపల ఎన్నికల అధికారులు ఎలా అనుమతించారంటూ ప్రశ్నించారు.

## వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తా

### రూ. 200 కోట్లతో ప్రార్థనా మందిరాలు, షాదీఖానాల పునరుద్ధరణ

### మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో ఎపి సిఎం చంద్రబాబు

### ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి అవార్డుల ప్రదానం

**విజయవాడ, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** మైనారిటీ సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మైనారిటీలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు యువతకు నైపుణ్య శిక్షణ ద్వారా ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమదినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఎం చంద్రబాబు హాజరయ్యారు. భారత రత్న మౌలానా అబుల్ కలామ్ అజాద్ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "దేశభక్తికి చిరునామా మౌలానా అబుల్ కలామ్ అజాద్. ఆయన దేశంలో నాలెడ్జ్ ఎకానమీకి నాంది పలికారు. దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా ఎన్నో సేవలు అందించారు. 1951లో మొదటిగా ఐఐటీ స్థాపించారు. అజాద్ స్ఫూర్తితోవిద్యారంగంలో సంస్కరణలు తెస్తున్నాం. టీడీపీ హయాంలోనే ఉమ్మడి రాష్ట్రంలో ఉర్దూ వర్సిటీపెట్టాం. రాష్ట్ర విభజన తర్వాత కర్నూలులో ఏర్పాటు చేశాం. ఒకప్పుడు మైనారిటీ సోదరులు మక్కాకు వెళ్లేందుకు బెంగళూరు, ముంబయి వెళ్లేవారు. హైదరాబాద్‌లో అసెంబ్లీకి ఎదురుగా హజ్ హౌస్ కట్టి అక్కడి నుంచి విమానంలో మక్కా పంపాం. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ ఏర్పాటు ఘనత టిడిపిదే. ఆనాడు దూరదృష్టితో హైదరాబాద్ అభివృద్ధికి తీసుకున్న చర్యలతో చాలా మంది ముస్లింలు లబ్ధి పొందారు" అని సీఎం చంద్రబాబు అన్నారు.

**సంక్షేమంలో మైనారిటీలకు ప్రాధాన్యత**

"2025-26 బడ్జెట్‌లో మైనారిటీల సంక్షేమానికి రూ.5,434 కోట్లు కేటాయించాం. ఎన్నికల్లో హామీ మేరకు సూపర్ సిక్స్ అమలు చేశాం. మైనారిటీలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్లు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం చేస్తున్నాం. మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చాం. 175 మందిని డీఎస్సీ ద్వారా ఉర్దూ ఉపాధ్యాయులుగా నియమించాం. పీఎం వికాస్ పథకం కింద రూ.11 కోట్లతో 1,500 మందికి నైపుణ్య శిక్షణ ప్రారంభించాం. రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేసి మైనారిటీ ఆడపిల్లలకు ఇంటర్ వరకూ ఉచితంగా చదివిస్తున్నాం. ఇమామ్‌లకు రూ.10,000, మోజన్లకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నాం. హజ్ యాత్రికుల కోసం ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున ఆర్థికసాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో నిలిచిన వెయ్యికి పైగా మసీదులు, చర్చి, షాదీఖానాలు, కమ్యూనిటీ హాళ్లనిర్మాణం, పునరుద్ధరణకు రూ.200 కోట్లు మంజూరు చేస్తాం. వక్ఫ్ ఆస్తులను రక్షిస్తున్నాం. అర్హత కలిగిన ఇమామ్‌లందరినీ ప్రభుత్వ ఖాజీలుగా నియమిస్తాం. నూర్ బాషా కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ఖర్చు చేస్తాం" అని సీఎం తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక.. రూ. 500 కోట్ల భారీ బెట్టింగ్!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 11:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలపై భారీ స్థాయిలో బెట్టింగులు జరిగాయి. దాదాపు 500 కోట్ల రూపాయల బెట్టింగ్‌లు జరిగినట్లు తెలుస్తోంది. గెలుపుతో పాటు మెజార్టీపై కూడా బెట్టింగ్‌లు వేసినట్లు సమాచారం. బిహార్ ఎన్నికలపై కూడా బెట్టింగ్ రాయుళ్లు బెట్టింగ్‌లు కాశారు. ఎగ్జిట్ పోల్స్ నేపథ్యంలో బెట్టింగ్‌లు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను అన్ని ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. హోరాహోరీగా ప్రచారం చేశాయి. ఆయా పార్టీల్లోని హేమాహేమీలు ప్రచారంలో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం వ్యక్తిగత విమర్శలతో యుద్ధాన్ని తలపించింది. ఇక, అధికార పార్టీ నుంచి మంత్రులతో పాటు ముఖ్యమంత్రి కూడా ప్రచారంలో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన పోలింగ్ మంగళవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ముగిసింది. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా ఉన్న ప్రజలు ఎంతగానో ఎదురు చూస్తున్న ఎగ్జిట్ పోల్స్ నివేదికలు సాయంత్రం 6.30 గంటల ప్రాంతంలో బయటకు వచ్చాయి. ఎక్కువ శాతం ఎగ్జిట్ పోల్స్ అధికార కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాయి. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని స్పష్టం చేశాయి.

# నేడు రాయచోటి నియోజకవర్గంలో ఎపి సిఎం పర్యటన

**కడప, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం రాయచోటి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. రాష్ట్ర రవాణా, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సొంత మండలం చిన్నమండెం మండలంలో ఆయన పర్యటిస్తారు. ఉండవల్లి లోని నివాసం నుంచి ఉదయం 9.10 గంటలకు బయలుదేరి 10:40 గంటలకు దేవగుడి పల్లెలో ఏర్పాటుచేసిన హెలి పాడ్ వద్దకు చేరుకుంటారు. అనంతరం ఇదే గ్రామంలో గృహప్రవేశాలలో సీఎం పాల్గొం టారు. 11:50 గంటలకు చిన్నమండెం లోని ప్రజా వేదిక వద్దకు చేరుకుంటారు. ప్రజా వేదిక సభలో ప్రజలతో మాట్లాడి ప్రజల నుంచి ఫిర్యా దులు స్వీకరిస్తారు. పీఎంఏవైహెచ్2 కింద పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేస్తారు. తర్వాత 2.30 గంటలకు పార్టీ క్యాడర్ తో సమావేశమవుతారు. నాలుగు గంటలకు సమావేశం ముగుస్తుంది. 4.10 నిమి షాలకు బయలుదేరి 4:25 నిమిషాలకు కడప ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు. కడప నుంచి సీఎం వైజాగ్‌కు బయలుదేరి వెళ్తారు. సీఎం పర్యటన ఏర్పడను రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ దగ్గరుండి పర్యవేక్షి స్తున్నారు.

# గోదావరి పుష్కరాలు-2027 కోసం కార్యదర్శుల బృందం

**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** గోదావరి పుష్కరాలు- 2027 కోసం కార్య దర్శుల బృందాన్ని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. 11శాఖల కార్యదర్శులతో ఈ కమి టీని ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొ న్నారు. దేవాదాయ, జలవనరుల, హోమ్, పుర పాలక, రెవెన్యూ, పర్యాటక, రోడ్లు, భవనాలు, వైద్యారోగ్య, పంచాయతీరాజ్, ఇంధన, ఆర్థికశాఖ కార్యదర్శులు ఈ కమిటీలో ఉంటారని వెల్లడించింది. మంత్రుల బృందం తీసుకున్న నిర్ణయాల ప్రకారం, రాబోయే గోదా వరి పుష్క రాలు సజావుగా, సమర్థవంతంగా నిర్వహిం చడానికి వీరు విధానాలు, వ్యూహాలు రూపొం దిస్తారని తెలిపారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్‌ను గోదావరి పుష్కరాలకు ప్రత్యేక అధికారిగా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సిఎస్ విజయా నంద్ ఉత్తర్వులిచ్చారు.

## విపత్తుల బాధితులను ఆదుకునేందుకు యువ ఆపద మిత్ర

**విజయవాడ, నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** విపత్తులు సంభవించినప్పుడు బాధితులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం యువ ఆపదమిత్ర పథకం ప్రారంభించిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి ప్రఖర్‌జైన్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విపత్తులు సంభవించిన సందర్భాల్లో సహాయం అందించడం, ప్రథమ చికిత్స అందించడంతోపాటు వెంటనే రక్షణ చర్యలు చేపట్టేలా సామర్థ్యాలను పెంపొందిం చడమే యువ ఆపదమిత్ర పథకం లక్ష్యమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఒడిశా రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఐదు రాష్ట్రాలకు చెందిన వాలంటీర్లకు యువ ఆపదమిత్ర పథకం ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిం దన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 52 మంది వాలంటీర్లను గుర్తించి వారికి 21 రోజులు శిక్షణ ఇచ్చారని తెలిపారు. వాలంటీర్లు విపత్తుల సమయంలో ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, పోలీస్, అగ్నిమాపక దళాలకు అండగా నిలిచేలా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.



# పెత్తందారులకు ప్రయోజనం కోసమే అసైన్డ్ చట్టాన్ని సవరించారు

## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం

**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** పెత్తందారులకు ప్రయోజనం లభించే విధంగా ఏపీ మంత్రివర్గ సమావేశం 9/77 అసైన్డ్ చట్టాన్ని సవరించిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం విమర్శించింది. దళితులు, బలహీనవర్గాలకు చెందిన అసైన్డ్ భూములను అక్రమంగా, దౌర్జన్యంగా ఆక్రమించుకున్న పెత్తందారులకు దొడ్డిదారిన 99 ఏళ్ల పాటు లీజుకు ఇవ్వడానికే ఈ సవరణ అని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆరోపించారు. ఆక్ర మణకు గురైన 13 లక్షల అసైన్డ్ భూములను 99 ఏళ్లపాటు పెద్దలకు కట్టబెట్టేందుకు మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయాన్ని వెం టనే ఉపసంహరిం చుకోవాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరిం చారు.

# దేశంలో వరుసగా వెలుగు చూస్తున్న ఉగ్ర కుట్రలు

## తొలిసారిగా ఉగ్రవాదుల బృందంలో వైద్యుల చేరిక

## మళ్లీ మొదలైన ఆత్మాహుతి దాడి పరంపర

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** దేశంలో వరుసగా వెలుగు చూస్తున్న ఉగ్ర కుట్రలు యావత్ దేశాన్ని కలవరపాటుకు గురిచేస్తు న్నాయి. ఈ ఏడాది మార్చి నెలలో తెలుగు రాష్ట్రాల్లో వరుస పేలుళ్లకు కుట్ర పన్నిన కేసులో హైదరాబాద్‌కు చెందిన సమీర్ అహ్మద్, విజ యనగరంవాసి సిరాజ్ ఉర్ రహమాన్‌లు అరెస్టవడం తెలిసిందే. వీరి వద్ద నుంచి పేలుడు పదార్థాలను కూడా జప్తు చేశారు. అప్పటి నుంచి దేశంలో ఎక్కడో ఒకచోట ఉగ్ర కుట్రలు రట్టవు తూనే వున్నాయి. సిరాజ్, సమీర్‌ల వెనుక ఐసిస్ హస్తంవున్నట్లు తేలింది. దీని తరువాత ఎపిలోని అనంతపురంలో ఐసిస్‌కు చెందిన మరో ఉగ్రవాది అరెస్టయ్యాడు. తాజాగా గుజరాత్‌లో నలుగురు ఐసిస్ ఉగ్రవాదులు అరెస్టవగా ఇందులో హైదరా బాద్‌కు చెందిన ఓ వైద్యుడు వుండడం తెలి సిందే. వీరి వద్ద నుంచి ఆయుధాలు, పేలుడు పదార్థాలను జప్తు చేశారు. ఈ బృందంలోని హైదరాబాద్ వైద్యుడు డాక్టర్ అహ్మద్ మొహి యుద్దీన్ సయ్యద్ జనావాస ప్రాంతాలలో నీళ్ల ట్యాంకుల్లో విషయం కలిపి సామూహికంగా ప్రజలను అంతమొందించాలని కుట్ర పన్నినట్లు వార్తలు వస్తుండగా వీటిని పోలీసులు ధృవీక రించలేదు. చైనాలో వైద్య విద్యను అభ్యసించిన ఇతను శివారులోని రాజేంద్రనగర్‌లో వుంటు న్నాడు. ఈ కుట్ర తరువాత తాజాగా సోమవారం ఐఎస్ఐ ప్రేరేపిత ఉగ్రవాదుల భారీ కుట్రను పోలీసులు భగ్నం చేశారు. ఈ సంద ర్భంగా తొమ్మిది మంది అరెస్టవగా ఇందులో ముగ్గురు వైద్యులున్నారు. వీరిలో ఒక మహిళా వైద్యురాలు కూడా వుంది. ఈమె పాక్ కేంద్రంగా పనిచేస్తున్న జైష్ ఏ మహమ్మద్ త రఫున మహిళా కమాండర్‌గా వ్యవహరిస్తోందని వెలు గులోకి వచ్చింది. దేశంలో ఉగ్రవాద కార్యకలా పాల నిర్వహణలో ఒక మహిళా వైద్యురాలు కమాండర్‌గా వుండడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. యుపిలోని లక్నోకు చెందిన షహీన్ షహీద్‌గా ఈమెను గుర్తించారు. ఈమెతో పాటు జమ్మూ కాశ్మీర్‌కు చెందిన మరో ఇద్దరు వైద్యులు కూడా ఉగ్రకుట్ర కేసులో అరెస్టు చేశారు. ఈ ఘటన జరిగిన కొన్ని గంటల తరువాత దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట వద్ద కారు బాంబు పేలుడు సంభవించింది. ఈ పేలుడులో 12 మంది మరణించగా 20 మందికి పైగా గాయ పడ్డారు. ఈ పేలుడుకు ఆత్మాహుతి కారణమని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఆత్మాహుతికి పాల్పడ్డ నిందితుడిని జైష్ ఏ మహమ్మద్‌కు చెందిన ఉగ్రవాది కాశ్మీర్‌లోని పుల్వామా నివాసి అయిన డాక్టర్ ఉమర్ నబీగా అనుమానిస్తు న్నారు. ఇంతకు ముందు హైదరాబాద్‌లోని బేగంపేట్‌లో వున్న టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై 2005లో ఆత్మాహుతి దాడి, ఆ తరు వాత 2019ఫిబ్రవరిలో సిఆర్‌పిఎఫ్ సిబ్బంది వెళు తున్న బస్సుపై ఆదిల్‌దార్ అనే ఉగ్రవాది ఆత్మా హుతి దాడికి పాల్పడ్డాడు. ఆ తరువాత దేశంలో మళ్లీ ఆత్మాహుతి దాడి జరగడం ఇదే తొలిసారి.

# 'సిట్'ముందుకు కల్తీనెయ్యి సూత్రధారులు

## అంతా ధర్మకర్తలమండలి ఆదేశాల మేరకేనని చెప్పిన మాజీ ఇఒ

## ధర్మారెడ్డిని సుదీర్ఘంగా విచారించిన అధికారులు

### 15న మాజీ ఛైర్మన్ సుబ్బారెడ్డి



**తిరుపతి,నవంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీలో 2020-24 మధ్యకాలంలో కల్తీనెయ్యి సరఫరా, ఉపయోగిం చారనే కేసులో సిబిఐ సిట్ విచారణకు మం గళవారం మాజీ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి హాజ రయ్యారు. ఉదయం 11గంటల సమయంలో ఓ ప్రైవేట్‌కారులో అలిపిరిలోని పాత ఎస్వీబిసి కార్యాలయం ప్రాంగణంలోని సిట్ తాత్కాలిక కార్యాలయం చేరుకున్నారు. కారులోంచి దిగిన ధర్మారెడ్డి మీడియా కంటపడకుండా సిట్ అధికారులు చర్యలు తీసుకున్నారు. మధ్యాహ్నం 1.30గంటల వరకు సిట్ డిఐజి మురళీరంభ పలు ప్రశ్నలు సంధించి వివరాలు రాబట్టినట్లు తెలుస్తోంది. 2019వ సంవత్సరంలో రాష్ట్రం లో వైసిపి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత కేంద్రసర్వీసుల నుండి ధర్మారెడ్డిని టిటిడి అదనపు ఇఒగా డిప్యూటేషన్‌పై తీసుకువచ్చారు. అప్పటి సిఎం జగన్మోహన్‌రెడ్డికి అత్యంత విశ్వాసపాత్రుడుగా మెలగడంతో కొంతకాలానికి టిటిడి ఇఒగా కూడా ఈయనకే బాధ్యతలు అప్పగించారు. ఆయన ఇఒగా పనిచేసిన హయాంలో టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్‌గా జగన్ బాబాయి వైవి సుబ్బారెడ్డి ఛైర్మన్‌గా జంబో పాలకమండలి కొనసాగింది. ఆ కాలంలో తిరుమలకు 2020 నుండి 2024 మేనెల వరకు నెయ్యి సరఫరాచేసేందుకు టెండర్లు పిలవడం, పాల్గొన్న సంస్థలు, వాటికి నెయ్యి సరఫరాకు సామర్థ్యం ఉందా, ఎంతవరకు టెండర్లు దక్కించుకుని ఎంతకాలం సరఫరా చేశారు అనే వివరాలు ధర్మారెడ్డిని అడిగి సమా ధానాలు రాబట్టారనేది తెలుస్తోంది. కల్తీనెయ్యి సరఫరా జరిగినా, లడ్డూల నాణ్యత లేదని, ఒకరకమైన వాసన వస్తోందని అప్పట్లోనే భక్తుల నుండి పెద్దసంఖ్యలో ఫిర్యాదులు వచ్చినా ఎందుకు తనిఖీ చేయలేదని ప్రశ్నించినట్లు సమాచారం. అయితే అంతా నాణ్యతతోనే తయారైందని తెలిపినట్లు ,కరోనా సమయంలో కూడా నిబంధనలు పాటించి లడ్డూలను తయా రుచేశామని సమాధానమిచ్చినట్లు తెలుస్తోంది. ఈ వివరాలన్నీ సిట్ వీడియోరికార్డు చేసినట్లు ఉంది. అదేగాక పవిత్రంగా భావించే తిరుమల లడ్డూప్రసాదాల తయారీకి ఎంత కాలంగా కల్తీనెయ్యి వినియోగించారు?అసలు నెయ్యిసర ఫరాకు టెండర్లు చేజిక్కించుకున్న సంస్థలకు బదులు నెయ్యి కాంట్రాక్టర్ల స్థానంలో ఇతరులు సరఫరా చేసినా ఎందుకు ప్రశ్నించలేకపో యారనేది సిట్ కీలక సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఏఆర్ డైరీ నుండి నాణ్యత నెయ్యి వచ్చిందా లేదా ఎందుకు తనిఖీ చేయించలేదనే కోణంలో సిట్ వివరాలు రాబట్టింది. ఇంత దారుణానికి ఎవరు పాల్పడ్డారనే అంశంలో ,లడ్డూతయారీలో నెయ్యి,ముడిసరుకులు శనగపండి, యాలకులు, జీడిపప్పు,ఎండుద్రాక్ష నాణ్యత ఉన్న వాటిని ఎక్కడ నుండి దిగుమతిచేసుకున్నానే వివరాలు సిట్ రాబట్టింది. నెయ్యినాణ్యతలేదని దీనివల్లే ఐదేళ్ళు లడ్డూలు నాణ్యతలేదని కీలకంగా పోటు వైష్ణవబ్రాహ్మణులు సమాచారం కూడా ధర్మారెడ్డిముందు వుంచారు. కొన్నిటికీ సమా ధానాలు దాటవేశారని తెలుస్తోంది. మీ హయాం లో 2023 డిసెంబర్‌నెల నుండి2024 మేనెల వరకు టిటిడికి నెయ్యిసరఫరా చేయడానికి టెండర్లులో పాల్గొన్న సంస్థలు, సరఫరా చేసిన సంస్థలు, వారు చేసిన కల్తీ బాగోతం వివరాలను కొన్ని ఆధారాలతో చూపి సమాధానాలు రాబట్టారని తెలుస్తోంది.

ఇప్పటికే పలువురు పాత్రధారుల రిమాండ్ రిపోర్టు మేరకు ఉన్న సమాచారంతో సిట్ విచారణ చేయడం చివరకు టిటిడిలో బోర్డునే (పాలకమండలి)సుప్రీమ్ అని, బోర్డు చెప్పినట్లు చేయడం అధికారుల బాధ్యత అని సిట్‌కు పూర్వ ఇఒ ధర్మారెడ్డి సమాధానాలు ఇవ్వడంతో కొంత ఆశ్చర్యంచెందారు. అయితే ఈ కల్తీనెయ్యి వ్యవహారంపై మరికొంత సమాచారం రెండవరోజు నేడు కూడా ధర్మారెడ్డిని విచారణ చేసే అవకాశం ఉందని తెలిసింది. మరీ నేడు ఆయన నుండి ఎలాంటి సమాచారం సేకరిం చనుంది, తదుపరి చర్యలు తీసుకుంటుందా అనేది ఉత్కంఠరేపుతోంది. ఇదే కల్తీనెయ్యి కేసులో 13వతేదీ గురువారం విచారణకు రావాలని సిట్ అధికారులు టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి నోటీసులివ్వడం సంచలనంగా మారింది. కానీ నోటీసులందుకున్న ఆయన 15వతేదీ శనివారం విచారణకు వస్తానని సమాధానమిచ్చారు.

### సనాతన ధర్మాన్ని, హిందువుల మనోభావాలను పరిరక్షించేందుకు

# ప్రత్యేక బోర్డు అవసరం: డిసిఎం పవన్ కల్యాణ్

## తిరుపతి లడ్డూను స్వీట్‌గా భావించకూడదు



**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మాన్ని, హిందువుల మనోభావాలను పరిరక్షించేందుకు ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు అనేది ఉంటే కొన్ని అరాచకాలను అదుపు చేయగలమన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రపంచవ్యాప్త హిందూ సమాజానికి కేవలం పుణ్యక్షేత్రం మాత్రమే కాదని, అదొక పవిత్రమైన ఆధ్యాత్మిక గమ్యస్థానం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, "తిరుపతి లడ్డూ కేవలం ఒక స్వీట్ కాదు, అది మనందరి ఉమ్మడి భావోద్వేగం. స్నేహితులు, కుటుంబ సభ్యులు, చివరికి అపరిచితులతో కూడా మనం ఆ ప్రసాదాన్ని పంచుకుంటాం. ఎందుకంటే, అది మన సామూహిక విశ్వాసానికి, ప్రగాఢ భక్తికి ప్రతీక" అని వివరించారు. ఏటా సగటున 2.5 కోట్ల మంది భక్తులు తిరుమలను సందర్శిస్తారని గుర్తుచేశారు. మా విశ్వాసానికి రక్షణ, గౌరవం ఇవ్వడంలో రాజీ పడకూడదు అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అంతకు ముందు, నటుడు ప్రకాశ్ రాజ్ సోషల్ మీడియా లో తిరుపతి లడ్డూ అంశంపై తనదైన శైలిలో స్పందించారు. 'పాలు లేని కల్తీ నెయ్యిలో మతో న్మాదాన్ని కలపకుండా, కల్తీ రాజకీయం చేయ కుండా ఇప్పటికైనా తప్పు చేసిన వాడిని శిక్షించే పని చూడండి' అంటూ ట్వీట్ చేశారు.

# సత్యసాయి శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

## 10లక్షల మంది భక్తులు హాజరవుతారని అంచనా , అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి: మంత్రి అనగాని

**శ్రీసత్యసాయి జిల్లా , నవంబరు10 ప్రభాత వార్త ప్రతినిధి :** భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలను గ్రాండ్ సక్సెస్ చేసే విధంగా అధికారు లందరు సమన్వయంతో కృషి చేయాలని మంత్రుల కమిటీ ఛైర్మన్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మంత్రుల కమిటీ ఛైర్మన్ రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్య ప్రసాద్ తో పాటు వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ , దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో పుట్టపర్తి శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకుని అక్కడ నుండి ప్రత్యేక వాహన శ్రేణిలో శాంతిభవన్ చేరుకున్నారు. శాంతిభవన్లో సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ తో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి, స్థానిక శాసన సభ్యురాలు పల్లెసింధూరరెడ్డి, మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీమంత్రిపల్లె రఘునాథ్ రెడ్డి, స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ ఎండి సంపత్, ప్రత్యేక ప్రధానకార్యదర్శిలు కృష్ణ బాబు, అజయ్ జైన్ కలెక్టర్ శ్యాంప్రసాద్ ఎస్పి సతీష్ కుమార్, డిఐజి షిమోషి, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏర్పాట్లను వివరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

లతో శాంతిభవన్లో శత జయంతి ఉత్సవాలపై సమీక్షించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ రానున్న నేపథ్యంలో భద్రత ఏర్పాట్లతో పాటు పట్టణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలు ప్రభుత్వం చేస్తున్న పనులపై ట్రస్టు ప్రతినిధులతో దాదాపు గంట సేపు చర్చించారు. అనంతరం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో అంత తిరిగి పరిశీలించారు. అనంతరం సాయి ఆరామంలో విలేకరులతో మాట్లాడుతూ, భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం మన అదృష్టంగా భావించాలని కార్యక్రమాలకు ప్రధానిమోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, లతోపాటు ముఖ్యమంత్రులు రాష్ట్ర గవర్నర్లు, కేంద్ర,రాష్ట్ర మంత్రులతో పాటు ఇతర దేశాలకు చెందిన ప్రతినిధులు శతజయంతి ఉత్సవాలలో పాల్గొన్న నున్నందున వారికి వసతి ఏర్పాట్లతో పాటు భద్రతను కల్పించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు ఈ ఉత్సవాలకు దేశ విదేశాల నుండి దాదాపుగా 10 లక్షల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేయడం జరిగిందన్నారు. అందుకు తగ్గట్టుగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నవంబర్ 13 నుండి 17 వ తేదీ వరకు ప్రతిరోజు 40 వేల మంది భక్తులు పుట్టపర్తికి రానున్నట్లు ఆయన తెలిపారు. నవంబర్ 17 నుండి 23 వరకు రోజుకు లక్షల మంది భగవాన్ బాబా వారి శతజయంతి ఉత్సవాలలో పాల్గొననున్నట్లు అంచనా కలదన్నారు. 19వ తేదీ హిల్ వ్యూ స్టేడియంలో జరిగే ప్రధాని మోడీ సభలో దాదాపు రెండున్నర గంటలపాటు గడపనున్నారన్నారు.

# కర్నూల్ డీఐజీ కోయ ప్రవీణ్ వేధింపులపై డిజిపికి నోటీసు

## నెలలోగా నివేదిక పంపాలని ఆదేశాలు

**రాజంపేట, నవంబరు 11 ప్రభాతవార్త:** కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, మరికొందరు పోలీసు అధికారులు తమను వేధిస్తున్నారంటూ టి. సుధా మాధురి అనే మహిళ జాతీయ ఎస్సీ కమిషన్ చేసిన ఫిర్యాదు (ఏపీ సిఆర్/బిఇ/ ఎపి/2025/314043) మేరకు సమగ్ర నివేదిక పంపాలని కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు రాష్ట్ర డిజిపికి నోటీసులు జారీ చేశారు. పోలీసులు నిర్బంధించి తమ చేత బలవంతంగా తానా మాజీ అధ్యక్షుడు వేముల సతీష్‌కు అనుకూలంగా వీడియో రికార్డు చేయించారని సుధా మాధురి ఫిర్యాదులో పేర్కొన్నారు. రాజంపేట టౌన్ సీఐ నాగార్జున, టౌన్ ఎస్సై, ముగ్గురు కానిస్టేబుళ్ళు, ఓబులవారిపల్లె ట్రైనీ మహిళా ఎస్సై పై ఫిర్యాదులో పేర్కొన్నారు. తన భర్త మీద కేసు రిజిస్టర్ అయితే తనని కూడా పోలీసులునిర్బంధించారనీ ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేశారు.

# తిరుమల సమాచారం

# రండయ్యా.. రండి తీస్కోండి

## కాస్త వెనక్కు వెళితే వీడియో బాగావస్తుంది

## వెలుపల మీడియాతో ధర్మారెడ్డి చిట్‌చాట్



**తిరుపతి,నవంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి కల్తీనెయ్యి కేసులో సిట్ విచారణకు మంగళవారం ఉదయం తిరుపతి అలిపిరిలోని సిట్ తాత్కాలిక కార్యాలయానికి మాజీ టిటిడి ఇ.ఒ.వి ధర్మారెడ్డి హాజరయ్యారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు లోపలే ఉన్న ఆయన భోజనవిరామసమయంలో సిట్ కార్యాలయం నుండి వెలుపలకు వచ్చారు. అక్కడే అప్పటివరకు నిరీక్షిస్తున్న మీడియాకెమెరామెన్‌లు ఆయనను చిత్రీకరించేందుకు ముందుకు కది లారు. అప్పటికే ఆయన కారు ఎక్కి వెళ్లిపోతే ఆయనను చుట్టుముట్టారు. అప్పుడే అక్కడే ఆయన హుందాగా కారు నుండి దిగి రాం డయ్యా..రండి తీస్కోండి. లోగోలతో మైకులు ,కెమెరాలు పెట్టడంతో అయ్యా కాస్త వెనక్కి వెళ్లండి వీడియో బాగా వస్తుంది అప్పుడు ఒకేసా ఒక వీడియో తీస్కోండి అయ్యా నాకేమీ ఇబ్బంది లేదు అని ధర్మారెడ్డి మీడియా ప్రతినిధులతో చెప్పారు. అక్కడ హడావిడి లేకుండా ఆయన ముందుకు కదిలారు.




# అందరిపై శ్రీవారి ఆశీస్సులుండాలి

**తిరుమల,నవంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరు మల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. మంగళవారం ఉదయం సిఎం కార్యాలయంలో అదనపు కార్యదర్శి కార్తికేయమిశ్ర, నటుడు విజయ్ తల్లి శోభా చంద్రశేఖర్, ఎంవి నరసింహారావు ఆలయం లోనికి చేరుకుని శ్రీవారి దర్శనం చేసుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అభివృద్ధిలో తెలంగాణ ముందంజ

## వ్యవసాయం, అనుబంధ రంగాల్లో సత్ఫలితాలు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** అభివృద్ధిలో తెలంగాణ దూసుకుపోతోంది. రాష్ట్రం అద్భుతమైన వృద్ధిని కొనసాగిస్తోంది. రాష్ట్రం ప్రతి ఆర్థిక సంవత్సరంలో రూ.1 లక్ష కోట్లకు పైగా వృద్ధిని సాధిస్తూ నికర రాష్ట్ర దేశీయ ఉత్పత్తిలో అద్భుతమైన వృద్ధి రేటును నమోదు చేస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.14.56 లక్షల కోట్ల నికర రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (నెట్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్స్(ఎన్ఎస్‌డిపి)) అంచనాతో తెలంగాణ వృద్ధి రేటు సరికొత్త రికార్డు సృష్టిస్తోంది. రిజర్వ్ బ్యాంక్ విడుదల చేసిన నివేదికలో వెల్లడించిన వివరాలు ప్రకారం తలసరి నికర రాష్ట్ర దేశీయ ఉత్పత్తిలో రూ.3.59 లక్షలతో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. ఇది గత ఆర్థిక సంవత్సరం 2023-24లో నమోదైన రూ.13.22 లక్షల కోట్ల నికర రాష్ట్ర దేశీయ ఉత్పత్తి కంటే రూ.1.34 లక్షల కోట్లు ఎక్కువ. రాష్ట్ర దేశీయ ఉత్పత్తి వృద్ధికి ప్రధానంగా వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు దోహదపడ్డాయి. ముఖ్యంగా రూ.2.12 లక్షల కోట్లతో వాణిజ్యం, మరమ్మత్తు, హోటళ్ళు, రెస్టారెంట్లు కాగా, రూ. 2.59 లక్షల కోట్లు తయారీ (రూ.1.08 లక్షల కోట్లు) మరియు నిర్మాణం రూ.73.191 కోట్లు కావడం విశేషం. ఇక 2022-23 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ నికర రాష్ట్ర దేశీయ ఉత్పత్తి రూ.11.93 లక్షల కోట్లుగా నమోదైంది. ఇది సంవత్సరాలుగా రాష్ట్ర ఆరోగ్యకరమైన వృద్ధిని సూచిస్తుంది. అయితే గత ఏడాది కాలం నుండి ఇది మరింత వృద్ధిని సాధించి దేశీ యంగా, విదేశాలలో వివిధ భౌగోళిక రాజకీయ అంశాల కారణంగా పరిశ్రమలో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. 2024-25 సంవత్సరంలో తలసరి రాష్ట్ర దేశీయ ఉత్పత్తిలో వృద్ధి కూడా గణనీయంగా ఉంది. ఎందుకంటే రాష్ట్రం రూ.3.79 లక్షలతో ఇతర రాష్ట్రాల కంటే ముందుంది. గత ఆర్థిక సంవత్సరంలో రూ.3.46 లక్షలతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. తలసరి రాష్ట్ర దేశీయ ఉత్పత్తి రూ.3.8 లక్షలతో నమోదు చేసిన కర్ణాటక తర్వాత తెలంగాణ తర్వాత స్థానంలో ఉంది. ఇది జాతీయ సగటు రూ.2.05 లక్షల కంటే దాదాపు రెండింతలు కావడం గమనార్హం. 2004-05 బేస్ ఇయర్‌లో తలసరి రాష్ట్ర దేశీయ ఉత్పత్తి రూ.24,409 తో ప్రారంభమైన రాష్ట్రం, తరువాతి సంవత్సరాల్లో అద్భుతమైన వృద్ధి గణాంకాలను నమోదు చేసింది. తెలంగాణ ఏర్పడిన మొదటి సంవత్సరం అయిన 2014-15లో తలసరి నికర రాష్ట్ర దేశీయ ఉత్పత్తి రూ.1.24 లక్షలు కాగా, ముఖ్యంగా 2017-18 మరియు 2018-19 మధ్య ఇది రూ.1.79 లక్షల నుండి రూ.2.09 లక్షలకు పెరుగుదల చోటు చేసుకుని అప్పటి నుండి ఇది వేగంగా పురోగతి సాధించింది.



చింతలపూడిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎపి మంత్రి నాదెండ్ల మనోహర్

# 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనేందుకు సిద్ధం

**చింతలపూడి/ఏలూరు, నవంబర్, 11: ప్రభాతవార్త** ధాన్యం అందించిన గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాలకు నగదు జమ చేస్తున్నామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. చింతలపూడిలో మంగళ వారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత సంవత్సరం 12 వేల 500 కోట్ల రూపాయల విలువైన 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసి, 48 గంటల లోగానే రైతుల ఖాతాకు నగదు జమచేశామ న్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు లక్ష్యంగా నిర్ణయించా మన్నారు. ఇందుకోసం 16 వేల మంది సిబ్బందిని నియ మిం చామన్నారు. ఉదయం 10 గంటలలోపు మిల్లర్ కు ధాన్యం తరలిస్తే, అదేరోజు మధ్యాహ్నం మూడు గంటలలోపు రైతుల ఖాతాకు ధాన్యం సొమ్ము జమచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. కార్యక్ర మంలో ప్రభుత్వ విప్ మరియు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిసిసిబి మాజీ ఛైర్మన్ కరాటం రాంబాబు, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ప్రభృతులు పాల్గొన్నారు. పోతేపల్లిలో 208 కోట్ల రూపాయలతో ఏర్పా టుకానున్న గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్‌ను పనుల ను మంగళవారం ముఖ్యమంత్రి వర్చ్యు వల్‌గా శంఖుస్థాపన చేయగా, ద్వారకా తిరుమల మం డలం సిహెచ్. పోతేపల్లిలో గోద్రేజ్ ఆగ్రోవెట్ పరిశ్రమకు మంగళవారం రాష్ట్ర జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ శంఖుస్థాపన చేశారు.

# కారుణ్య మరణానికి అనుమతించాలని ఎలా కోరుతారు?

## న్యాయవాదిపై ఏపీ హైకోర్టు అసహనం

**విజయవాడ,నవంబరు 11,పభాతవార్త ప్రతినిధి:** గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం రాయ పూడి గ్రామానికి చెందిన 90 ఏళ్ళ వృద్ధురాలు నెల్లూరి శేషగిరిమ్మ,ఆమె కుమార్తె వెంకాయమ్మ మనవరాలు శ్యామలల కారుణ్య మరణానికి అనుమతించాలంటూ వారి తరపున న్యాయవాది వ్యాజ్యంలో పేర్కొనడాన్ని హైకోర్టు ఆక్షేపించింది. కోర్టులు అలాంటి అభ్యర్థనలను అనుమతించవని మీకు తెలుసుకదా? అని ప్రశ్నించింది. ఒకవేళ పిటీషనర్లు ఒత్తిడి చేసి ఉంటే వ్యాజ్యం దాఖలు చేసేందుకు మీరు నిరాకరించి ఉండాల్సిందని పిటీషనర్ల తరపు న్యాయవాదిని ఉద్దేశించి వ్యా ఖ్యానించింది. ప్రచారం కోసం న్యాయస్థానాలను వేదికగా వినియోగించుకోవద్దని తేల్చి చెప్పింది.

# ఎపి న్యాయసేవాధికార సంస్థ ఇసిగా జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్

**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడి(ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ ఈసీ)గా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్ నియ మితులయ్యారు. మంగళవారం ఈ విష యాన్ని ప్రభుత్వం అధికారంగా ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు సీనియారిటీలో రెండో స్థానంలో ఉన్న న్యాయమూర్తిని ఈసీగా నామినేట్ చేయడం సంప్రదాయంగా వస్తోంది.



# విద్యార్థులకు మహిళా ఎంపి నజరానా

ఎస్ఎస్ఎల్సీలో టాపర్లుగా నిలిచిన తొమ్మిది మంది విద్యార్థులకు 'ఢిల్లీ టూరి'న బహుమతి ఇచ్చారు ఎంపీ ప్రభ మల్లికార్జున్. అయితే ఆమె ప్రత్యేకంగా ప్రభుత్వ విద్యాలయాల్లో చదివి వారినే ఎంపిక చేసుకున్నారు. 'గ్రామీణ విద్యార్థులు చాలామంది విద్యార్థులు ప్రభుత్వ విద్యాసంస్థలు ఎక్కువగా ఉంటారు. అయినా ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివితేనే సాధించగ వాటిలో చేరుతుంటారు. దీన్నే మార్చాలి. ప్రభుత్వ విద్యాలయాల్లో చేరే విద్యార్థుల సంఖ్యను పెంచాలన్న ఉద్దేశంతో దీన్ని ప్రారంభించా. ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతున విద్యార్థుల్లోనూ గెలవాలన్న కోరిక రగల్చాలి. వాళ్లలో సాధించగలరన్న నమ్మకాన్ని పెంచాలన్నదే నా ప్రయత్నంఖి అంటారు ప్రభ. ఇందుకోగా దేవనగరి పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులను ఎంచుకుంటారు ఆమె పర్యటనలో భాగంగా విద్యార్థుల ఇండియా గేట్, కుతుబ్ మీనార్, ఎర్రకోట... వంటి చారిత్రక ప్రదేశాలన్నీ పర్యటిస్తారు. వీళ్ల ప్రయాణం, బస, ఆహార ఖర్చులన్నీ ప్రభ స్వయంగా భరిస్తున్నారట. డబ్బులను బహుమతిగా ఇస్తే ఖర్చు అవుతుంది. కానీ టూర్ రూపంలో వచ్చిన అనుభవం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. పైగా వీళ్లను చూసి ప్రస్తుత బ్యాచ్ విద్యార్థులూ పొందుతారు. బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధిస్తారు అని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానుప్రభా మల్లికార్జున్. ◻

# గమ్యానికి గమకం

**ఇహపరాలకు సంబంధించిన** విషయాలను ప్రస్తావించింది సుపర్ణసూక్తం. సుపర్ణం అంటే రెండు రెక్కలున్న ప్రాణి. కొమ్మపైనున్న రెండు పక్షుల్లో ఒకటి రావిపళ్లు తింటోంది. రెండోది చూస్తోంది. ఒకటి కర్మఫలం అనుభవించే జీవాత్మ. రెండోది కర్మకు తగ్గ ఫలాన్ని నిర్ణయించే పరమాత్మ. సుపర్ణ శబ్దం సూర్యుడికి, గరుత్మంతుడికి, జీవాత్మకు సమానం. కర్మసాక్షి అయిన సూర్యుడికి పగలూ రాత్రి, గరుత్మంతుడికి శక్తి, భక్తి.. జీవుడికి ప్రాణం, జ్ఞానం రెక్కలతో సమానం. మనిషిలో సూర్యుడి ద్వారా ప్రాణశక్తి, గరుడుకి ద్వారా సూక్ష్మబుద్ధి ప్రవేశించి జీవాత్మను జీవుడిగా మార్చాయి. అతడిలోని చైతన్యం కర్మలకు పురిగొలిపి కర్మఫలాలను తినిపిస్తుంది. అందుకే అతడు రాగ ద్వేషాలకూ, కష్ట సుఖాలకూ ఆహారమౌతాడు. మనిషి భోక్తాసుపర్ణుడు. స్వార్థం రెక్క విప్పితేన సుడిగుండం, త్యాగం రెక్క విప్పితే మోక్షగుండం. సూర్యుడు ఆత్మకారకుడు. పగలంతా లోకాలను వెలిగించి, రాత్రి పడమటి సముద్రంలో తల దాచుకుంటాడు. రెక్కలార్చి గగన విహారం చేసే ఎర్రని పక్షి, నీటిని పీల్చుకుని, వర్షం కురిపిస్తుంది, తృప్తినిస్తుంది. జీవరాశిని రక్షిస్తుంది అని రుగ్వేదం సూర్యుణ్ణి వర్ణిస్తుంది. గరుత్మంతుడు తల్లి దాస్యం తప్పించడానికి స్వర్గాన్ని జయించి అమృతం తెచ్చాడు. పని పూర్తయిన వెంటనే తిరిగెళ్లి అమృతకలశాన్ని ఇంద్రుడికే సమర్పించాడు. ఇహపరాల నడుమ జీవనం సాగిస్తూ కష్టసుఖాలు చవిచూస్తూ వైరాగనయంతో జీవన్ముక్తిని పొందడమే జీవిత పరమార్థం, నిష్కామకర్మం మార్గమే గమ్యానికి గమనకం. ◻

# సీజన్ మారితే ఆరోగ్య సమస్యలు

**కాలం మారినప్పుడల్లా... అనారోగ్య సమస్యలు బాధిస్తుంటాయి. అవి దూరం ఉండాలంటే... మనమూ అందుకు తగ్గట్లు జీవనశైలిలో, తీసుకునే ఆహారం పద్ధా మార్పులు చేసుకోవాలి.**

✦ మారిన వాతావరణ పరిస్థితులకు తగ్గట్లుగా ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా తేలిగ్గా అరిగే పదార్థాలను ఎంచుకోవాలి. సీజనల్ వ్యాధులు చుట్టుముడతాయి. ముందుగా ప్రభావితం అయ్యేది పిల్లలే. అందుకే, వారికి తప్పనిసరిగా కాచి చల్లా ఇవ్వాలి. వేడివేడిగా భోజనం పెట్టాలి. వాతావరణం చల్లగా ఉంది కదా... దాహ లేదని నీళ్లు తాగడం మానేయొద్దు.



కనీసం ఐదారు గ్లాసులైనా తాగాలి. ✦. సాధ్యమైనంత వరకూ ఫ్రిజ్‌లో నిల్వ చేసిన పదార్థాలను తీసుకోవద్దు. అలానే ఆహారాన్ని వేడి చేయడమూ మంచిది కాదు. ఖాళీ లేదనే కారణంతో ప్యాకెట్ ఆధారపడొద్దు. బదులుగా తాజా పండ్లూ, కూరగాయలు తినడానికి ప్రాధాన్యం ఇవ్వాలి. ✦ డీహైడ్రేషన్ తలెత్తకుండా ద్రవ పదార్థాలను తీసుకోవాలి. రోగనిరోధక శక్తి లోపి నారింజ, ఉసిరి, నిమ్మ, జామ వంటి పండ్లను తీసుకోవాలి. వంట కాల్లో పసుపు అల్లం, జీలకర్ర, వాము ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ✦ బెడ్‌షీట్లను, దిండ్లను వారానికోసారి మార్చడం, టవల్స్‌ని ఇన్‌ఫ్రెండెంట్ ఉతకడు చేయాలి. మిమ్మల్ని అన్నింటినీ ఆరోగ్యంగా ఉంచుతాయి. ◻

# ఆలస్యంగా నిద్రపోతే ..

నిద్రపోయి తొందరగా మేల్కోవాలి... చాలామంది చెప్పే విజయ సూత్రాల్లో ఇది ఓ ఇల్లు, ఆఫీసు పనులతో రకరకాల సమయాల్లో నిద్రించే అమ్మాయిల శాతమూ ఎక్కువే కదా! అలాంటి వారికి విజయం దక్కనట్లేనా? అంటే కాదని అంటున్నాయి తాజా అధ్యయనాలు. లండన్‌లోని ఇంపీరియల్ కాలేజీలో నిద్రవేళలు, మెదడు పనితీరుపై వాటి అధ్యయనాలు జరిగాయి. పరిశోధన కోసం 26వేలమందిని ఎంపిక చేస్తారు. అందులో వాళ్ల రీజనింగ్, ప్రతి స్పందించడం, జ్ఞాపకశక్తి, తెలివితేటలను పరీక్షించారట. నిద్రనుంచి మేల్కొనే అలవాటు వారికంటే ఆలస్యంగా నిద్రించే వారే చురుగ్గా ఉన్నారనీ, వాళ్ల ఐక్యూ కూడా ఎక్కువగా ప్రస్తావించారు. మామూలుగా వేకువ జామున లేచిన వారు పని చేయగల సామర్థం నీ అనుకుంటాం. కానీ, ఈ పరిశోధనలను బట్టి చురుకుదనం అనేది మనం నిద్రలేచే సమయాన్ని బట్టి ఉంటుంది, ఆ నిద్ర ఎంత నాణ్యంగా ఉందనే దానిపై ఆధారపడి ఉంటుందన్నది నిపుణుల అభిప్రాయం. గాఢ నిద్ర వల్ల జ్ఞాపకశక్తి, సమస్య పరిష్కార నైపుణ్యాలు, సృజనాత్మకత, ఉత్పాదకతలు పెరుగుతాయి. తొందరగా నిద్రలేవాలనే ఉద్దేశంతో చాలామంది చాలా నిద్ర పోతున్నారట. దీనివల్ల.... నిద్రలేమి సమస్యలు వచ్చి, అవి మెదడుపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయట. ప్రతిఒక్కరికీ జీవగడియారాలు వేరుగా ఉంటాయి. ◻

# సైబర్ నేరగాళ్ల ఆట కట్టిస్తాం..

**సాంకేతికత పెరిగే కొద్దీ... సైబర్ నేరగాళ్ల రోజుకో రకమైన వ్యూహంతో దాడులు చేస్తున్నారు. వారెన్ని పన్నాగాలు, ఎత్తులు వేసినా... వాటన్నింటినీ నిరోధం తొక్కి పెట్టే పరిశోధనల్లో దిట్టగా మారారు ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ శ్వేతా ప్రేమ్ అగర్వాల్. క్రిప్టోగ్రాఫర్‌గా ఆమె అందజేస్తున్న సేవలకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కార్... 'విజ్ఞాన యువ శాంతి స్వరూప్ భట్నాగర్' అవార్డును ప్రకటించింది.**



**ఈ అవార్డు... గత** 10ఏళ్లుగా నేను చేసిన పరిశోధనలకు దక్కిన గుర్తింపు మాత్రమే కాదు... క్రిప్టోగ్రఫీకి ఇచ్చిన ప్రాధాన్యతగానూ భావిస్తున్నా. ఈ పురస్కారం నా బాధ్యతను మరింత పెంచింది. ప్రస్తుతం ఐఐటి మద్రాస్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. క్రిప్టోగ్రాఫర్‌గా నా బృందంతో కలిసి డేటా సేఫ్టీపైనా పనిచేస్తోంది. క్రిప్టోగ్రఫీ...సైబర్ భద్రతకు వెన్నెముక. సమా చారాన్ని సురక్షితంగా ఉంచడానికీ, దాని గోప్యత, సమగ్రత, ప్రామాణికత కాపాడటానికీ గణిత శాస్త్ర సూత్రాల ఆధారంగా కోడెడ్ అల్గారిథమ్‌లు, హాష్‌లు సైన్‌లను దీనికి ఉపయో గిస్తాం. ఇందులో పోస్ట్ క్వాంటమ్ క్రిప్టోగ్రఫీ మరొకటి. క్వాంటమ్ కంప్యూటర్ల నుంచి సైబర్‌భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశాలు ఎక్కువ. ఈ దాడులను సైతం ధీటుగా ఎదుర్కొనేందుకు అవసరమైన అల్గారిథమ్‌ను రూపొందించిన పనిలో ప్రస్తుతం ఉంది.

**సవాళ్లు దాటుకుంటూ...**

మాది పుణె. మధ్యతరగతి కుటుంబం. నాన్న టాటా టెక్నాలజీస్‌లో పనిచేసి రిటైరయ్యారు. అమ్మ టీచర్. వీరి పెంపకం వల్లే నాకు సమాజం మీద మంచి దృక్పథం ఏర్పడింది. చిన్నతనం నుంచి గణితం, సైన్స్ అంటే ఎంతో ఇష్టం. కాలేజీ పరిశోధక పుస్తకాలు చదివేదాన్ని. బ్రియాన్ గ్రీన్ రాసిన 'ది ఫ్యాబ్రిక్ ఆఫ్ ది కాస్మోస్' పుస్తకం నన్నెంతో ప్రభావితం చేసింది. కొత్త విషయాలు తెలుసుకునేందుకు పరిశోధన మీద ఆసక్తి పెంచింది. ఇందుకోసమే విదేశీ యూనివర్సిటీల్లో చదివేందుకు దరఖాస్తులు పెట్టాను. యూఎస్‌లో మాస్టర్స్, పిహెచ్‌డి చేసే అవకాశమొచ్చింది. అప్పట్లో స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీకి వెళ్లినప్పుడు క్రిప్టోగ్రఫీపై ప్రొఫెసర్ డాన్ బోనే చెప్పిన



విషయాలకు ప్రభావితమయ్యా. దీని గురించి తెలుసుకుందామని పరిశోధనా మొదలు ఎట్టాను. క్రిప్టోగ్రఫీ.. చెస్ ఆటలా ఉంటుంది. డేటా చోరీకోసం నేరగాళ్లు సాంకేతికతను బ్రేకే చేసూనచూస్తూ ఉంటారు. దాని అడ్డుకునేందుకు పావులు కదుపుతుండాలి. సైబర్‌నేరగాళ్లు చాలా తెలివిగా వ్యవహరిస్తుంటారు. అంతుచిక్కనట్లుగా ఉండే వారి పన్నాగాల్ని పసిగట్టి పరిష్కారం చూపే అలానగరిథమ్ రూపొందించాల్సి ఉంటుంది. డేటా సెక్యూరిటీపరంగా పనిచేసే అనేక విభాగాల్లో నరకిప్టోగ్రఫీ ఒకటి. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధమయ్యా. ఐఐటి మద్రాస్‌లో ప్రొఫెసర్ గా చేరి దీనిమీద పరిశోధనలు. చేయడం ఆరంభించా. ◻

# పిండి ఎక్కువగా పులియకుండా !

పులియబెట్టిన ఆహార పదార్థాలు ఆరోగ్యానికి మంచివన్న విషయం! అలా అతిగా పులిసినా ఆరోగ్యానికి ప్రమాదమే అంటున్నారు నిపుణులు. అందుకోసం పోషకాలు నశించిపోవడంతో పాటు ఆ పదార్థం రుచి, వాసన. ఇడ్లీ/దోసె పిండి కూడా అంతే! వీటిని ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల ఆగిపోతుందని, అందుకే అవి ఎక్కువ కాలం పాటు తాజాగా ఉంటాయన చాలామంది. కానీ ఫ్రిజ్‌లో పెట్టినా పులిసే ప్రక్రియ నెమ్మదిగా కొనసాగుతుందని, ఈ పదార్థాన్ని లోలోపల పాడైపోయేలా చేస్తుందని చెబుతున్నారు.

**జీర్ణ సమస్యలు తప్పవట!** అయితే ఇలా అతిగా పుసిన పిండిని తీసుకోవడం వల్ల కడుపులో మంట, అజీర్తి, ఇన్ఫెక్షన్ వంటి జీర్ణక్రియ సమస్యల బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లు నిపుణులు భావిస్తున్నారు. టెక్చర్లలో మార్పులతో పాటు.. నోటికి పుల్లగా తగిలినా, వాసనలో తేడాలొచ్చినా, పిండి ఉపరితలంపై నూనెలాంటి లేయర్ ఏర్పడినా.. ఇలాంటి పిండిని బయటపడేయడమే ఉత్తమం. పిండి రుబ్బిన 24 గంటల్లోనే దాన్ని పూర్తిగా వాడేయా లని, తాజ వీటిని తయారుచేసుకోవడమే ఆరోగ్యానికి శ్రేయస్కరం అంటున్నారు.

**ఎక్కువగా పులియకుండా ...** ✦ దోసె పిండి అధికంగా పులియకుండా ఈ చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు. ✦ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నప్పుడు పిండి కొన్ని గంటల్లోనే పులిసే అవకాశం ఉంటుంది ఉన్నప్పుడు గంటలు గడిచినా అది పులవదు. ఈ పిండి రెండింతలైందంటే అది చెక్కగా పులిసినట్లు లెక్క అని



గుర్తుపెట్టుకోండి. అప్పుడు తీసి ఫ్రిజ్‌లో పెట్టేస్తే సరిపోతుంది. 3జ కొంతమంది పిండి ఫ్రిజ్‌లో పెట్టడం మర్చిపోతుంటారు. దీనివల్ల కూడా ఎక్కువగా అవకాశం ఉంటుంది. కాబట్టి అలారం/ టైమర్ సెట్ చేసుకొని.. చెక్ చేసి మరీ పిండిని ఫ్రిజ్‌లో పెట్టాలి. ✦ పిండి బాగా చల్లగా ఉందనో లేదంటే దోసెలు వేయాలనుకున్న ప్రతిసారి తీసి బయ ఎందుకనో.. కొంతమంది నిద్ర లేవగానే ఈ బ్యాటర్ గిన్నెను ఫ్రిజ్‌లో నుంచి తీసి బయటపెట్టేస్తారు. దీనివల్ల కూడా ఎక్కువగా పులిసే ప్రమాదం ఉంది. కాబట్టి అవసరం పిండిని ఫ్రిజ్‌లోనుంచి తీయడం మంచిది. ✦ మోతాదుకు మించి మినప్పప్పు ఉపయోగించినా పిండి ఎక్కువగా పులిసే అవకాశం ఉంటుంది! ఎందుకంటే మినప్పప్పు పులిసే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. కాబట్టి ఎక్కువగా వేయకుండా తగినంత మేరకే వాడేలా జాగ్రత్తపడాలి. ✦ మెంతులు పులిసే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. కాబట్టి వీటిని కూడా ఎక్కువగా వాడకపోవడం మంచిది అంటున్నారు నిపుణులు. ◻


## తెర

# 'పిఠాపురంలో' టైటిల్ ఆవిష్కరణ



'ప్రేయసి రావే' ఫేమ్ మహేష్‌చంద్ర దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'పిఠాపురం'లో దీనికి ఉపశీర్షిక 'అలా మొదలైంది'. డా. రాజేంద్రప్రసాద్, పృథ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన, సన్నీ అఖిల్, విరాట్, సాయిప్రణీత్ , శ్రీలు, ప్రత్యూష తదితరులు ఈ చిత్ర ప్రధాన తారాగణం. మహేష్‌చంద్ర సినిమా టీమ్ పతాకంపై దుండిగల్ల బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్ఎం మురళి (గోదారి కిట్టయ్య) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా 'టైటిల్ పోస్టర్‌ని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ'ఈ సినిమా కాన్సెప్ట్ గురించి దర్శకులు చెప్పారు. మంచి సందేశాత్మక చిత్రంగా అనిపిస్తోంది. యువతరం కుటుంబ సమేతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి, ఎలా ఎదగాలనే సందేశం ఈ సినిమాలో ఉంది. ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాల్ని అని చెప్పారు. డా. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఇవాళ సమాజంలో ఏం జరుగుతుందనే పాయింట్‌ని దర్శకుడు మహేష్‌చంద్ర అద్భుతంగా డీల్ చేశాడు. నటుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ ఇది మూడుకుటుంబాల కథ. ఈ ఇంటర్‌నెట్ యుగంలో తల్లిదండ్రులంటే గౌరవం కనబరచని యువతకు కనువిప్పు కలిగించే చిత్రం ఇది' అని పేర్కొన్నారు.

# కొత్త సినిమా చూసిన ఫీలింగ్ కలిగింది



శివమేడ్ ఫర్ వన్ అండ్ ఓన్లీ నాగార్జున. ఆయన్ను తప్ప మరొకరని ఊహించు కోలేను. శివ రీరిలీజ్ 4రీ డాల్బీ ఆట్మాస్‌లో గ్రేట్ ఎక్స్ పీరియెన్స్ ఇస్తుంది: రామ్ గోపాల్ వర్మ

కింగ్ నాగార్జున ఆల్ టైం కల్ట్ క్లాసిక్ 'శివ' బాక్సాఫీసు రికార్డులుని తిరగరాస్తూ ఇండియన్ సినిమాను 'బిఫోర్ శివ', 'ఆఫ్టర్ శివ'గా రీడిఫైన్ చేసింది. రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో1989లో విడుదలైన శివ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో నిర్మాతలు అక్కినేని వెంకట్ సురేంద్ర యార్లగడ్డ నిర్మించారు. అన్నపూర్ణ స్టూడియోస్ 50 ఇయర్స్ సందర్భంగా శివ చిత్రాన్ని 4రీ డాల్బీ ఆట్మాస్‌లో నవంబర్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. నాగార్జున గారు శివ ఒక ట్రెండ్ సెట్టర్ ఫిల్మ్ అవ్వడానికి కారణం ఏమని భావిస్తున్నారు?రాము స్ట్రాంగ్ విజన్, కన్విక్షన్తో వచ్చారు. సినిమాని ఇలా కూడా తీయొచ్చని చూపించారు. నేను కూడా చాలాసార్లు ఎందుకు ఇది కల్ట్ సినిమా అయిందని భావిస్తుంటాను. సంథింగ్ మ్యాజిక్ జరిగింది. నాగార్జున గారు అమల గారిని స్క్రీన్ మీద చూసినప్పుడు ఎలా అనిపించింది?నోస్టాలజిక్ ఫీలింగ్. సినిమా చూసినప్పుడు అమల ఊర్లో లేదు. couldn"t take my eyes off you అని మెసేజ్ పెట్టాను( నవ్వుతూ ) . సినిమా చూస్తున్నంతసేపు ఫెంటాస్టిక్ మెమ సినిమాలో ప్రతిదీ గ్రేట్ మెమరీ. నాగార్జున గారు శివ చూసిన తర్వాత నాన్నగారు ఏమన్నారు?సినిమా చాలా పెద్ద హిట్. చాలా మంచి సినిమా చేశావ్. ఇది ఎక్కడికి వెళ్లి ఆగుతుందో తెలియదు అన్నారునాగార్జున గారు నాగచైతన్య అఖిల్ శివ సిమాని సీక్వెల్ చేస్తే మీరు యాక్సెప్ట్ చేస్తారా?వాళ్లకి అంత కరేజ్, గట్స్ ఉన్నాయని నేను అనుకోవడం లేదు (నవ్వుతూ) నేను బయట ఒక హిట్ కొట్టిన తర్వాతే నాగార్జున ని అప్రోచ్ అవుతాను(రాంగోపాల్ వర్మ)



మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ RT76తో అలరించబోతున్నారు . SLV సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. ఈరోజు, మేకర్స్ హ్యూమరస్ గ్లింప్స్ ద్వారా సినిమా టైటిల్‌ను రిలీజ్ చేశారు. దర్శకుడు

# 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'

కిషోర్ తిరుమల వాయిస్ ఓవర్‌లో వివరించిన టెంపుల్ అనౌన్స్మెంట్ తో గ్లింప్స్ ప్రారంభమవుతుంది. ఈ అనౌన్స్మెంట్ గురించి రవితేజ క్యారెక్టర్ మాట్లాడుతూ.. 'నా జీవితంలోని ఇద్దరు ఆడాళ్లు నన్ను రెండు ప్రశ్నలు అడిగారు. సమాధానం కోసం చాలా ఆలోచించాను. గూగుల్ ఏఐ అన్నిటిని అడిగాను. మేబి వాటికి పెళ్లి కాకపోవడం వల్ల నన్ను ఇంకా కన్ఫ్యూజ్ చేశాయి. రవితేజ చాలా రోజుల తర్వాత ఫ్యామిలీ ఫ్రెండ్లీ ఎంటర్టైనర్ చేయడం రిఫ్రెషింగ్‌గా ఉంది. తన అద్భుతమైన కామెడీ టైమింగ్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో తన వెర్సటిలిటీని ప్రజెంట్ చేశారు. దర్శకుడు కిషోర్ తిరుమల టచ్‌తో టైటిల్ ఫ్యామిలీ ఫీలింగ్ కలిగించింది. గ్లింప్స్ చూస్తే సినిమా పక్కా ఎంటర్టైనింగ్‌గా, మనసుని హత్తుకునేలా ఉండబోతోందని అనిపిస్తోంది.

# 'సిగ్మా'ఫస్ట్ లుక్ రిలీజ్

దక్షిణాదిలోని అత్యంత విశ్వసనీయ, హై ప్రొడక్షన్ వాల్యూస్, గ్లోబల్ ప్రమోషనల్ రీచ్ గల ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ సుబాస్కరన్ లైకా ప్రొడక్షన్స్ నిర్మాణంలో జాసన్ సంజయ్ దర్శకత్వంలో యాక్షన్ అడ్వెంచర్ కామెడీ"సిగ్మా" చిత్రం 65 రోజుల



షూటింగ్ విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు అనౌన్స్ చేశారు. నాలుగు నెలల పాటు జరిగిన షూటింగ్ ఇప్పుడు సినిమా షెడ్యూల్‌లో 95 పూర్తయింది. లైకా ప్రొడక్షన్స్ సీఈఓ తమిళ్ కుమారన్ మాట్లాడుతూ..డైరెక్టర్ జేసన్ సంజయ్ తన మాట ప్రకారం అద్భుత మైన రిజల్ట్ అందించారు. 65 రోజుల్లో 95 షూటింగ్ పూర్తి చేయడం, ముఖ్యంగా ఒక డెబ్యూట్ డైరెక్టర్‌గా, అసాధారణ విజయమే. లైకాతో ఆయన దర్శకత్వ ప్రయాణం విజయ వంతంగా కొనసాగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాం తమిళం, తెలుగు భాషల్లో రూపొందుతున్న ఈ చిత్రం చెన్నై, సేలం, తలకోన, థాయ్‌లాండ్ ప్రాంతాల్లో షూట్ చేశారు. లైవ్ లొకేషన్లు, ప్రత్యేకంగా రూపొందించిన సెట్లతో ఒక అద్భుతమైన అడ్వెంచర్ ఎక్స్‌పీరియెన్స్‌ని ప్రేక్షకులకు అందించబోతోంది.

# 'సంతాన ప్రాప్తిరస్తు' 14న విడుదల

విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరి ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్



రిలీజ్‌కు రెడీ అవుతోంది. సోమవారం సాయంత్రం హైదరాబాద్ లో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్స్ బాబీ, సందీప్ రాజ్, శైలేష్ కొలను, బీవీఎస్ రవి, ప్రొడ్యూసర్ లగడపాటి శ్రీధర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగాలిరిసిస్ట్ బాలవర్ధన్ మాట్లాడుతూ ఈ సినిమాలో అనుకుందొకటిలే అయ్యిందొకటిలే పాటను రాశాను. ఈ పాటను వెన్నెల కిషోర్ గారు పాడారు. డైలాగ్ రైటర్ కల్యాణ్ రాఘవ్ మాట్లాడుతూ నేను మా మూవీ ట్రైలర్ లాంఛ్ లోనే చెప్పాను. మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ అరసాడ మాట్లాడుతూ ఈ సినిమాకు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చేసే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. అన్నారు. నిర్మాత లగడపాటి శ్రీధర్ మాట్లాడుతూ ఈ మూవీ ప్రివ్యూ చూసిన కొద్దిమందిలో నేనూ ఉన్నాను. డైరెక్టర్ సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ "సంతాన ప్రాప్తిరస్తు" టైటిల్ అనౌన్స్ చేసిన పృుడు ఫ్యామిలీ ఆడియెన్స్ కు ఇలాంటి టైటిల్ ఇబ్బంది అవుతుందేమో అని కొందరు అన్నారు. కానీ మా ప్రొడ్యూసర్స్ ఈ టైటిల్ కథకు యాప్ట్ అని నమ్మి అదే టైటిల్ కొనసాగించారు. ప్రొడ్యూసర్ అప్పిరెడ్డి మాట్లాడుతూ "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా టీజర్, ట్రైలర్ చాలా బాగున్నాయి. నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ చిత్రంతో ఒక మంచి ప్రయత్నం చేశాం. ఎంటర్ టైన్‌మెంట్ ఉన్న ఒక క్లీన్ ఫ్యామిలీ మూవీ నిర్మించాం. నిర్మాత నిర్వి హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరి దగ్గర నుంచి మా సినిమాకు రిలీజ్ ముందే మంచి అప్లాజ్ వస్తోంది. సినిమా హిట్ అనే పాజిటివ్ నెస్ కనిపిస్తోంది. "హీరోయిన్ చాందినీ చౌదరి మాట్లాడుతూ ఈ స్క్రిప్ట్ వినగానే ఇప్పుడున్న సమాజంలో చెప్పాల్సిన కథ ఇది అనిపించింది. మనకు ఫెర్టిలిటీ సెంటర్స్ చాలా పెరిగాయి అన్నారు. హీరో విక్రాంత్ మాట్లాడుతూ కెరీర్ పరంగా సాఫ్ట్ వేర్‌లో ఉన్నా, నాకు మూవీస్ అంటే ప్యాషన్ ఉండేది. గతంలో ఒక సినిమా చేశా అది అనుకున్న ఫలితాన్ని ఇవ్వలేదు.



# గ్రాండ్‌గా 'రాబందు' ట్రైలర్

శ్రీమతి పులిజాల నరసమ్మ సమర్పణలో పులిజాల ఫిల్మ్స్ పతాకంపై ప్రీతి నిగమ్, రామ్, భాను ప్రసాద్, సురేష్ రాజ్, బ్రహ్మానందం రెడ్డి నటీ నటులుగా జయశేఖర్ కల్లు. దర్శకత్వంలో పులిజాల సురేష్ నిర్మించిన చిత్రం "రాబందు". అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని విడుదలకు సిద్దమైన సందర్భంగా చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. సినిమాటోగ్రఫి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు ట్రైలర్ రిలీజ్ చేసి యూనిట్ అభినందనలు తెలియచేశారు. అనంతరం గెస్ట్ గా వచ్చిన దర్శకుడు సముద్ర లిరికల్ సాంగ్ ను విడుదల చేయగా చిత్ర నటి ప్రీతి నిగమ్ టీజర్ లాంచ్ చేశారు. ఇంకా సెన్సార్ బోర్డు మెంబర్ ఉపేంద్ర , రేణుకుమార్ మరియు చిత్ర యూనిట్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరంనటి ప్రీతి నిగమ్ మాట్లాడుతూ..ట్రైలర్ చూస్తుంటే నాకు గూస్ బమ్స్ వచ్చాయి. అంత బాగా ఉంది. ప్రముఖ దర్శకుడు సముద్ర మాట్లాడుతూ..డైరెక్టర్ జయశేఖర్ నాకు మంచి మిత్రుడు.. పూర్తిగా క్రైమ్ ఎంటర్టైన్మెంట్‌గా వస్తున్న ఈ సినిమా తనకిది నాలుగో సినిమా.

### ప్రపంచ ఛాంపియన్‌షిప్..
# తోమర్ ప్రపంచ రికార్డు



**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లు 2025, పురుషుల పరుగు ఈవెంట్‌లో ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్ ప్రపంచ రికార్డును సమం చేశాడు. అలాగే పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఫైనల్‌కు నీరజ్ కుమార్ అర్హత సాధించాడు. ఈజిప్టులోని కైరోలో మంగళవారం జరిగిన పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్లలో భారతదేశానికి చెందిన ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్ ఫైనల్స్‌కు చేరడమే కాకుండా ప్రపంచ రికార్డు సృష్టించాడు. తోమర్ మొత్తం 597 పాయింట్లు సాధించి అర్హత రౌండ్‌లో అగ్రస్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించాడు, రెండుసార్లు ఒలింపియన్ అయిన 24 ఏళ్ల తోమర్ ప్రారంభం నుండే మంచి ప్రతిభ కనబరిచాడు. అతను ప్రోన్ పొజిషన్‌లో 200 పరుగులకు 400 పరుగులు సాధించాడు. ప్రపంచ రికార్డు సాధించే దిశగా తోమర్ కొంచెం తడబడ్డాడు. కానీ రెండు స్టాండింగ్ సిరీస్‌లలో వరుసగా 98 మరియు 99 పరుగులు చేసి ప్రపంచ రికార్డును సమం చేశాడు. ఇక ఈ ఈవెంట్‌లో పోటీ పడిన మరో భారతీయుడు నీరజ్ కుమార్ కూడా ఫైనల్‌కు అర్హత సాధించాడు. అతను మొత్తం 592 పాయింట్లు సాధించి ఐదవ స్థానంలో నిలిచాడు. తరువాత రోజు, ఇటీవల ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన సామ్రాట్ రాణా ఈషా సింగ్‌తో కలిసి మిక్స్‌డ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో పాల్గొననున్నారు. ఈ ఈవెంట్‌లో సురుచి సింగ్ మరియు శ్రవణ్ కుమార్ రెండవ భారతీయ జంటగా ఏర్పడనున్నారు.




# కార్టింగ్ ఛాంపియన్‌గా అర్షి

**న్యూఢిల్లీ:** భారతదేశపు తొలి మహిళా జాతీయ కార్టింగ్ ఛాంపియన్‌గా 9 ఏళ్ల అర్షి గుప్తా నిలిచింది. మైక్రోమాక్స్ విభాగంలో అర్షి గుప్తా టైటిల్‌ను గెలుచుకుంది. ఎమ్ఇసిఒ-ఎఫ్ఎమ్ఎస్‌సిఐ నేషనల్ కార్టింగ్ ఛాంపియన్‌షిప్-2025లో అర్షి జాతీయ కార్టింగ్ ఛాంపియన్‌షిప్ గెలుచుకున్న తొలి మహిళా రేసర్ గా రికార్డు నమోదు చేసింది. మైక్రో మాక్స్‌లో జరిగిన ప్రీఫైనల్స్, ఫైనల్స్‌లో గుప్తా అద్భుతమైన ప్రదర్శన చేసింది. ఆమె ఈ విభాగంలో జాతీయ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకోవడానికి తగినన్ని పాయింట్లను సంపాదించిపెట్టింది. ప్రీఫైనల్స్‌ను గెలవడానికి ఆమె మిడ్‌గ్రిడ్ నుండి పోరాడినప్పటికీ, అద్భుతమైన ఆరంభంతో రాకెట్‌తో దూసుకెళ్లి కమాండింగ్ విజయాన్ని సాధించిన తర్వాత ఆమె పోల్ నుండి ఫైనల్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. 21 ఏళ్ల రోటాక్స్ మాక్స్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో జాతీయ టైటిల్ గెలుచుకున్న తొలి మహిళా పోటీదారుగా గుప్తా మరో రికార్డును బద్దలు కొట్టింది. జాతీయ ఛాంపియన్‌షిప్ ఫైనల్ స్టాండింగ్స్‌లో సీనియర్ మ్యాక్స్ ఇషాన్ మాదేష్ (బెంగళూరు, పెరెగ్రైన్ రేసింగ్). జట్టు ఛాంపియన్లు పెరెగ్రైన్ రేసింగ్. ఉత్తమ రూకీ గాబ్రియేల్ ఇరిగరే బౌర్ (జైపూర్, పెరెగ్రైన్ రేసింగ్) జూనియర్ మ్యాక్స్ ఎషాంత్ వెంగటేసన్ (చెన్నై, ఎంఎస్‌పోర్టు). జట్టు ఛాంపియన్లుగా ఎంఎస్‌పోర్టు, ఉత్తమ రూకీ అర్మాన్ ధావన్ (ఢిల్లీ, లీప్‌ఫ్రాగ్ రేసింగ్) మినీ మ్యాక్స్: రివాన్ దేవ్ ప్రీతం (చెన్నై, ఎంఎస్‌పోర్టు). టీమ్ ఛాంపియన్స్ ఎంఎస్‌పోర్టు, ఉత్తమ రూకీ యస్విన్‌రామ్ రాజమాణికం (చెన్నై, మొమెంటం మోటార్‌స్పోర్ట్స్) మైక్రో మాక్స్ అర్షి గుప్తా (ఫరీదాబాద్, లీప్‌ఫ్రాగ్ రేసింగ్) నిలిచారు.

### ఎయిర్ పిస్టల్‌లో వరల్డ్
# ఛాంపియన్‌గా రాణా



స్వర్ణంతో తొలి భారతీయునిగా రికార్డు

**న్యూఢిల్లీ:** భారతదేశపు మొట్టమొదటి వ్యక్తిగత ఎయిర్ పిస్టల్ ప్రపంచ ఛాంపియన్‌గా సామ్రాట్ రాణా నిలిచాడు. ఈజిప్టులోని కారియోల్‌లో జరిగిన 2025 ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో వ్యక్తిగా 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో స్వర్ణ పతకాన్ని గెలుచుకున్న తొలి భారతీయుడిగా సామ్రాట్ రాణా చరిత్ర పుస్తకాల్లో తన పేరు లిఖించుకున్నాడు. కాంస్య పతక స్థానానికి నెట్టబడిన తర్వాత తన చివరి ఆరు షాట్లలో అతను రెండు 10.9 సెకన్లు కొట్టాడు. చైనాకు చెందిన హు కైని అధిగమించి బంగారు పతకం సాధించడానికి 10.3 లేదా అంతకంటే ఎక్కువ సమయం అవసరమైనప్పుడు అతను తన చివరి షాట్‌లో అనూహ్యంగా 10.6 అద్భుతమైన షాట్ కొట్టాడు. కాగా మూడు సంవత్సరాల క్రితం 2022లో ఈజిప్టులోని కైరోలో జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో సామ్రాట్ రెండు స్వర్ణాలు, పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ జట్టు మరియు మిక్స్‌డ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పతకాలను గెలుచుకోవడం ద్వారా అతను అతిపెద్ద బ్రేక్ త్రూ సాధించాడు. 2025 ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్, సీనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో సామ్రాట్ అరంగేట్రం చేయగా, సీనియర్ స్థాయిలో అతని మొదటి అంతర్జాతీయ పతకం కావడం విశేషం.

# 'ఆరు' కోసం ముగ్గురి పోటీ








## దక్షిణాఫ్రికాతో టెస్టుకు టీమిండియా సిద్ధం

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో తలపడేందుకు టీమిండియా సిద్ధమవుతోంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ఈ నెల 14వ తేదీ నుండి దక్షిణాఫ్రికాతో ప్రారంభం కానున్న తొలి టెస్టుకు టీమ్ ఇండియా తుది జట్టు ఎంపిక జరుగుతోంది. టీమ్‌లో చాలా మంది స్థానాలు దాదాపు ఖరారైనా, ఆరో స్థానం (నం.6) కోసం ముగ్గురు కీలక ఆటగాళ్ల మధ్య గట్టి పోటీ నెలకొంది. ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్, యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ మధ్య ట్రయాంగిల్ పోటీ నడుస్తోంది. రిషబ్ పంత్ వికెట్ కీపర్‌గా తిరిగి జట్టులోకి రావడంతో, బ్యాటింగ్ డెప్త్, ఆల్‌రౌండర్ల విషయంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ధ్రువ్ జురెల్ ప్రస్తుతం అత్యద్భుతమైన ఫామ్‌లో ఉన్న బ్యాటర్‌గా ఉన్నాడు. ఇటీవల దక్షిణాఫ్రికాఏ పై జరిగిన అనధికారిక టెస్టుల్లో వరుసగా 2 సెంచరీలు (132, 127) నమోదు చేసి సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. గతంలో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టులో కూడా అతను సెంచరీ సాధించాడు. చివరి 8 ఫస్ట్‌క్లాస్ ఇన్నింగ్స్‌లలో 3 సెంచరీలు, ఒక అర్ధ సెంచరీ ఉన్నాయి. రిషబ్ తిరిగి రావడంతో, జురెల్ వికెట్ కీపర్‌గా కాకుండా స్పెషలిస్ట్ బ్యాటర్‌గా నం.6 స్థానంలో ఆడాలని మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం. ఇక నితీష్ కుమార్ ఒక పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్. ఇది బౌలింగ్ విభాగంలో ఒక అదనపు సీమర్‌ను (మూడవ సీమర్) ఆడించాలనుకుంటే జట్టుకు ఉపయోగపడుతుంది. ఈడెన్ గార్డెన్స్ పిచ్ పేస్ బౌలింగ్‌కు అనుకూలించే అవకాశం ఉన్నప్పటికీ, ఎక్కువగా స్పిన్నర్లకే ప్రాధాన్యత ఇస్తారు. అందుకే, నితీష్ బౌలింగ్ నైపుణ్యం అంతగా అవసరం ఉండకపోవచ్చునని, కేవలం బ్యాటింగ్ ఫామ్ పరంగా జురెల్ మెరుగని సెలక్టర్లు ఆలోచనలో ఉన్నారు. అతను బ్యాటింగ్‌లో కూడా రాణించగలడు. ఇక అక్షర్ పటేల్ నిలకడైన ఎడమచేతి వాటం స్పిన్ బౌలర్. అవసరమైనప్పుడు లోయర్‌ఆర్డర్‌లో ముఖ్యమైన పరుగులు చేయగల సమర్థుడు. భారత పిచ్‌లపై రవీంద్ర జడేజాతో పాటు, అదనపు స్పిన్నర్ అవసరమైతే అక్షర్‌కు చోటు దక్కే అవకాశం ఉంది. అయితే, ప్రస్తుత జట్టులో జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ వంటి స్పిన్ ఆల్‌రౌండర్, స్పెషలిస్ట్ స్పిన్నర్లు అందుబాటులో ఉండటంతో, కేవలం ఒకే స్పిన్నర్‌కు (జడేజా) ప్రాధాన్యత ఇచ్చి, ఆరో స్థానంలో బ్యాటింగ్ బలాన్ని పెంచడానికి (జురెల్‌ను) తీసుకోవచ్చు. దీంతో అక్షర్‌కు ఈ టెస్ట్‌లో చోటు దక్కడం కష్టంగా మారవచ్చు.



### ఆర్చరీ ఛాంపియన్‌షిప్
# సెమీఫైనల్‌కు దీపిక
## ఫైనల్‌కు కాంపౌండ్ టీం

**న్యూఢిల్లీ:** ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్-2025లో మహిళల రికర్వ్ విభాగంలో దీపికా కుమారి సెమీఫైనల్‌కు చేరుకుంది. అలాగే భారత పురుషుల కాంపౌండ్ జట్టు కూడా ఫైనల్‌కు చేరుకుంది. బంగ్లాదేశ్‌లోని ఢాకాలో మంగళవారం జరిగిన మహిళల రికర్వ్ సెమీఫైనల్స్‌లో ముగ్గురు భారతీయులు విజయం సాధించడంతో, క్వార్టర్ ఫైనల్స్‌లో దీపిక 7-3 తేడాతో దక్షిణ కొరియాకు చెందిన లీ గహ్యున్‌ను ఓడించింది. ఇరాన్‌కు చెందిన రేహానే జారేపై 7-1 తేడాతో విజయం సాధించిన సంగీత, దీపికతో పాటు దక్షిణ కొరియాకు చెందిన జాంగ్ మిన్హీపై 6-4 తేడాతో విజయం సాధించిన అంకితా భకత్ కూడా సెమీఫైనల్లో చేరింది. ఈ మూడు విజయాలతో మహిళల రికర్వ్ విభాగంలో భారత్‌కు కనీసం రెండు పతకాలు ఖాయం అయ్యాయి. మరోవైపు మహిళల కాంపౌండ్ ఆర్చరీలో అనుభవజ్ఞురాలైన జ్యోతి సురేఖ వెన్నం, ప్రితికా ప్రదీప్ కూడా సెమీఫైనల్స్‌కు చేరుకున్నారు. క్వార్టర్స్‌లో జ్యోతి 147-145తో దక్షిణ కొరియాకు చెందిన ఓ యూహ్యున్‌ను ఓడించగా, ప్రితిక 148-146తో చికితా తనిపర్తిని ఓడించింది. ఇక పురుషుల విభాగంలో ధీరజ్ బొమ్మదేవర, రాహుల్ సెమీఫైనల్‌కు చేరుకున్నారు. ధీరజ్ షూట్‌ఆఫ్‌లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన అమిర్ఖోన్ సాడికోవ్‌ను ఓడించాడు. మరోవైపు, రాహుల్ చైనీస్ తైపీకి చెందిన లిన్ జిహ్‌సియాంగ్‌ను 6-2 తేడాతో ఓడించి సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. కాగా జాదవ్, ఫుగే, అభిషేక్ వర్మలతో కూడిన భారత పురుషుల కాంపౌండ్ జట్టు ఫైనల్‌కు చేరుకుంది. సెమీఫైనల్స్‌లో రెండు జట్లు 235-235తో సమంగా నిలిచిన తర్వాత, ఈ త్రయం షూట్‌ఆఫ్‌లో థాయిలాండ్‌ను ఓడించింది.

**వాణిజ్యం**

# ఈక్విటీ ఫండ్స్ టర్నోవర్
# రూ. 79.87 లక్షలకోట్లు




**ముంబయి, నవంబరు 11:** ఈక్విటీ రంగంలోకి మ్యూచువల్‌ఫండ్స్ పెట్టుబడులు రాక క్రమేపీ పెరుగుతుండటంతోమొత్తం ఫండ్ సంస్థల నిర్వహణ ఆస్తులు 79.87 లక్షలకోట్ల రూపాయలుగా తేలింది. అంతకుముందునెలలో 75.61 లక్షలకోట్లనుంచి కొంతమేర వృద్ధిని నమోదుచేసింది. ఈక్విటీ ఫండ్స్‌లోకి ఇన్వెస్టర్లు పెట్టుబడులకు కొంత వెనుకంజవేసారు. అయితే నికరంగా ఇన్‌ఫ్లోస్ కూడా 19శాతం క్షీణించి 24,690 కోట్లు వచ్చాయి. అదే సెప్టెంబరులో 30,422 కోట్లవరకూ ఉన్నాయి. మొత్తం ఈక్విటీ ఫండ్స్ ఆస్తుల నిర్వహణ 33.7 లక్షలకోట్ల నుంచి 35.16 లక్షలకోట్లకు పెరిగాయని ఆంఫీ వెల్లడించింది. అలాగే సిప్ పరంగా కూడా ఇన్‌ఫ్లోలు కొత్త గరిష్టాలను తాకాయి. 29,361 కోట్లనుంచి 29,529 కోట్లకు పెరిగాయి. దీనితో సిప్ నిర్వహణ ఆస్తులు ఆంఫీ సంస్థల పరంగా చూస్తే 20.3శాతం ఫండ్స్‌లో వాటాగా మొత్తం 16.25 లక్షలకోట్లుగా ఉన్నాయి. అలాగే ఫండ్స్ నిలిపివేత నిష్పత్తికూడా 76.3 నుంచి మెరుగుపడి 75శాతానికిచేరింది. 2024తో పోలిస్తే 50 నుంచి 60శాతంగా ఉంది. దీన్నిబట్టి చూస్తే సిప్స్‌లో ఇన్వెస్ట్‌మెంట్ల రద్దుకూడా క్రమేపీ తగ్గుతోంది. 2025 తొలినాళ్లలో ఈ నిష్పత్తి భారీగాపెరిగింది. 109నుంచి ఏప్రిల్‌లో ఏకంగా 296శాతానికి చేరుకుంది. అలాగప సిప్ ఖాతాలు కూడా 9.73 కోట్లనుంచి 9.88 కోట్లకు పెరిగాయి. నికరంగా 60 లక్షల ఖాతాలు వచ్చిచేరాయి. అయితే మూసివేసిన ఖాతాలు కూడా 45 లక్షలవరకూ ఉన్నాయి.

# ప్రపంచంలోనే అతిపెద్ద ఇంధన నిల్వప్రాజెక్టు!
## వచ్చే యేడాదికల్లా ప్రారంభించేందుకు ఆదానిగ్రూప్ కసరత్తు




**ముంబయి, నవంబరు 11:** ఆదానిగ్రూప్ బ్యాటరీ ఇంధననిల్వ వ్యవస్థల్లోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. బెస్‌గా పిలుచుకునే ఈ వ్యవస్థ మార్కెట్ 1126 మెగావాట్ల నుంచి 3530 మెగావాట్ల వరకూ ఉంటుంది. 2026 మార్చికల్లా ఈప్రాజెక్టుపూర్తి అవుతుందని 700కిపైగా బెస్ కంటైనర్లలో ఈ నిల్వసామర్థ్యం ఉంటుందని వెల్లడించింది. ఇంధన నిల్వ కేంద్రంగా అతిపెద్ద యూనిట్ భారత్ పారిశ్రామిక చరిత్రలో ఇదే మొదటిది అవుతుందని వెల్లడించింది. 3530 మెగావాట్ల నిల్వసామర్థ్యంతో తమ ప్రాజెక్టు వస్తుందన్నారు. అలాగే 1126 మెగావాట్లు మూడు గంటలకోసం విడుదలచేయగలదని కూడా వెల్లడించింది. పునరుత్పత్తి ఇంధన విభాగానికి ఈ నిల్వ కేంద్రాలు కీలకంగా మారతాయి. విదేశీ పరిజ్ఞానంపై ఆధారపడకుండా స్వదేశీ పరిజ్ఞానంతోనే ఈ ఇంధన ప్రాజెక్టులు ఏర్పాటవుతాయని అన్నారు.

ఈప్రాజెక్టుతో ఆదానిగ్రూపు ప్రపంచంలోనే అత్యంత భారీఇంధన సామర్థ్యం ఉన్న గ్రూప్‌గా నమోదవుతుంది. ఖవ్‌డా ప్రాంతంలో ఏర్పాటవుతున్న ఈ బెస్ ప్రాజెక్టు అతిపెద్ద పునరుత్పత్తి ఇంధన కాంప్లెక్స్‌గా నిలుస్తుంది. లిథియం ఇయాన్ బ్యాటరీ వ్యవస్థలతో లివేరేజి ఉంటుంది. అధునాతన ఇంధన నిర్వహణ టెక్నాలజీతో వీటిని నిర్వహిస్తారు. ఈ ఫ్లాగ్‌షిక్ ప్రాజెక్టుతోపాటు ఆదానిగ్రూప్ మరో 15 గిగావాట్ల బెస్ కెపాసీటని 2027 మార్చినాటికి మెరుగు పరుచుకుంటుంది. దీనితో వచ్చే ఐదేళ్లలో 50 గిగావాట్ల ఇంధన నిల్వసామర్థ్యం ఉంటుంది. దీనివల్ల పీక్‌లోడ్ ఒత్తిళ్లను కూడా సడలిస్తుందిన ఆదానిగ్రూప్ చెపుతోంది.



# తులం పసిడి రూ.1,23,830
## కిలో వెండి రూ.1,57,100

**న్యూఢిల్లీ, నవంబరు 11:** దేశీయ బులియన్ మార్కెట్లలోగ్రాము బంగారం మంగళవారం రూ.12,383 రూపాయలకు చేరింది. పెరిగినట్లే పెరుగుతూవస్తున్నా ప్రస్తుతం స్థిరంగాఉన్నట్లు తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్లలో పెరుగుతున్న అనిశ్చితులు కొంత తోడవుతున్నాయి, అలాగే వడ్డీరేట్లలో తేడాలు, కరెన్సీ విలువల్లో మార్పులు వంటివి ఇన్వెస్టర్ల సెంటి మెంట్‌పై ఒత్తిడి పెంచుతుంది. దేశీయంగా వినియోగ డిమాండ్ కూడా స్థిరంగానే ఉంది. పండుగలు పెళ్లిళ్ల సీజన్ల కారణంగా మరికొంత పెరిగే అవకాశం ఉంది.బంగారంతోపాటే వెండి కూడా గ్రాముకు 157.10 రూపాయలవద్ద నిలిచింది. అంటే కిలో ఒక్కింటికి 1,57,100గా ట్రేడ్‌అయింది. ఢిల్లీలో 24క్యారెట్లు గ్రాముకు 12,398, ముంబయిలో 12,383, కోల్‌కత్తాలో 12,383, చెన్నైలో 12,525, బెంగళూరులో 12,383రూపాయలుగా ట్రేడ్‌అవుతోంటే 22 క్యారెట్ల బంగారం ఢిల్లీలో రేట్లు రూ.11,366లుగానూ, ముంబయిలో 11,351, కోల్‌కత్తాలో 11,351, చెన్నైలో 11,481, బెంగళూరులో 11,351 రూపాయలుగా ఉంది. ఇక 18 కేరట్ల పరంగాచూస్తే ఢిల్లీలో రూ.9303, ముంబయి, కోల్‌కత్తా, చెన్నై లలో 9288 రూపాయలుగా ట్రేడ్‌అయింది. ఇక వెండి ధరలపరంగా చూస్తే కిలో ఒక్కింటికి 1,57,100గా ఢిల్లీలో ట్రేడ్ అయింది.

# ప్రైవేటురంగ పెట్టుబడులు పెంచాలి
## ఆర్థికమంత్రికి ఆర్థికవేత్తల బడ్జెట్ సూచనలు



**న్యూఢిల్లీ,నవంబరు 11:** కొత్తసంవత్సర బడ్జెట్ రూపకల్పనలో భాగంగా వివిధ రంగాల నిపుణులు,మేధావులతో భేటీ అవుతున్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆర్థికవేత్తలు కీలక సూచనలు చేసారు. ప్రైవేటురంగ పెట్టుబడులు పెరిగేవిధంగా విధానాలు రూపకల్పన చేయాలని, అలాగే ఆర్థిక పరిపుష్టి, లోటు కట్టడి వంటి వాటికి కట్టుబడి ఉండాలని సూచించారు. ఆర్థికేతర రంగంలో మరిన్ని సంస్కరణలు అవసరమవుతాయని అలాగే సమగ్ర ఉత్పత్తిరంగ విధానం అవసరం అవుతుందని వెల్లడించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోపాటు ప్రధాన ఆర్థిక సలాహాదారు అనంతనాగేశ్వరన్‌లు దేశంలోని ఆర్థికవేత్తలతో సమావేశం అయ్యారు. ఆర్థిక సమన్వయం, సంతులనం అవసరమవు తుందని, అలాగే లోటు కట్టడి చేయడంతోపాటు ఆర్థికేతర రంగాల్లోసంస్కరణలు బహుముఖంగా తీసుకురావాలని సూచించారు. ప్రైవేటు రంగ పెట్టుబడులకు అత్యధిక ప్రాధాన్యత నివ్వాలని కోరారు. ఎక్కువమంది ఆర్థికవేత్తలు సమగ్రపారిశ్రామిక ఉత్పత్తి విధానం తీసుకురావాలని ఎంఎస్ఎంఇ రంగానికిమరింత ఊతం ఇచ్చేవిధంగా పాలసీలు ఉండాలన్నారు. వీటివల్ల విదేశాలపై ఆధారపడటం తగ్గుతుందని, స్థానిక టెక్నాలజీతోనే వృద్ధిని నమోదుచేయగలమని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్లగ్ అండ్ ప్లేమోడల్‌లో ఉత్పత్తిరంగ యూనిట్లు తీసుకురావాలని దీనివల్ల ఎంతో మేలుజరుగుతుందని స్వదేశీ జాగరణ్‌మంచ్ కోకన్వీనర్ ఆర్థికవేత్త అశ్వని మహాజన్ సూచించారు. అలాగే ఖాళీ స్థలాలపై పన్ను విధించాలని దీనివల్ల యజమానులకు భద్రతతోపాటు ఖజానాకు మేలు జరుగుతుందన్నారు. పట్టణ ఉపాధిరంగంలో చిరువ్యాపారులు ప్రధాన వనరు అని వీరికి అవసరమైన ప్రాంతాల్లో కొంత స్థలంకేటాయించాలని, స్థానికవేధింపులు లేకుండా వ్యాపారాలు చేసుకునే అవకాశం ఉండాలని గ్రామీణ ఉపాధిపరంగా గ్రామీణ క్లస్టర్లు బ్లాక్‌స్థాయిలో ఏర్పాటుచేస్తే గ్రామీణ పరిశ్రమలు మరిన్ని వస్తాయన్నారు. క్రిసిల్ ఆర్థికవేత్తలు డా.కె.జోషి, మోర్గాన్ స్టేన్లీ ఎండి రిధమ్ దేశాయి, యాక్సిస్‌బ్యాంకు ముఖ్య ఆర్థికవేత్త నీలకంఠ్ మిశ్రాతదితరులు హాజరయ్యారు.



# హీరోనుంచి కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్లు

**ముంబయి, నవంబరు 11:** టూవీలర్ దిగ్గజ ఉత్పత్తిసంస్థ హీరో మోటోకార్ప్ మరో సరికొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌ను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. కంపెనీ తమ ఎలక్ట్రిక్ వాహనాలను విడా బ్రాండ్‌తో మార్కెట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు వీఎక్స్2 ప్లస్ వేరియంట్‌లో మాత్రమే 3.4కిలోవాట్ల బ్యాటరీఆప్షన్ లభిస్తోంది. తాజాగా 3.4కిలోవాట్ బ్యాటరీ ప్యాక్‌తో వీఎక్స్2 గోను మార్కెట్లోకి విడుదల చేసింది. దీని ధరను రూ.1.02 లక్షలుగా (ఎక్స్‌షోరూమ్) నిర్ణయించింది. ఈనెలనుంచే డెలివరీలు ప్రారంభించనున్నట్లు కంపెనీ వర్గాలుతెలిపాయి. బ్యాటరీ యాజ్ ఏ సర్వీస్ మోడల్‌లో విడా వీఎక్స్2 గో 3.4కిలోవాట్ స్కూటర్‌ను కొనుగోలు చేస్తే ధర రూ.60 వేలకు దిగి వస్తుంది. ఆ తర్వాత సబ్ స్క్రిప్షన్ ఫీజు కింద కిలోమీటరుకు 90పైసల చొప్పున చెల్లించాల్సిఉంటుందని తెలిపింది. ఈస్కూటర్‌లోనిమోటార్ 6కెవి పవర్‌ను, 26 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఒకసారి ఛార్జింగ్‌చేస్తే 100 కి.మీ మైలేజీ ఇస్తుందని కంపెనీ పేర్కొంది. గరిష్ఠంగా గంటకు 70 కి.మీ. వేగంతో దూసుకెళ్లవచ్చని తెలిపింది.

### లాభాల్లో ముగిసిన
# సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబయి, నవంబరు 11:** భారత స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. వరుసగా రెండోసెషన్‌లోనూ లాభపడ్డాయి. ప్రపంచ మార్కెట్‌లో సానుకూల పవనాల మధ్య మార్కెట్లు దూసుకెళ్లాయి. ఉగ్రదాడి నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆందోళనకు గురవడంతో ఆరంభంలో మార్కెట్లు ఒడిదుడుకులు ఎదుర్కొన్నాయి. అయితే, మధ్యాహ్నం సెషన్‌లో ఆటో, మెటల్, ఐటీ రంగంలో కొనుగోళ్లతో లాభాల్లోకి దూసుకెళ్లాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,671.52 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 83,124.03 పాయింట్ల కనిష్టానికి చేరుకున్న సెన్సెక్స్ గరిష్టంగా 83,936.47 పాయింట్లకు పెరిగింది. చివరకు 335.97 పాయింట్ల లాభంతో 83,871.32 వద్ద ముగిసింది. నిఫ్టీ 120.6 పాయింట్లు పెరిగి 25,694.95 వద్ద ముగిసింది. బీఎస్ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. నిఫ్టీలో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, భారత్ ఎలక్ట్రానిక్స్, బజాజ్ ఆటో, ఎంఅండ్ఎం, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ లాభాలను ఆర్జించాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఓఎన్‌జీసీ, టీఎంపీవీ, పవర్ గ్రిడ్ నష్టపోయాయి. పీఎస్‌యూ బ్యాంక్, హెల్త్‌కేర్ ఒక్కొక్కటి 0.3శాతం తగ్గాయి. టెలికాం ఇండెక్స్ 1.5 శాతం పెరిగితే ఐటీ ఇండెక్స్ ఒకటిశాతం పెరిగింది. ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్స్ 0.7 శాతం, ఆటో ఇండెక్స్ ఒకశాతం, మెటల్ ఇండెక్స్ 0.6 శాతం పెరిగింది. రెండోత్రైమాసిక రాబడుల తర్వాత బజాజ్ ఫైనాన్స్ షేర్ ధర 7 శాతం పడిపోయాయి. క్యూ 2 నష్టాలు తగ్గడంతో వోడాఫోన్ ఐడియా షేర్లు 8 శాతం పెరిగాయి. యూఎస్‌తో వాణిజ్య ఒప్పందంపై గోకుల్దాస్ ఎక్స్‌పోర్ట్స్ షేర్లు 5 శాతం వృద్ధి చెందాయి. రెడెరియట్ స్టెనర్సన్ ఏఎస్‌తో ఎల్ఓఐపై సంతకం చేయడంతో స్వాన్ డిఫెన్స్ షేర్ ధర 5 శాతం పెరిగింది. సీఈవో రాజీనామాతో బ్రిటానియా ఇండస్ట్రీస్ షేర్ ధర 3శాతం పతనమైంది. కూ2 నష్టాలు తగ్గడంతో అథర్ ఎనర్జీ షేర్లు 7శాతం వృద్ధిని నమోదు చేశాయి. క్రాఫ్ట్స్‌మన్, భారత్ ఫోర్జ్, బీహెచ్‌ఈఎల్, నాల్కో, అశోక్ లేలాండ్, హిటాచి ఎనర్జీ, ఎం అండ్ ఎం, అసహి ఇండియా, ముత్తూట్ ఫైనాన్స్, క్యాన్ ఫిన్ హోమ్స్, ఐటీసీ, శ్రీరామ్ ఫైనాన్స్, టోరెంట్ ఫార్మా, ఎంసిఎక్స్ ఇండియా వంటి వందకంటే ఎక్కువ స్టాక్‌లు ఐఎస్ఇలో 52 వారాల గరిష్ట స్థాయిని తాకాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.